



# మనసులో మాట

KANCHARLA

సంచలన తెలుగు దిన పత్రిక





ప్రచురణ : విశాఖపట్నం - పబ్లిషర్ : కంచర్ల ఉపేంద్ర - సంపుటి : 1 - సంచిక : 106 - సోమవారం - 1 డిసెంబర్ 2025 - ఎడిటర్ : కంచర్ల అచ్యుతరావు - పేజీలు : 12 - వెల రూ. 7/-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్



## అప్రమత్తంగా ఉండాలి

### దిత్వా తుపాను నేపథ్యంలో హెూంమంత్రి అనిత సమీక్ష

**అమరావతి (మనసులో మాట) :** దిత్వా తుపాను తీవ్రత నేపథ్యంలో రాష్ట్ర హెూంమంత్రి అనిత సచివాలయంలో ఆర్టీజీఎస్ నుండి సమీక్షించారు. నెల్లూరు, తిరుపతి, కడప, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల కలెక్టర్లతో హెూంమంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీక్షలో ఆర్టీజీఎస్ సెక్రటరీ కాటమనేని భాస్కర్, సీఈఓ ప్రఖర్ జైన్‌తో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. హెూంమంత్రి అనిత మాట్లాడుతూ రెండ్రోజుల పాటు అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ప్రజలను ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీ చేసి అప్రమత్తం చేయాలన్నారు. ప్రాణ నష్టం లేకుండా చూడటం మన అందరి బాధ్యత అని హెూంమంత్రి స్పష్టం చేశారు. కంట్రోల్ రూమ్‌కు వచ్చే ప్రతి కాల్‌కు వెంటనే స్పందించాలని ఆమె సూచించారు. ప్రమాద ప్రదేశాల్లో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆయా ప్రాంతాల్లో అధికారులని నియమించాలని ఆదేశించారు. రోడ్లపై పడిన చెట్టు కొమ్మలు, హెూర్డింగ్స్ వంటి అడ్డంకులను వెంటనే తొలగించే చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యుత్ అంతరాయం చోటుచేసుకుంటే

మిగతా 2

# చేసిన మంచిని చెప్పండి



- ▶▶ టీడీపీ శ్రేణులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- ▶▶ ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని పిలుపు
- ▶▶ దేశంలో ఎక్కడా లేని విధంగా పెన్షన్లు అందిస్తున్నామని స్పష్టీకరణ
- ▶▶ గత పాలకుల విధ్వంసం, నిధుల మళ్లింపుపై విస్తృత చర్చ జరగాలన్న సీఎం
- ▶▶ పనిచేసిన కార్యకర్తలకు నామినేటెడ్ పదవులతో సముచిత గౌరవం ఇస్తామని హామీ

**అమరావతి (మనసులో మాట):** ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, చేస్తున్న మంచి పనులను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి, వారి మద్దతు కూడగట్టాలని తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. కూటమి ప్రభుత్వ విధానం 'పొలిటికల్ గవర్నెన్స్' అని, సంక్షేమ ఫలాలు అందించడమే కాకుండా నేతలు, కార్యకర్తలు నిరంతరం ప్రజలతో మమేకమై ఉండాలని ఆయన స్పష్టం చేశారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ముఖ్య నేతల నుంచి బూత్ స్థాయి కార్యకర్తల వరకు అందరితో ఆయన ఆదివారం టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యక్రమాలపై డిసెంబర్ నెల క్యాలెండర్‌ను విడుదల చేశారు.

పెన్షన్ల పంపిణీ కార్యక్రమంపై చంద్రబాబు ప్రత్యేకంగా ప్రస్తావించారు. "ప్రతినెలా 1వ తేదీన ఎలాంటి ఆటంకం లేకుండా పెన్షన్లు అందిస్తున్నాం. కేటగిరీల వారీగా రూ.4 వేల నుంచి రూ.15 వేల వరకు అందిస్తున్న ఏకైక రాష్ట్రం మనదే. వృద్ధులకు ఏటా రూ.48 వేలు, డయాలసిస్ రోగులకు రూ.1.20 లక్షలు, పూర్తిగా మంచానికే పరిమితమైన వారికి రూ.1.80 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందుతోంది. ఇప్పటివరకు కేవలం పెన్షన్ల కోసమే రూ.50,763 కోట్లు ఖర్చు చేశాం. ఇది దేశంలోనే అతిపెద్ద నగదు బదిలీ (డీబీటీ) కార్యక్రమం. గత 17 నెలలుగా నేనూ స్వయంగా ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నాను. ఇంత మంచి చేస్తుంటే, చేసిన మంచిని వివరంగా చెబితే ప్రజలు ఇక కూటమితోనే

మిగతా 2

## 'హెచ్ఐవీ' నియంత్రణలో ఏపీ ప్రథమం

- 2015-16లో పరీక్షించిన వారిలో 2.34 శాతం పాజిటివిటీ
- 2024-25లో 0.58 శాతం కు తగ్గుదల
- 88.72 శాతం మేర మరణాల తగ్గుదల
- గర్భిణుల్లో 0.04శాతం కు తగ్గిన సంక్రమణ
- ఒక్కొక్కరి చికిత్సకు ఏడాదికి రూ.35వేల నుంచి రూ.40వేల వరకు వ్యయం
- 42వేల మందికి పింఛన్లు
- సంపూర్ణ సురక్ష కేంద్రాల ద్వారా నిరంతరం అప్రమత్తం!
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి
- నేడు ప్రపంచ ఎయిడ్స్ దినం



అమరావతి (మనసులో మాట): హెచ్ఐవీ కేసుల నియంత్రణలో ఆంధ్రప్రదేశ్ ప్రథమ స్థానంలో ఉందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ నిర్దేశించిన 80శాతం లక్ష్యంలో రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సొసైటీ 76.96శాతం సాధించిందని తెలిపారు. అలాగే సాధారణ జనాభాలో పరీక్ష వచ్చిన వారిలో హెచ్ఐవీ పాజిటివిటీ రేటు 2015-16లో 2.34శాతం ఉండగా 2024-25 నాటికి అది 0.58శాతం కు తగ్గిందని వెల్లడించారు. కండోమ్ వంటి సురక్షిత విధానాలపై తీసుకొచ్చిన అవగాహన వంటి చర్యలవల్ల పాజిటివిటీ తగ్గుతూ వస్తుందని పేర్కొన్నారు. 2010లో ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల మరణాలతో పోల్చితే 2024-25 నాటికి 88.72 శాతం తగ్గినట్లు న్యాకో ఇటీవల జారీచేసిన 2024-25 వార్షిక

మిగతా 2



### దక్షిణాఫ్రికాతో తొలి వన్డేలో

## భారత్ విజయం

- ▶▶ 17 పరుగుల తేడాతో ఉత్కంఠభరితంగా గెలుపు
- ▶▶ అద్భుత సెంచరీతో కదం తొక్కిన విరాట్ కోహ్లీ
- ▶▶ నాలుగు వికెట్లతో సఫారీలను దెబ్బతీసిన కుల్దీప్ యాదవ్

మిగతా 2

### అమెరికా అభివృద్ధి

## భారతీయుల పుణ్యమే

- ఎలాన్ మస్క్ సంచలనం..
- భారత్ లో స్టార్ లింక్ ఇంటర్నెట్ సేవలు ప్రారంభిస్తాం



**యుఎస్ఏ (మనసులో మాట) :** స్పేస్‌ఎక్స్, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ సంచలన వ్యాఖ్యలు చేశారు. భారత్ నుంచి టాలెంటెడ్ వ్యక్తులను ఉద్యోగాల్లో నియమించుకుని అమెరికా చాలా లాభపడిందని అన్నారు. ఏళ్లనాటి నుంచి ఇలా ప్రతిభావంతులైన భారతీయ ఉద్యోగులకు అవకాశం ఇస్తూ అమెరికా అభివృద్ధి చెందిందని స్పష్టం చేశారు. జెరోధా సహ-వ్యవస్థాపకుడు నిఖిల్ కామత్ నిర్వహించిన 'పీపుల్ బై డబ్ల్యూ టి ఎఫ్' పాడ్ క్యాస్ట్ లో మస్క్ పాల్గొన్నారు. ఈ మేరకు ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడైన ఎలాన్ మస్క్ అమెరికాను ఉద్దేశించి సంచలన వ్యాఖ్యలు చేశారు. అమెరికాకు కొన్ని సంవత్సరాలుగా భారత్ నుంచి టాలెంటెడ్ వ్యక్తులు వస్తున్నారని.. అలా అగ్రరాజ్యం ఇక్కడ వారికి ఉద్యోగాలు కల్పిస్తూ అమెరికా గణనీయంగా అభివృద్ధి చెందిందని స్పష్టం చేశారు. ప్రతిభావంతులైన భారతీయ ఉద్యోగుల కారణంగా అమెరికాకు భారీగానే ప్రయోజనం

మిగతా 2

### డాక్టర్, స్టాఫ్ నర్స్


## సస్పెండ్

- సర్జికల్ బ్లేడును లోపలే ఉంచి శస్త్రచికిత్స చేసిన ఘటనలో వైద్యశాఖ చర్యలు
- ఘటనపై మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆగ్రహం

మిగతా 2

## సమస్యలు చెప్పండి.. పార్లమెంటులో ప్రస్తావిస్తా

### ఎక్స్ లో యువత ను కోరిన నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు



మిగతా 2 లో...

### శ్రీకాకుళం తీరానికి కొట్టుకొచ్చిన

## బంగ్లాదేశ్ బోటు

- ▶▶ ఆహారం, ఇంధనం అయిపోవడంతో దారితప్పిన 13 మంది బంగ్లాదేశ్ జాలర్లు
- ▶▶ స్థానికులు, మెరైన్ పోలీసుల సాయంతో సురక్షితంగా ఒడ్డుకు
- ▶▶ చట్టప్రకారం కేసు నమోదు చేస్తామన్న పోలీసులు

మిగతా 2

## 'హెచ్ఐవీ' నియంత్రణలో
# ఏపీ ప్రథమం

మొదటి పేజి తరువాయి... అంచనాల్లో పేర్కొందని సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. గర్భిణుల్లో హెచ్ఐవీ పాజివిటీ రేటు 2015-16లో 0.10శాతం ఉండగా 2024-25 నాటికి 0.04 శాతం కు తగ్గిందని చెప్పారు. ప్రపంచ ఎయిడ్స్ దినం పురస్కరించుకుని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదివారం ప్రకటన జారీచేశారు.

**24,957 నుంచి 13,3835కు తగ్గుదల**

2015-16లో కొత్తగా 24,957 కేసులు, 2018-19లో 21,982 చొప్పున కేసులు వచ్చాయన్నారు. 2024-25లో కొత్త కేసులు 13,383 వచ్చినట్లు తెలిపారు. బాధితుల్లో అవగాహన కల్పించడం, ఉచితంగా మందులు ఇవ్వడం ద్వారా ఎయిడ్స్ సంబంధిత మరణాలను కూడా తగ్గించగలిగినట్లు చెప్పారు. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా ఉన్న హెచ్ఐవీ కేసుల్లో మహారాష్ట్ర (3,62,392) తరువాత ఏపీ (2,75,528) రెండో స్థానంలో ఉంది. అయితే కొత్త కేసులు పెరగకుండా నిరోధించడంలో రాష్ట్ర ప్రభుత్వం మంచి పురోగతిని సాధిస్తోంది. మరోవైపు ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల్లో 42,008 మంది ప్రభుత్వ పింఛన్లు పొందుతున్నారు. ఇంకొంతమంది పింఛన్ల కోసం దరఖాస్తు చేసి, ఉన్నారు. ఇవి ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి.

**యూఎన్ ఎయిడ్స్ లక్ష్యాల సాధనలోనూ...!**

ఐక్యరాజ్య సమితి నిర్దేశించిన లక్ష్యాల మేరకు బాధితుల గుర్తింపులో, గుర్తించిన వారికి మందులు ఇప్పించడంలో, వారి శరీరంలో వైరస్ తగ్గించడంలోనూ రాష్ట్ర ప్రభుత్వం పురోగతి సాధిస్తోంది. జాతీయ స్థాయిలో 81శాతం లక్ష్యం నమోదు కాగా ఏపీ శాక్స్ 86శాతం సాధించింది. అలాగే... వైరల్ లోడు తగ్గించడంలో జాతీయ స్థాయిలో 97శాతం లక్ష్యం నమోదుకాగా రాష్ట్రంలో 95శాతం వరకు నెరవేర్చింది. బాధితులకు మందులు ఇప్పించడంలో జాతీయ స్థాయి లక్ష్యం 88శాతం కాగా ఏపీలో 87శాతం వరకు నమోదైనట్లు ఏపీ శాక్స్ ప్రాజెక్టు డైరెక్టర్ నీలకంఠారెడ్డి తెలిపారు.

**అన్ని కార్యక్రమాల్లో పురోగతి**

న్యాకో వెల్లడించిన 2024-25 స్కోర్కార్డులో ఏపీ ప్రభుత్వం రెండోస్థానంలో ఉంది. హెచ్ఐవీ నియంత్రణకు సంబంధించిన అన్ని రకాల కార్యక్రమాల్లో పురోగతి ఉన్నట్లు న్యాకో తెలిపిందని నీలకంఠరెడ్డి పేర్కొన్నారు.

**ఒక్కొక్కరిపై రూ.35వేల నుంచి రూ.40వేల వరకు వ్యయం**

ఒక్కో హెచ్ఐవీ కలిగిన వ్యక్తిపై ఏడాదికి ప్రభుత్వం సగటున రూ.35వేల నుంచి రూ.40వేల వరకు వ్యయంచేస్తోంది. సెంట్రల్ సెక్టార్ స్కీము కింద న్యాకో ద్వారా ఉచితంగా యాంటీ రిట్రోవైరల్ థెరపీ మందులు వస్తున్నాయి. వైరల్ లోడు (శరీరంలో హెచ్ఐవి ఇన్ఫెక్షన్ సాయి గుర్తింపు) పరీక్షలు, ఇతర వాటికి కలిపి ప్రతి నెలా ఒక్కొక్క హెచ్ఐవీ పేషంటుకు నెలకు రూ.3వేల నుంచి రూ.3,500 వరకు వ్యయమవుతోంది. ప్రతినెలా ప్రస్తుతం 2,38,760 మంది మందులను రాష్ట్ర వ్యాప్తంగా 59 ఎఆర్టీ కేంద్రాల ద్వారా పొందుతున్నారు. మందులను క్రమం తప్పకుండా వాడుతున్న వారి జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్నాయి. 2004లో మొదటి కేసు గుంటూరు నగరంలో నమోదైంది. సదరు వ్యక్తి మందులు వాడుతూ ఇప్పటికీ మెరుగైన జీవనాన్ని సాగిస్తున్నారు.

**సంపూర్ణ సురక్ష కేంద్రాల ద్వారా..!**

హైరిస్కు బిహేవియర్ (మల్టీపుల్ పార్టనర్స్) ఉండి హెచ్ఐవీ పరీక్షల్లో నెగిటివ్ వస్తున్నప్పటికీ ఎప్పటికప్పుడు వారిని అప్రమత్తంచేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 13 'సంపూర్ణ సురక్ష కేంద్రాలు పైలటు ప్రాజెక్టు కింద 'న్యాకో' ద్వారా గత ఏడాది నుంచి నడుస్తున్నాయి. సుమారు 35వేల మందికి ఇప్పటి వరకు ఈ కేంద్రాల ద్వారా కౌన్సెలింగ్, హెచ్ఐవీ, ఇతర పరీక్షలు చేస్తున్నారు. హైరిస్క్ (సెక్స్ వర్కర్లు, స్వలింగ సంపర్కులు, ఇంజెక్టింగ్ డ్రగ్ యూజర్స్), ట్రాన్సజెండర్స్, మైగ్రంట్సు అండ్ ట్రక్కర్స్) గ్రూపులో ఉన్న వారికి ఏడాదిలో రెండుసార్లు హెచ్ఐవీ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నారు. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా 109 ఎన్జీఓలు పనిచేస్తున్నాయి.

## డాక్టర్, స్టాఫ్ నర్స్
# సస్పెండ్

**కాకినాడ ( మనసులో మాట) :** కాకినాడ జిల్లా తునిలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఓ యువకుడికి శస్త్రచికిత్స సమయంలో సర్జికల్ బ్లేడును లోపలే పెట్టి కుట్టేసిన ఘటనలో ఆర్థోపెడిక్ వైద్యుడు సత్యసాగర్, స్టాఫ్ నర్సు పద్మావతిని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ సస్పెండ్ చేసింది. మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ అధికారులు సస్పెండ్ ఉత్తర్వులు జారీచేశారు. ఓ యువకుడు రోడ్డు ప్రమాదంలో గాయపడి, శస్త్రచికిత్స ద్వారా స్టీలురాడ్డు వేయించుకోగా... నొప్పి ఎక్కువగా ఉందని రావడంతో వైద్యుడు సత్యసాగర్ స్క్రూను నవంబరు 27న తొలగించారు. అయితే శస్త్రచికిత్స సమయంలో ఉపయోగించిన సర్జికల్ బ్లేడును అలాగే లోపలే ఉంచి, కుట్టువేశారు. యువకుడికి మళ్ళీ నొప్పి ఎక్కువైంది. ఎక్స్ రే ద్వారా బ్లేడ్ లోపల ఉన్నట్లు తేలింది. విధుల నిర్వహణలో బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన వైద్య సిబ్బంది నిర్లక్ష్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ విచారణ జరిపి, నివేదించాలని డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ చక్రధరబాబును ఆదేశించారు. ఈ మేరకు అయన విచారణ జరిపించారు. ఈ ఘటన పై అసుపత్రి సూపరింటెండెంట్ ఇచ్చిన వివరణ సంతృప్తికరంగా లేదు. డిస్ట్రిక్ట్ అదికారి ద్వారా మరింత లోతుగా విచారణ చేయించారు. తద్వారా వైద్యుడు సత్యసాగర్, స్టాఫ్ నర్సు పద్మావతి శస్త్రచికిత్స సమయంలో బాధ్యతారాహిత్యంగా వ్యవహరించినట్లు తేలింది.

**అలక్ష్యాన్ని సహించను : మంత్రి**

ఈ నివేదిక అనుసరించి మంత్రి సత్యకుమార్ యాదవ్ జారీచేసిన ఆదేశాల మేరకు డీ.ఎస్. హెచ్ చక్రధరబాబు ఆర్థో వైద్యుడు, స్టాఫ్ నర్సును సస్పెండ్ చేస్తూ ఆదివారం ఆదేశాలిచ్చారు. విధుల నిర్వహణలో అప్రమత్తంగా వ్యవహరించకుంటే కఠిన చర్యలు తప్పవని మంత్రి సత్యకుమార్ హెచ్చరించారు.

## శ్రీకాకుళం తీరానికి కొట్టుకొచ్చిన
# బంగ్లాదేశ్ బోటు

- ఆహారం, ఇంధనం అయిపోవడంతో దారితప్పిన 13 మంది బంగ్లాదేశ్ జాలర్లు
- స్థానికులు, మెరైన్ పోలీసుల సాయంతో సురక్షితంగా ఒడ్డుకు
- చట్టప్రకారం కేసు నమోదు చేస్తామన్న పోలీసులు



**శ్రీకాకుళం (మనసులో మాట) :** సముద్రంలో చేపల వేటకు వెళ్లి దారితప్పిన 13 మంది బంగ్లాదేశ్ మత్స్యకారులు శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల మండలం మూసవానిపేట తీరానికి కొట్టుకొచ్చారు. రోజుల తరబడి ఆహారం, ఇంధనం లేక నీరసించిపోయిన వారిని స్థానిక మత్స్యకారులు, పోలీసులు సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు.

వివరాల్లోకి వెళితే.. బంగ్లాదేశ్‌కు చెందిన 13 మంది మత్స్యకారులు సముద్రంలో చేపల వేటకు వెళ్లారు. తీవ్రమైన వాతావరణ పరిస్థితుల వల్ల వారు దారితప్పారు. సుమారు 15 రోజులకు సరిపడా తెచ్చుకున్న ఇంధనం, ఆహార సామగ్రి అయిపోవడంతో వారి పరిస్థితి దయనీయంగా మారింది. పశ్చిమ బెంగాల్, ఒడిశా తీరాల మీదుగా ప్రయాణిస్తూ చివరికి శ్రీకాకుళం జిల్లా తీరానికి చేరుకున్నారు.

మూసవానిపేట తీరంలో అనుమానాస్పదంగా ఉన్న బోటును గమనించిన స్థానిక మత్స్యకారులు వెంటనే మెరైన్, స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. మెరైన్



సీఐ బి. ప్రసాదరావు, ఎస్సై జి. లక్ష్మణరావు తమ సిబ్బందితో కలిసి మూడు బోట్ల సాయంతో వారిని ఒడ్డుకు తీసుకొచ్చారు. "వారం రోజులుగా భోజనం లేదు. ఎటు వెళ్తున్నామో తెలియక చాలా భయపడ్డాం" అని బాధితులు తమ ఆవేదన వ్యక్తం చేశారు.

ఒడ్డుకు చేరిన వెంటనే స్థానికులు వారికి చలిమంట వేసి, ఆహారం, నీళ్లు అందించి మానవత్వం చాటుకున్నారు. అనంతరం వారిని కళింగపట్నం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఎలాంటి అనుమతులు లేకుండా దేశ సరిహద్దులు దాటినందుకు చట్టప్రకారం కేసు నమోదు చేస్తామని మెరైన్ సీఐ తెలిపారు. కాగా, ఇదే తరహా ఘటన 2008లో బుడగట్లపాలెం తీరంలో జరిగిందని స్థానికులు గుర్తుచేసుకుంటున్నారు.

## దక్షిణాఫ్రికాతో తొలి వన్డేలో
# భారత్ విజయం

**రాంచీ (మనసులో మాట) :** రాంచీ వేదికగా దక్షిణాఫ్రికాతో జరిగిన తొలి వన్డేలో టీమిండియా 17 పరుగుల తేడాతో ఉత్కంఠ విజయం సాధించింది. 350 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో సఫారీ జట్టు చివరి వరకు పోరాడినా, భారత బౌలర్ల ధాటికి తలవంచింది. ఈ గెలుపుతో మూడు వన్డేల సిరీస్‌లో భారత్ 1-0 ఆధిక్యంలో నిలిచింది. విరాట్ కోహ్లీ అద్భుత శతకంతో పాటు, కుల్దీప్ యాదవ్ కీలక సమయంలో వికెట్లు పడగొట్టి విజయంలో ముఖ్య పాత్ర పోషించారు.

భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన దక్షిణాఫ్రికాకు ఆరంభంలోనే గట్టి షాక్ తగిలింది. హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ సింగ్ ధాటికి 11 పరుగులకే 3 కీలక వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. రియాన్ రికెల్టన్ (0), క్వింటన్ డికాక్ (0) లను హర్షిత్ రాణా పెవిలియన్ చేర్చగా, కెప్టెన్ మార్‌క్రమ్ (7) ను అర్ష్‌దీప్ సింగ్ ఔట్ చేశాడు. ఈ దశలో మాథ్యూ బ్రీట్జ్‌కే (72), టోనీ డి జోర్జి (39) నాలుగో వికెట్‌కు 66 పరుగులు జోడించి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దే ప్రయత్నం చేశారు. దూకుడుగా ఆడుతున్న జోర్జిని కుల్దీప్ యాదవ్ ఔట్ చేసి ఈ భాగస్వామ్యాన్ని విడదీశాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన డెవాల్డ్ బ్రెవిస్ (37) వేగంగా ఆడినా, ఎక్కువ సేపు నిలవలేకపోయాడు. అయితే, మార్కో జాన్సెన్ (70) ఆకాశమే హద్దుగా చెలరేగాడు. కేవలం 39 బంతుల్లో 8 ఫోర్లు, 3 సిక్సర్లతో విరుచుకుపడ్డాడు. బ్రీట్జ్‌కేతో కలిసి ఆరో వికెట్‌కు 97 పరుగుల కీలక భాగస్వామ్యం నెలకొల్పి మ్యాచ్‌ను భారత్ నుంచి లాగేసుకునేలా కనిపించాడు. అయితే, ఒకే ఓవర్‌లో జాన్సెన్, బ్రీట్జ్‌కేలను ఔట్ చేసిన కుల్దీప్ యాదవ్ మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. చివర్లో కార్బిన్ బాష్ (67) కూడా అద్భుతంగా పోరాడాడు. సుబ్రాయెన్ (17), నంద్రే బర్గర్ (17)తో కలిసి చిన్నపాటి భాగస్వామ్యాలు నెలకొల్పి విజయానికి చేరువగా తెచ్చాడు. అయితే, ప్రమాదకరంగా పరిణమించిన బాష్ ను ప్రసిద్ధ్ కృష్ణ అవుట్ చేయడంతో దక్షిణాఫ్రికా 49.2 ఓవర్లలో 332 పరుగులకు ఆలౌట్ అయింది. భారత బౌలర్లలో కుల్దీప్ యాదవ్ 4 వికెట్లు పడగొట్టగా, హర్షిత్ రాణా 3, అర్ష్‌దీప్ సింగ్ 2 వికెట్లు తీశారు.

అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్, విరాట్ కోహ్లీ (120 బంతుల్లో 135) అద్భుత శతకంతో కదం తొక్కాడు. రోహిత్ శర్మ (57), కెప్టెన్ కేఎల్ రాహుల్ (60) అర్ధ సెంచరీలతో రాణించారు. చివర్లో రవీంద్ర జడేజా (20 బంతుల్లో 32) మెరుపులు మెరిపించడంతో టీమిండియా నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 349 పరుగుల భారీ స్కోరు చేసింది.

ఇక ఇరు జట్ల మధ్య రెండో వన్డే డిసెంబరు 3న రాయ్ పూర్ లో జరగనుంది.

**సచిన్ రికార్డును బద్దలు కొట్టిన కోహ్లీ :**

భారత క్రికెట్ దిగ్గజం విరాట్ కోహ్లీ మైదానంలోకి అడుగుపెడితే రికార్డులు బద్దలు కావడం సర్వసాధారణంగా మారింది. ఆదివారం సౌతాఫ్రికాతో రాంచీలో జరిగిన మొదటి వన్డేలో కూడా అదే జరిగింది. కోహ్లీ కేవలం 102 బంతుల్లోనే 100 పరుగులు పూర్తి చేసి, తన వన్డే కెరీర్‌లో 52వ సెంచరీని నమోదు చేశాడు. ఈ సెంచరీతో విరాట్ కోహ్లీ అద్భుతమైన చరిత్ర సృష్టించాడు. ఒకే ఫార్మాట్‌లో అత్యధిక సెంచరీలు (52) చేసిన ఆటగాడిగా నిలిచాడు. దీని ద్వారా ఒక ఫార్మాట్‌లో 51 సెంచరీలు చేసిన దిగ్గజ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ మహారికార్డును కోహ్లీ బద్దలు కొట్టాడు.

# చేసిన మంచిని చెప్పండి

మొదటి పేజి తరువాయి... ఉంటారు... ఇతర పార్టీల వైపు చూడనే చూడరు" అని ఆయన స్పష్టం చేశారు.

పార్టీ కోసం త్యాగాలు చేసిన కార్యకర్తలను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని చంద్రబాబు భరోసా ఇచ్చారు. "పార్టీనే సర్వస్వంగా భావించి ఆస్తులు, ప్రాణాలు త్యాగం చేసిన కార్యకర్తలు ఎందరో ఉన్నారు. వారి సేవలను గుర్తిస్తున్నాం. పనిచేసిన వారికి నామినేటెడ్ పదవులు ఇచ్చి గౌరవిస్తాం. కార్యకర్తల మనోభీష్టం మేరకే నాయకత్వం ముందుకు వెళుతుంది. మనకున్న 12 లక్షల మంది కుటుంబ సాధికార సారథులు, 46 వేల బూత్ కమిటీలు ప్రభుత్వ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి" అని ఆయన పిలుపునిచ్చారు.

గత ప్రభుత్వ వైఫల్యాలను, విధ్వంసాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని చంద్రబాబు సూచించారు. "గత పాలకుల విధ్వంసం వల్ల రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది. రాజకీయ కక్షతో నీరు-చెట్టు, ఉపాధి హామీ బిల్లులను కూడా నిలిపేశారు. మేం కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ఎన్ఆర్ఈజీఎస్ బిల్లులను మంజూరు చేయించాం. ఇళ్ల పథకంలోనూ నిధులు దారి మళ్లించారు. వారి తప్పులను సరిదిద్దుతూ, ఉగాది నాటికి మరో 5 లక్షల ఇళ్లను పేదలకు అందిస్తాం. అర్హులైన ప్రతి పేదవాడికీ సొంతింటి కలను నెరవేర్చడమే మా లక్ష్యం. ఈ విధ్వంసంపై ప్రజల్లో ఇంకా చర్చ జరగాలి" అని అన్నారు.

డిసెంబర్ 3న రైతు సేవా కేంద్రాల్లో వర్క్‌షాప్‌లు, 5వ తేదీన జరిగే మెగా పేరెంట్-టీచర్ మీటింగ్‌లలో పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొని ప్రభుత్వ విధానాలను వివరించాలని ఆదేశించారు. కొన్నిచోట్ల అనర్హులు పెన్షన్లు పొందుతున్నారని, అయితే అర్హులైన ఒక్కరికి కూడా అన్యాయం జరగదని, పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాలు అందిస్తామని హామీ ఇచ్చారు. సోమవారం జరిగే పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని చంద్రబాబు కోరారు.



# అప్రమత్తంగా ఉండాలి

### దిత్వా తుపాను నేపథ్యంలో హోంమంత్రి అనిత సమీక్ష

మొదటి పేజి తరువాయి... వెంటనే పునరుద్ధరణ చేపట్టాలని సూచించారు. జిల్లా కలెక్టర్లు ఇప్పటికే అన్ని ముందస్తు చర్యలు తీసుకున్నట్టు హోంమంత్రికి నివేదించారు. అవసరమైతే ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించే ఏర్పాట్లు కూడా పూర్తి చేసినట్టు అధికారులు వివరించారు.

## అమెరికా అభివృద్ధి
# భారతీయుల పుణ్యమే

మొదటి పేజి తరువాయి... చేకూరిందని అన్నారు. అయితే.. వలస విధానాలపై అమెరికాలో వ్యతిరేకత పెరగడానికి గతంలో హెచ్ -1బి వీసా కార్యక్రమం దుర్వినియోగం.. అలాగే గత ప్రభుత్వాల ఉదార వైఖరే కారణమని ఆయన అభిప్రాయపడ్డారు.

ప్రస్తుతం అమెరికా వీసా నిబంధనలను కఠినతరం చేయడం వల్ల భారతీయులకు అమెరికాలో ఉద్యోగం అందని ద్రాక్షగానే మారిందని స్పష్టం చేశారు. అమెరికా వీసా నిబంధనల్లో ప్రస్తుతం ఊహించని ఈ మార్పుల కారణంగా వేలాది మంది భారతీయులకు "అమెరికన్ డ్రీమ్" (ఉన్నత విద్య, అధిక వేతనంతో ఉద్యోగాలు, మెరుగైన జీవన ప్రమాణాలు) నెరవేరడం కష్టంగా మారిందని వివరించారు. ప్రస్తుతం మస్క్ వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి.

మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెళ్ల, గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ లాంటి వారు అమెరికా ఆర్థిక ప్రగతికి ఎలా దోహదపడ్డారో జెరోధా సహ-వ్యవస్థాపకుడు నిఖిల్ కామత్ తెలిపారు. ఇక యూఎస్ ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ స్టూడెంట్ అండ్ ఎక్స్ఛేంజ్ విజిటర్ ప్రోగ్రామ్ వార్షిక రిపోర్టు ప్రకారం.. 2024లో అమెరికాలోని విదేశీ విద్యార్థులలో 27 శాతం మంది భారతీయ విద్యార్థులే ఉన్నారు. ఇది అంతకు ముందు సంవత్సం కంటే 11.8 శాతం ఎక్కువ. అయితే.. ప్రస్తుతం ఈ లెక్క మారుతోందని కామత్ అంచనా వేశారు. హెచ్ 1బి వీసా నిబంధనలను ఇటీవల ట్రంప్ ప్రభుత్వం కఠినతరం చేసిన విషయాన్ని కామత్ ప్రస్తావించారు. ఈ కారణంగానే భారత్ నుంచి అమెరికాకు వచ్చేవారి సంఖ్య తగ్గిపోతుందని అభిప్రాయపడ్డారు.

**భారత్ లో స్టార్ లింక్ ఇంటర్నెట్ సేవలు..**

స్పేస్ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ తమ స్టార్‌లింక్ ఇంటర్నెట్ సేవలను భారత్‌లో ప్రారంభించేందుకు ఆసక్తిగా ఉన్నట్లు తెలిపారు. తక్కువ ఖర్చుతో, నమ్మకమైన ఇంటర్నెట్ సేవలను, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు నెట్ కనెక్టివిటీ అందించడమే తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. స్టార్‌లింక్ ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా 150 దేశాల్లో తన సేవలను అందిస్తోంది. భూమికి దగ్గరగా, సుమారు 550 కిలోమీటర్ల ఎత్తులో తిరిగే వేలాది ఉపగ్రహాల ద్వారా హై-స్పీడ్ ఇంటర్నెట్ అందిస్తామని మస్క్ వివరించారు. ఈ ఉపగ్రహాల మధ్య లేజర్ లింకులు ఉంటాయని, దీనివల్ల భూమిపై ఫైబర్ కేబుల్స్ దెబ్బతిన్నా ఇంటర్నెట్ సేవలకు అంతరాయం కలగదని చెప్పారు. సాధారణంగా 36,000 కిలోమీటర్ల ఎత్తులో ఉండే జియోస్టేషనరీ శాటిలైట్లతో పోలిస్తే, స్టార్‌లింక్ ఉపగ్రహాలు వేగవంతమైన కనెక్టివిటీని అందిస్తాయని ఆయన తెలిపారు.

ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు స్టార్‌లింక్ చాలా ఉపయోగకరంగా ఉంటుందని మస్క్ అన్నారు. వరదలు, భూకంపాలు వంటి సమయాల్లో భూమిపై ఉన్న నెట్‌వర్క్ వ్యవస్థలు దెబ్బతిన్నా, స్టార్‌లింక్ శాటిలైట్లు పనిచేస్తూనే ఉంటాయని తెలిపారు. అంతేకాదు, విపత్తుల సమయంలో ఉచితంగా ఇంటర్నెట్ అందిస్తామని ఆయన వెల్లడించారు. ఇటీవల రెడ్ సీ కేబుల్స్ తెగిపోయినప్పుడు కూడా స్టార్‌లింక్ సేవలు నిరంతరాయంగా కొనసాగాయని గుర్తుచేశారు.

స్టార్‌లింక్ ఇప్పటికే ఉన్న టెలికాం కంపెనీలకు పోటీ కాదని మస్క్ స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఫైబర్ కేబుల్స్ వేయడం, సెల్ టవర్లు నిర్మించడం ఖర్చుతో కూడుకున్నదని, అలాంటి చోట్ల తమ సేవలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. అయితే, జనసాంద్రత ఎక్కువగా ఉన్న పట్టణ ప్రాంతాల్లో స్టార్‌లింక్ సమర్థంగా పనిచేయలేదని, అక్కడి స్థానిక నెట్‌వర్క్‌లతో పోటీ పడటం భౌతికంగా సాధ్యం కాదని వివరించారు.

## సమస్యలు చెప్పండి..
# పార్లమెంటులో ప్రస్తావిస్తా

### ఎక్స్ లో యువత ను కోరిన నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు




**అమరావతి (మనసులో మాట):** ఏపీలో కూటమి సర్కార్ ఏర్పడి ఏడాదిన్నర అవుతోంది. కేంద్ర, రాష్ట్రాల్లో ఎన్డీయే ప్రభుత్వాలే ఉండటంతో ప్రజా సమస్యలపై పార్లమెంట్ లో ప్రశ్నలు అడగటం లేదని, కేంద్రాన్ని నిలదీయడం లేదనే విమర్శలు అక్కడకక్కడా వినిపిస్తూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో టీడీపీ ఎంపీ, పార్లమెంటరీ పార్టీ నేత కూడా అయిన లావు శ్రీకృష్ణదేవరాయలు ప్రజలకు ఓ బంపర్ ఆఫర్ ఇచ్చారు. మీరు సమస్యలు చెప్పండి, వాటిని పార్లమెంట్ లో అడుగుతానంటూ బహిరంగ ప్రకటన చేశారు. ఎక్స్ లో నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ఓ ట్వీట్ చేశారు. "ప్రియమైన యువ మిత్రులారా మరియు ఆంధ్రప్రదేశ్ యువతా, పార్లమెంటు శీతాకాల సమావేశాలు సోమవ్రంబుంది ప్రారంభం కానున్నందున, నేను మీ నుండి వినాలనుకుంటున్నాను! టీడీపీ పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా నేను, నా తోటి ఎంపీలతో కలిసి, మన రాష్ట్రం మరియు మీ భవిష్యత్తు కోసం మార్పు తీసుకురావడానికి పార్లమెంటులో లేవనెత్తాల్సిన సమస్యలు ఏమిటి? అని ఆయన ప్రశ్నించారు. టీడీపీలో ఉన్న తాము భాగస్వామ్య ప్రజాస్వామ్యాన్ని విశ్వసిస్తామని లావు శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు. అలాగే మీరు దానిలో భాగం కావాలని కోరుకుంటున్నామన్నారు. కాబట్టి మీరు ఎక్స్ లో మీ కామెంట్స్ ద్వారా మీ ఆలోచనలను తెలియజేయాలని ఆయన కోరారు. జాతీయ వేదికపై ముఖ్యమైన అంశాలపై దేశం దృష్టిని ఆకర్షించడానికి కలిసి పని చేద్దామని వారికి ప్రతిపాదించారు". ఇప్పటివరకూ ఏపీకి చెందిన ఏ ఎంపీ కూడా గతంలో ఇలాంటి ప్రతిపాదన చేయలేదు. దీంతో టీడీపీ ఎంపీ ప్రతిపాదన ఇప్పుడు చర్చనీయాంశమవుతోంది. కేంద్ర, రాష్ట్రాల్లో ఎన్డీయే ప్రభుత్వాలే ఉండటంతో రాష్ట్ర ప్రజల్లో వీటిపై అంచనాలు కూడా ఎక్కువగానే ఉన్నాయి. గతంతో పోలిస్తే కేంద్రం నుంచి రాష్ట్రం రాబట్టుకొంటున్న సాయం కూడా ఎక్కువే ఉంటోంది. అయినా ప్రజల అంచనాలు కూడా వాటితో పాటే పెరుగుతున్నాయి. ఇలాంటి తరుణంలో టీడీపీ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు చేసిన ప్రతిపాదన ఇతర ఎంపీలు కూడా అనుసరిస్తే అసలైన ప్రజాస్వామ్యానికి అర్థం కూడా లభిస్తుంది.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం
సోమవారం 1 డిసెంబర్ 2025


### విశాఖ బీచ్ రోడ్డు లో పకృతి పంటల పై

# ఆర్గానిక్ అవగాహన ర్యాలీ

### డిసెంబర్ 4 నుంచి 7 వరకు ఎయు గ్రౌండ్ లో పకృతి పంటల ఆర్గానిక్ మేళా



**విశాఖపట్నం, నవంబర్ 30 (మనసులో మాట):** విశాఖ బీచ్ రోడ్డు లో ఆదివారం ప్రకృతి పంటల ఆర్గానిక్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సంధర్బంగా మిషన్ కర్షక దేవోభవ జాతీయ ఛైర్మెన్ డాక్టర్ ఆడారి కిశోర్ కుమార్ మాట్లాడుతూ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ డిసెంబర్ 4 నుంచి 7 వరకు ఆంధ్రా యూనివర్సిటీ గ్రౌండ్స్‌లో జరగనున్న ప్రకృతి పంటల ఆర్గానిక్ మేళా రైతుల ఆర్గానిక్ ఉత్పత్తులను ప్రజలకు పరిచయం చేసేందుకు ముఖ్య వేదికగా నిలుస్తుందని ఆయన తెలిపారు. రైతును రక్షించడం అత్యంత కీలకమైన విషయమన్నారు. రైతు బలపడితే దేశఆహారభద్రత బలపడుతుందన్నారు. అలాగే ప్రకృతి ఆధారిత వ్యవసాయం నేల సారాన్ని కాపాడుతూ ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందిస్తుందన్నారు. ఆర్గానిక్ మేళా రైతుల ఉత్పత్తులకు మంచి వేదిక అన్నారు. ఆర్గానిక్ మేళా ను విజయవంతం చేయాలని కిషోర్ కుమార్ కోరారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో ఆర్ ఎస్ ఎస్ జనార్దన్, సంకాపా చలపతి రావు, మాంగో అప్పాజీ, వర్మ, రిటైర్డ్ సబ్ కలెక్టర్ సత్యనారాయణ, సిని నిర్మాత పీలా నీల తిలక్, మహిళా ఆర్గానిక్ ప్రేమికులు, యువత, ఆర్గానిక్ రైతులు పాల్గొన్నారు.



## గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ని మర్యాదపూర్వకంగా కలిసిన నర్సీపట్నం టౌన్ సిఐ

**నర్సీపట్నం (మనసులో మాట)నవంబర్ 30:** నర్సీపట్నం టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ (సిఐ)గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన షేక్ గఫూర్, ఆదివారం రాష్ట్ర శాసనసభ స్పీకర్ గౌరవ శ్రీ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. నర్సీపట్నంలోని స్పీకర్ గారి నివాసంలో జరిగిన ఈ భేటీలో, సిఐ గఫూర్.. స్పీకర్ గారికి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా పట్టణంలో శాంతి భద్రతల పరిరక్షణ అంశాలపై కాసేపు చర్చించారు. విధి నిర్వహణలో నిబద్ధతతో వ్యవహరించాలని స్పీకర్ ఈ సందర్భంగా సిఐకి సూచించారు.

# 'దిత్వ' తుఫాన్ గండం

## రైతాంగం అప్రమత్తంగా ఉండాలి

- గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు
- చేతికొచ్చిన పంట నష్టపోకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలి
- తుఫాన్ ఏపీ వైపు దూసుకొస్తున్న నేపథ్యంలో స్పీకర్ కీలక సూచనలు



**నర్సీపట్నం (మనసులో మాట) నవంబర్ 30:** బంగాళాఖాతంలో ఏర్పడిన 'దిత్వ' తుఫాన్ ప్రభావంపై రైతులు అప్రమత్తంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ శ్రీ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారు సూచించారు. ఈ తుఫాన్ ఇప్పటికే చెన్నైను దాటుకుని ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ తీరం వైపు వేగంగా దూసుకొస్తోందని వాతావరణ శాఖ హెచ్చరించిందని, ఈ తరుణంలో రైతులు తమ పంటల విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు.
ముఖ్యంగా ఆరుగాలం శ్రమించి పండించిన పంట, చేతికి వచ్చే సమయంలో ఇలాంటి ప్రకృతి వైపరీత్యాల బారిన పడి నష్టపోకూడదని స్పీకర్ ఆకాంక్షించారు. ఈ తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు, ఈదురు గాలులు సంభవించే అవకాశం ఉన్నందున రైతులు ఈ క్రింది సూచనలు తప్పక పాటించాలని ఆయన పిలుపునిచ్చారు.
- ఇప్పటికే కోత కోసి, కళ్ళాల్లో లేదా పొలాల్లో ఆరబెట్టిన ధాన్యాన్ని వెంటనే సురక్షిత ప్రాంతాలకు లేదా గోదాములకు తరలించాలి. అవసరమైతే సమీపంలోని రైతు సేవా కేంద్రాల సిబ్బంది సహకారం తీసుకోవాలి.
- ఆరుబయట ఉన్న ధాన్యం కుప్పలపై వర్షపు నీరు చేరకుండా టార్పాలిన్ పట్టాలతో గట్టిగా కప్పాలి. గాలికి పట్టాలు ఎగిరిపోకుండా వాటిపై బరువులు ఉంచాలి.
- పొలాల్లో నిలిచిన వర్షపు నీరు వెంటనే బయటకు పోయేలా మురుగు నీటి కాలువలను శుభ్రం చేసుకోవాలి. పొలంలో నీరు నిల్వ ఉంటే పంట దెబ్బతినే ప్రమాదం ఉంది.
- ఇంకా కోయని పంటను వాతావరణం అనుకూలించే వరకు ఒకటి రెండు రోజులు వాయిదా వేసుకోవడం మంచిది.
అన్నదాతలకు అండగా ఉండేందుకు ప్రభుత్వ యంత్రాంగం సిద్ధంగా ఉందని, రైతులు అధైర్యపడవద్దని స్పీకర్ భరోసా ఇచ్చారు. వాతావరణ శాఖ మరియు వ్యవసాయ అధికారుల సూచనలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారు కోరారు.

## పీసపాటికి తానా ప్రపంచ సాహిత్య వేదిక అభినందనలు



**విజయనగరం (మనసులోమాట) అక్టోబర్ 30:** ఉత్తర అమెరికా తెలుగు సంఘం తానా ప్రపంచ సాహిత్య వేదిక శతాధిక బాల కవులతో 'బాల సాహిత్య భేరి'ని అంతర్జాలంలోనిర్వహించారు అందులో విజయనగరం స్థానిక చాణుక్య పబ్లిక్ స్కూల్లో ఆరవ తరగతి చదువుతున్న పీసపాటి భావనారాయణాచార్యులు వయ్యారి గాలిపటం, శ్రీకృష్ణ చరితం, మమ్ముబ్రోవు వెంకటేశా అనే మూడు స్వీయ కవితలను వినిపించి సమన్వయకర్త చిగురుమళ్ళ శ్రీనివాస్ ద్వారా ప్రశంసలు అందుకున్నాడు.

# సిఎం సహాయ నిధితో అనారోగ్యానికి గురైన పేదలకు భరోసా

### రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ



**అనకాపల్లి, నవంబర్ 30 (మనసు లో మాట):** అనకాపల్లి జీవీఎంసీ 83వ వార్డు వేల్పుల వీధిలో ఆదివారం సీఎం సహాయ నిధి చెక్కులను రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రట్రక్చర్ డవలెప్మంట్ కార్పొరేషన్ ఛైర్మెన్, నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ అందజేశారు. 83 వ వార్డు టీడీపీ ఇంచార్జీ బొద్దపు ప్రసాద్ ఆధ్వర్యంలో జీవీఎంసీ 83 వ వార్డుకు చెందిన అనుమల శ్రీనివాసరావు కి 32వేల రూపాయిలు, బొమ్మాల దేవికి- 25 వేల రూపాయిలు వారిరువురికి కలిసి 1 లక్ష 82 వేల రూపాయిల సీఎం సహాయ నిధి చెక్కులను మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద అందజేశారు. సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని సంక్షేమం, అభివృద్ధి వైపు తీసుకువెళ్తున్న ఘనత నారా చంద్రబాబు , పవన్ కళ్యాణ్ లదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో 83 వ వార్డు టిడిపి ఇన్చార్జి బొద్దపు ప్రసాద్, కూటమి నాయకులు గొర్లి శేఖర్, యాంద్ర రామకృష్ణ, నాగు, బాలాజీ, హనుమంత్, రియాజ్, పైల గోపి తదితరులు పాల్గొన్నారు.

## జన్మ స్థలిలో మహాకవి గురజాడ కు ఘన నివాళులు



**ఎస్. రాయవరం, నవంబర్ 30,(మనసులో మాట):** పూను స్పర్ధను విద్యలందే వైరములు వాణిజ్యమందే, వ్యర్థ కలహం పెంచ బోకోయి కత్తి వైరము కాల్చవోయి దేశమంటే మట్టి కాదోయి దేశమంటే మనుషులోయి అంటూ తన రచనలు ద్వారా దేశభక్తిని పెంచిన ఆధునిక భాషా పితామహుడు, సంఘ సంస్కర్త మహాకవి గురజాడ వెంకట అప్పారావు 110 వర్ధంతి సందర్భంగా పలువురు ఘనంగా నివాళులర్పించారు. మహాకవి జన్మస్థలమైన ఎస్. రాయవరం లో ఆయన విగ్రహంవద్ద స్థానిక నేతలు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. మండల పరిషత్ అధ్యక్షురాలు కె. వెంకట లక్ష్మి, జెడ్పీటిసి కాకర దేవి, వైస్ ఎంపిపి బోలిశెట్టి గోవిందరావు, మండల టిడిపీ అధ్యక్షుడు అమలకంటి అబద్ధం, కొణతాల శ్రీనివాసరావు, సోమిరెడ్డి నూకరాజు తదితరులు గురజాడ విగ్రహం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహాకవి గురజాడ తన రచనలు ద్వారా దేశభక్తి నిప్రజల్లో పెంచటంతోపాటునాటి సామాజిక దూరచారాలు పై కన్యాశుల్కం వంటి రచనలు ద్వారా ప్రజలును చైతన్యవంతులును చేసారన్నారు. అనంతరం సంస్కృతిక ప్రధర్శనలు ఏర్పాటు చేసారు.

### మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ వెనక్కి తీసుకునేంత వరకు

# పోరాటం ఆగేది లేదు

### త్వరలోనే అసెంబ్లీ ముట్టడి: ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నాగభూషణం




**విజయనగరం (మనసులోమాట) నవంబర్ 30:** విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థుల దగ్గరికి యువగలం పాదయాత్ర ద్వారా వచ్చి జీవో నెంబర్ 77ను రద్దు చేస్తామన్నారు, ఫీజు రియంబర్స్మెంట్ అందరికీ కల్పిస్తామన్నారు అందరికీ ఫీజు రియంబర్స్మెంట్ అందరికీ కల్పిస్తామన్నారు, మూసివేసిన పాఠశాలలను తెరిపిస్తామన్నారు, ఏ విద్యార్థుల దగ్గరికి వచ్చి యూనివర్సిటీలను పరిరక్షిస్తాం, ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేస్తాం, రాష్ట్రంలోని ప్రత్యేక యూనివర్సిటీలను నిధులు తెస్తాం, మెడికల్ విద్య లోని 107, 108, జీవోలను రద్దుచేసి మెడికల్ విద్యను ప్రభుత్వ పరంగా నడిపిస్తామని చెప్పి ప్రతి విద్యార్థికి ప్రాథమిక విద్యలో 15000, 15000 అని ప్రచారం చేసుకొని అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం విద్యార్థులతో రాజకీయాలు చేస్తున్నాదని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నాగభూషణం ఆరోపించారు. విజయనగరం దాసరి నాగభూషణ్ రావు భవన్లో అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎన్.నాగభూషణం మాట్లాడుతూ విద్యార్థులకు రాజకీయాల అవసరమా అంటూ, రాజ్యాంగం కల్పించిన ఆర్టికల్ 19 (ఏ) ప్రాథమిక హక్కులను, భావా ప్రకటన స్వేచ్ఛను హరిస్తున్నారని అన్నారు, కాబట్టే అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ విద్యార్థి హక్కులను కాపాడు విద్యార్థి తీవ్ర ఇబ్బంది గురి చేస్తున్న ఫీజు రియంబర్స్మెంట్ 6400 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని, డిమాండ్ చేశారు, అదే విధంగా మెడికల్ విద్యను కాపాడాలి, పి పి పి విధానాన్ని వెనక్కి తీసుకోకపోతే విద్యార్థి ఉద్యమం తప్పదని స్పష్టం చేశారు, కాబట్టి కూటమి ప్రభుత్వం ఆలోచన మార్చుకోకపోతే విద్యార్థి ఉద్యమం గుణపాఠం నేర్పిస్తుంది అని హెచ్చరించారు. భవిష్యత్తులో మరింత పెద్ద ఎత్తున ప్రజాస్వామిక శక్తులతో కలిసి పోరాటం నిర్మిస్తుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు సుమన్, సహాయ కార్యదర్శి గౌరీ శంకర్ , చరణ్ పాల్గొన్నారు

### అనకాపల్లి రెవెన్యూ డివిజన్ పరిధిలోనే

# మునగపాక మండలాన్ని కొనసాగించాలి

### నేడు జిల్లా కలెక్టర్ కు విన్నవించేందుకు ఆఖిల పక్షాలు, ప్రజాసంఘాలు సన్నద్ధం

**అనకాపల్లి, నవంబర్ 30 (మనసు లో మాట):** ఇంతవరకు అనకాపల్లి రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉన్న మునగపాక మండలం కొత్తగా వెలువడిన నోటిఫికేషన్ తో నక్కపల్లి రెవెన్యూ డివిజన్ లోకి మారే పరిస్థితి ఏర్పడింది. దీంతో మునగపాక మండలం లో సర్వత్రా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. సోమవారం జిల్లా కలెక్టర్ ను కలిసి మునగపాక మండలాన్ని నక్కపల్లి రెవెన్యూ డివిజన్ లో కలిపితే తలెత్తే ఇబ్బందులను వివరించడానికి వైఎస్ఆర్సీపి తోపాటు సిపిఐ, ప్రజా సంఘాలు సన్నద్ధమయ్యాయి. ఇంతవరకు అనకాపల్లి రెవెన్యూ డివిజన్ లో మునగపాక మండలం ఉంది. అనకాపల్లి రెవెన్యూ డివిజన్ మునగపాక మండలానికి కేవలం ఆరు కిలోమీటర్లు దూరం లోనే ఉంది. అలాంటిది 60 కిలోమీటర్లు దూరం లోనున్న నక్కపల్లి రెవెన్యూ డివిజన్ లో మునగపాక మండలాన్ని కలపడం సమంజసం కాదని ఆఖిల పక్షాలు, ప్రజా సంఘాలు నిరసన వ్యక్తం చేస్తున్నాయి. ఇప్పటికే మునగపాక మండలాన్ని నక్కపల్లి రెవెన్యూ డివిజన్ లో కలపడం పై వైఎస్ఆర్సీపి తీవ్రనిరసన వ్యక్తం చేస్తూ ప్రకటనలు విడుదల చేసింది. అదే బాటలో సిపిఐ కూడా నిరసనగళం వినిపించింది. నక్కపల్లి రెవెన్యూ డివిజన్ లో మునగపాక మండలాన్ని కలిపితే తలెత్తే ఇబ్బందులు తెలియజెప్పాయి. వివిధ రాజకీయ పార్టీ ల తోపాటు ప్రజాసంఘాలు ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నాయి. ఏదేమైనా మునగపాక మండలాన్ని అనకాపల్లి రెవెన్యూ డివిజన్ లోనే కొనసాగించాలని లేకుంటే రాజకీయాలకు అతీతంగా ప్రజలు, ప్రజా సంఘాలు పోరాటాలు దిగే పరిస్థితి కన్పిస్తుంది.



### ఘనంగా వేల్పులవీది లో

# జిమ్ ప్రారంభోత్సవం

### ముఖ్య అతిధిగా హాజరైన ఏపీయుఎఫ్ఐడి కార్పొరేషన్ ఛైర్మెన్ పీలా గోవింద సత్యనారాయణ

**అనకాపల్లి, నవంబర్ 30 (మనసులో మాట):** అనకాపల్లి పట్టణం లోని వేల్పులవీధి శ్రీ రామ దేవా వ్యాయమ సంఘం అధ్వర్యంలో ఆదివారం నూతన జిమ్ (ఎసి) ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ముఖ్య అతిధిగా రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రాక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, అనకాపల్లి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ హాజరయ్యారు. ముందుగా జిమ్ పరికరాలను మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద ప్రారంభించారు. ఈ సందర్భంగా జిమ్ కమిటీ సభ్యులు, వేల్పుల వీధి పెద్దలు,యువకులు, కమిటీ సభ్యులు పీలా గోవింద ను ఘనంగా సత్కరించారు. ఈ సంధర్భంగా జిమ్ పరికరాల దాతలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీ పార్టీల శ్రేణులు, శ్రీ రామ దేవ వ్యాయమ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 10 న తూర్పుగోదావరి జిల్లా పెద్దనాపల్లి గౌరీమాత మహోత్సవం

### రాష్ట్ర గవర కార్పొరేషన్ ఛైర్మెన్ మళ్ళ సురేంద్ర కు ప్రత్యేక ఆహ్వానం



**అనకాపల్లి, నవంబర్ 30 (మనసులో మాట):** తూర్పుగోదావరి జిల్లా పెద్దనాపల్లి లో గౌరీ సంఘం అధ్వర్యంలో డిసెంబర్ 10 న నిర్వహించనున్న గౌరీమాత మహోత్సవా నికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని రాష్ట్ర గవర కార్పొరేషన్ ఛైర్మెన్ మళ్ళ సురేంద్ర కు ఆ సంఘ ప్రతినిధులు ఆహ్వాన పత్రిక ను అందజేశారు. అనకాపల్లి లోని సురేంద్ర స్వగృహం లో ఆదివారం వారు అహ్వాన పత్రిక ను అందించడం జరిగింది. ఈ సందర్భంగా మల్ల సురేంద్ర మాట్లాడుతూ పెద్దనాపల్లి లో గౌరీ పరమేశ్వరుల మహోత్సవం ప్రతి ఏటా ఘనంగా నిర్వహిస్తున్నందుకు కమిటీ సభ్యులను అభినందించారు. అలాగే డిసెంబర్ 10 న జరిగే గౌరీమాత మహోత్సవానికి విధిగా హాజరవుతానని సురేంద్ర తెలియజేశారు. ఈ కార్యక్రమం లో పెద్దనాపల్లి గౌరీ సంఘ ప్రతినిధులు వేగి నగేష్, పెంటకోట శ్రీను, మల్ల మురళి, వేగి ప్రభాకర్, పొలమరశెట్టి తేజ, పొలమరశెట్టి సాయి తదితరులు పాల్గొన్నారు.

### ప్రేమ సమాజానికి నిత్యావసర వస్తువులు పంపిణీ చేసిన

# గంటా యువసేన



**కశింకోట, నవంబర్ 30 (మనసులో మాట)..** మాజీ మంత్రి భీమిలి శాసన సభ్యులు గంటా శ్రీనివాసరావు జన్మదిన వారోత్సవాలలో భాగంగా గంటా యువసేన ఆధ్వర్యంలో అరవ రోజు ప్రేమ సమాజానికిమూడు నెలలకు సరిపడే నిత్యవసర సరుకులుపంపిణీ చేసే కార్యక్రమనికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫోస్ట్రక్చర్ / డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మాజీ శాసనసభ్యులు అనకాపల్లి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ పీలా గోవింద సత్యనారాయణ. రాష్ట్ర డి సి ఎం ఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ లు విచ్చేసారు. మూడు నెలలకు సరిపడే బియ్యము, పప్పులు పంచదార, గోధుమపిండి, ఆయిలు మొదలగు ముడునెలలకు సరిపడే సరుకులు , పిల్లలకు బిస్కెట్లు, చాక్లెట్లు, పాలు, దుప్పట్లు పంపిణీ చేయడం జరిగినది. గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ గంటా పుట్టిన రోజు వేడుకలను అనకాపల్లి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పండుగల జరుపుకుంటారు అని అలాగే ఆయనతో ఉన్న సాహిత్యాన్ని సంబంధాలను తెలియపరచాలి అన్నారు . రాజకీయరంగ%శీ%లో గంటా శ్రీనివాసరావు ఒక మెగాస్టార్ అని ఆయన ఓటమిరుగుడు నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి. కసింకోట మండల టిడిపి అధ్యక్షులు గొంతిన శ్రీనివాసరావు, జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఉగ్గిని రమణమూర్తి, పిఎసిఎస్ చైర్మన్ లు సిద్దిరెడ్డి శ్రీనివాసరావు, మజి కుమార్ మాజీ ఎంపీపీ పెంటకోట రాము, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాయల మురళి, ఎన్టీఆర్ హాస్పిటల్ డైరెక్టర్ ఉలింగల రమేష్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్ నైనాంశెట్టి రమణారావు, మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు సోమేశ్వరరావు, జనసేన నాయకులు కలగట్ల సింహాద్రి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక



## ఇళ్ల స్థలాలకు 2,335 మంది దరఖాస్తు

కోటవురట్ల(మనసులో మాట) నవంబర్30:ఇళ్ల స్థలాలకు దరఖాస్తు చేసుకునే గడువు ఆదివారంతో పూర్తయినట్లు ఎంపీడీవో చంద్రశేఖర్ ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలో 25 పంచాయతీల్లో ఇళ్ల స్థలాలు,పక్కా గృహాలు మంజూరుకు మొత్తం 2,335 మంది దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. సాయంత్రం ఐదు గంటల వరకు దరఖాస్తులు అన్ని సచివాలయాల్లోనూ స్వీకరించినట్లు పేర్కొన్నారు. వీరిలో ఎస్సీలు 253 మంది, ఎస్టీలు 39 మంది, దివ్యాంగులు 13 మంది ఉన్నట్లు తెలిపారు. వీరిలో 2,329 మందికి ఈ కేవైసీ పూర్తికాగా, 2333 మందికి ఆధార్ కార్డులు పరిశీలన పూర్తయిందన్నారు. ప్రభుత్వానికి నివేదిక పంపించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ వరప్రసాద్ పాల్గొన్నారు.

## మునగపాక మండల యాదవ సంఘం అధ్యక్షులుగా మొల్లి సంతోష్



**మునగపాక, నవంబర్ 30, మనసులో మాట..** మండలం యాదవ్ సంఘం అధ్యక్షులుగా మొల్లి సంతోష్ రెండవసారి ఏకగ్రహంగా ఎన్నికయ్యారు. జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు బర్ని కానా బాబురావు, జిల్లా ప్రధాన కార్యదర్శి సబ్బి శ్రీనివాసరావు , ఎలమంచిలి నియోజకవర్గ అధ్యక్షులు ధూళి రంగనాయకులు ఏపీ స్టేట్ యాదవ కార్పొరేషన్ డైరెక్టర్, జిల్లా యాదవ సంఘం నాయకులు జడ్పిటిసి ధూళి నాగరాజు , జిల్లా యాదవ సంఘం నాయకులు వియ్యపు సింహాచలం . మొల్లి అప్పలరాజు, ఎలమంచిలి నియోజకవర్గ సెక్రెటరీ ఎలమంచిలి గోవిందా, ఎలమంచిలి నియోజకవర్గం ఉపాధ్యక్షులు, మరియు మునగపాక యాదవ సంఘం కుటుంబ సభ్యులకు సంతోష్ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.

## పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత

### నాగులపల్లి సర్పంచ్ జామి చిన్నమ్మలు



**మునగపాక, నవంబర్ 30, మనసులో మాట..** పరిసరాలు, పరిశుభ్రత అందరి సమిష్టి బాధ్యత అని నాగులాపల్లి సర్పంచ్ జామి చినమ్మలు అన్నారు. ఆదివారం గ్రామంలో డ్రైనేజీల శుభ్రత, మరమ్మతుల పనులను దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతోనే పరిశుభ్రత సాధ్యమౌతుందని అన్నారు. గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాలలో ఏమైనా లోపాలుంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. పంచాయతీ, సచివాలయ సిబ్బంది కూడా ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని అన్నారు.

### నేడే యలమంచిలి నియోజకవర్గంలో

## కాంగ్రెస్ కీలక సమావేశం

**అచ్యుతాపురం, నవంబర్ 30, మనసులో మాట:** యలమంచిలి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కీలక సమావేశంలో భాగంగా, ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ సంయుక్త కార్యదర్శి (కోఆర్డినేటర్) సుశాంత్ మిశ్రా నేడు పాల్గొననున్నారు.ఉదయం 9:30 గంటలకు అచ్యుతాపురం మండలం, మార్టూరు రోడ్డులోని హ్యాపీ ఫంక్షన్ హాల్‌లో ఈ సమావేశం జిల్లా నాయకుల ఆధ్వర్యంలో జరుగుతుంది. రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు మేడ సురేష్, నక్కా సత్యనారాయణ, మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోడ వెంకట్, జిల్లా అధ్యక్షులు మీసాల సుబ్బన్న తదితరులు హాజరుకానున్నారు. సమావేశాన్ని విజయవంతం చేసేందుకు నియోజకవర్గ కాంగ్రెస్ కమిటీ సభ్యులు, టౌన్ ప్రెసిడెంట్, మండల అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా హాజరు కావాలని పార్టీ నేతలు పిలుపునిచ్చారు.

# గురజాడకు పలుసంస్థలు ఘనంగా నివాళి



**విజయనగరం: (మనసులోమాట) అక్టోబర్ 30:** గురజాడవర్ధంతి సందర్భంగా పట్టణంలోని గురజాడ స్వగృహంనుండి గురజాడసాహితీ సమాఖ్య ఆధ్వర్యంలో గురజాడ వాడిన వస్తువులతో సమాఖ్య గౌరవాధ్యక్షుడు డా.ఎం. వెంకటేశ్వరరావు తోపాటు కవులు రచయితలు, కళాకారులు, సాహితీ వేత్తలు గురజాడరోడ్ వద్దగల గురజాడ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.విద్యార్థులు దేశమంటే మట్టికాదోయ్ గేయం ఆలపించారు.అనంతరం స్థానిక డా.పివిజిరాజు స్మారక క్షత్రియకళ్యాణ మండపంలో సమాఖ్య ఆధ్వర్యంలో గురజాడ సాంస్కృతిక చ్కెతన్యోతసవం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగావిచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రహైకోర్ట్ న్యాయమూర్తి జస్టిస్.సిహెచ్.మానవేంద్ర రాయ్ చేతులమీదుగా ప్రముఖ రచయిత, కవి,పద్మశ్రీ, మహామహో పాధ్యాయ కొలకలూరి ఇనాక్‌ను శాలువాతో సన్మానించి సంస్థ తరపున సాహితీ గండపెండేరం బిరుదు ప్రదానంచేసినగదు అందజేసారు. న్యాయమూర్తి జస్టిస్ మానవేంద్ర రాయ్ మాట్లాడుతూ ఎందరో మేధస్సుగల వ్యక్తులు, ఎందరో కళలుగలవ్యక్తులు గల విజయనగరంలో గురజాడ ధృవతారగా నిలిచారని ఇటువంటి విజయనగరంలోజరిగిన కార్యక్రమంలో గురజాడసాహితీసమాఖ్య చేపట్టిన కార్యక్రమాలను అభినందించారు. తనకు జిల్లాతోగల అనుబంధంతెలిపారు.ఎస్ పి.ఆర్ .దామోదర్ గురజాడ సమాజానికిచేసిన సేవలుతెలిపారు. గురజాడవారసులను అతిథులు సన్మానించారు. సంస్థగురజాడ గురించి నిర్వహించిన పలు పోటీలవిజేతలను ఉచితరీతిని సత్కరించి బహుమతులు,జ్ఞాపికలు అందజేసారు. పురస్కారగ్రహీత ఇనాక్ తనకు గురజాడ విశిష్ట పురస్కారం అందజేసినందుకు కృతజ్ఞతాభివందనాలు తెలిపారు.సమాఖ్య అధ్యక్షుడు ఎం.వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈకార్యకరమంలో సాహితీవేత్త, కోశాధికారి. డా.ఏ.గోపాలరావు, పురస్కారప్రదాత శ్రీసాయిఫౌండేషన్ తరపున కోలగట్ల తమ్మన్నశెట్టి, మేకాఅనంతలక్ష్మి ,ప్రధానకార్యదర్శి కె.ప్రకాష్,సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. సభకుముందు వరలక్ష్మి త్యాగరాజ సంగీత, నృత్యకళానికేతన్ విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. ఇదిలావుండగా.... పట్టణంలోని సాహితీస్రవంతి - జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గురజాడ గౌరవ యాత్ర వైభవంగా నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని పట్టణంలోని పలు సాహితీస్రవంతులు పాల్గొన్నాయి. ముందుగా ఎంఆర్ కళాశాల దరి గురజాడ విగ్రహానికి సాహితీస్రవంతి రాష్ట్ర గౌరవాధ్యక్షుడు తెలకపల్లి రవి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం సామాజిక వేత్త పి.ఏ.దేవి, సాహితీస్రవంతి కన్వీనర్ చీకటిదివాకర్, చంద్రిక, బిజెపినాయకుడు భవిరెడ్డి శివప్రసాద రెడ్డి, లోక్ సత్తాపార్టి నాయకుడు ,జిల్లాపౌరవేదిక అధ్యక్షుడు భీశెట్టిబాబ్జీ ,ఆంధ్రప్రదేశ్‌గాంధిస్మారక నిధి అధ్యక్షుడు రొంగలిపోతన్న, రచయితలు, కవులు, గురజాడ పబ్లిక్ పాఠశాలలవిద్యార్థులు పాల్గొని గురజాడకు నివాళులర్పించారు.తదుపరి గురజాడ విగ్రహంనుండి సంగీతకళాశాలమీదుగా బాలాజీకూడలి, ఆర్టిసి కాంప్లెక్ మీదుగా జిల్లాపరిషత్ వేదిక వరకు గురజాడదేశభక్తి గేయాలాపనలతో గౌరవ యాత్రజరిగింది.





# 'టాలెంట్ టెస్ట్' లతో ఉద్యోగార్థులకు మేలు

### ఈఆర్‌సీఎస్ఏసీ సభ్యులు కాండ్రేగుల వెంకటరమణ



**అనకాపల్లి, నవంబర్ 30 (మనసులో మాట):** పోటీ పరీక్షలకు ముందు టాలెంట్ టెస్ట్ లు రిహార్సల్స్ వంటివని ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులారిటీ కమిషన్ రాష్ట్ర సలహా కమిటీ (ఈఆర్‌సీఎస్ఏసీ) సభ్యులు కాండ్రేగుల వెంకటరమణ పేర్కొన్నారు. అనకాపల్లి శ్రీ గౌరీ గ్రంథాలయంలో రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు (ఆర్ఆర్‌బీ) ఏఎల్‌పీ (అసిస్టెంట్ లోకొ పైలెట్) పోస్టులకు శ్రీధర్స్ సీసీఇ (కాలేజ్ ఫర్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్) ఆధ్వర్యంలో ఆదివారం టాలెంట్ టెస్ట్‌కు హాజరైన అభ్యర్థులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఉద్యోగ సాధనలో అభ్యర్థుల ఆత్మవిశ్వాసాన్ని పెంచడానికి, పరీక్షల భయాన్ని పోగొట్టడానికి టాలెంట్ టెస్ట్ దోహదపడుతుందని, తద్వారా సమయపాలన, ఒత్తిడిలో నిర్ణయం తీసుకునే సామర్థ్యాన్ని అభ్యర్థులు అంచనా వేయవచ్చన్నారు. ఈ టాటెంట్ టెస్ట్‌లో అర్హత సాధించిన అభ్యర్థులకు తదుపరి దశలో శ్రీధర్స్ సీసీఇ ఉచితంగా శిక్షణ, స్టడీ మెటీరియల్, స్టడీ హాలు, లాబ్ సౌకర్యాలను కల్పింస్తుందన్నారు. టాలెంట్ టెస్ట్ పరీక్షా ఫలితాలు డిసెంబర్ 2 న విడుదల అవుతాయన్నారు. ఉత్తమ ప్రతిభను ఎంపిక చేయడం లక్ష్యంగా పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థుల కోసం శ్రీధర్స్ సీసీఇ ఉచితంగా టాలెంట్ టెస్ట్‌లు నిర్వహించడం అభినందనీయమని కాండ్రేగుల వెంకటరమణ అన్నారు. కాగా టాలెంట్ టెస్ట్ కి నర్సీపట్నం, యలమంచిలి, అచ్యుతాపురం, చోడవరం, అనకాపల్లి, జిల్లా నలుమూలల నుంచి అభ్యర్థులు హజరయ్యారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్స్ సీసీఇ సమన్వయకర్త కింగవ మనోజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిహెచ్ఈఎల్ శ్రీకృష్ణదేవరాయ వెల్ఫేర్ అసోసియేషన్ పిక్నిక్



**గాజువాక (మనసులోమాట) నవంబర్ 30..** గాజువాక BHEL కాపు ఉద్యోగుల సంఘం శ్రీకృష్ణ దేవరాయ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అనకాపల్లి జిల్లా తంతడి బీచ్ దగ్గర జరిగిన వనసమారాధన కార్యక్రమం ఘణంగా జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న బిజేపి రాష్ట్ర మీడియా పేనలిస్ట్ గాజువాక ఇంచార్జ్ డాక్టర్ కరణంరెడ్డి నరసింగరావు పాల్గొన్నారు . ఈ సందర్భంగా కేఎన్ఆర్ మాట్లాడుతూ గత ముప్పై ఆరు సంవత్సరాలుగా శ్రీ కృష్ణ దేవరాయ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బిహెచ్ఈఎల్ ఉద్యోగులు సంవత్సరానికి ఒక రోజు కుటుంబ సభ్యులతో కలిసి పిక్నిక్ లో పాల్గొనడం అభినందనీయమని అన్నారు. అనంతరం అందరూ కలిసి భోజనం చేసారు. కార్యక్రమంలో బిహెచ్ఈఎల్ గుర్తింపు యూనియన్ అధ్యక్షుడు బొండా బాబూరావు ,బిజేపి జిల్లా నాయకులు కానూరు అప్పలరాజు , 69వ వార్డు అధ్యక్షులు అనకాపల్లి శ్రీను ,69వ వార్డు వైసీపీ నాయకులు బోగాది సన్యాసిరావు,బిజేపి 66వ వార్డు అధ్యక్షురాలు భారతి ,మరియు కాపు సంఘం అధ్యక్షులు దేముడు,ప్రధాన కార్యదర్శి కోన శ్రీనివాసరావు ,ఉపాధ్యక్షుడు ఆనందరావు,మాజీ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు,కేఎల్ నర్సింగరావు, శంకర్,కొండలరావు , సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా డిప్యూటీ డైరెక్టర్ డిడి పరిమళ ఆకస్మిక తనిఖీ

### రాత్రి విద్యార్థులను బస అక్కడే పడక - విద్యార్థులతో రాత్రి ముచ్చటించారు





**హుకుంపేట నవంబర్ 30 (మనసులు మాట)..** మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఇంగ్లీష్ మీడియం బాలికల పాఠశాల%-%01 ను జిల్లా డిప్యూటీ డైరెక్టర్ (డిడి) పరిమళ శనివారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న వసతి, భోజనం, విద్యా ప్రమాణాలు, పరిశుభ్రత తదితర అంశాలను ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సాయంత్రం భోజనం (డిన్నర్) తయారీ విధానం, స్టడీ అవర్ నిర్వహణ, క్లీనింగ్, రికార్డులు, స్టాక్ రూమ్, నైట్ ఆల్ టీ విధులు తదితరాలను పరిశీలించారు. అనంతరం పదో తరగతి విద్యార్థులతో ముచ్చటించి వారి చదువుపై ప్రత్యేకంగా పర్యవేక్షణ చేశారు. విద్యార్థుల ఉత్సాహాన్ని చూసి సంతృప్తి వ్యక్తం చేస్తూ, అదే ఉత్సాహాన్ని పరీక్షల వరకు కొనసాగించాలని సూచించారు. అక్కడే విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా డిడి పరిమళ మాట్లాడుతూ గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఆరోగ్యకరమైన భోజనం అందించడమే ప్రభుత్వ లక్ష్యం. మెనూ ప్రకారం భోజనం తప్పనిసరిగా సక్రమంగా అమలవ్వాలి. విద్యార్థులకు వేడి నీరు అందుబాటులో ఉంచాలి. పరిశుభ్రమైన, పోషక విలువలున్న ఆహారం మాత్రమే అందించాలి. పదో తరగతి విద్యార్థులు ఈ సమయాన్ని సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించాలి అన్నారు. ఉదయం విద్యార్థులు చేసే వ్యాయామాలను కూడా ఆమె స్వయంగా పరిశీలించి, టిఫిన్ నాణ్యతను పరీక్షించారు. వర్కర్లు విధులు మరింత బాధ్యతగా నిర్వహించాలని సూచించారు. మెనూ సక్రమంగా అమలవుతున్నందుకు వార్డెన్‌ను అభినందించారు. డిడి ఆకస్మిక తనిఖీతో పాఠశాల సిబ్బంది అప్రమత్తమయ్యారు. డిడి పరిమళ చూపిన శ్రద్ధకు విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మీనకుమారి వార్డెన్ జ్యోతి కుమారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## గృహా యజమానులు కు ప్రాపర్టీ కార్డులు

**ఎస్. రాయవరం, నవంబర్ 30,(మనసులో మాట ):** స్వామిత్వ గ్రామపంచాయతీలలో ఇంటి కొలతలు ను శాస్త్రీయ పద్ధతులలో కొలతలు కొలసి గృహా యజమానులు కు ప్రాపర్టీ కార్డులు అంద చేస్తారని డిప్యూటీ ఎంపిడిఓ బంగారు సత్యనారాయణ అన్నారు. ఆదివారం మండలంలో భీమవరం, పెద్దగుమ్మూలూరు, కోరుప్రోలు గ్రామపంచాయతీ లలో జరుగుతున్న స్వామిత్వ సర్వేను ఆయన పరిశీలించారు. జిల్లా కలెక్టర్, జిల్లాపంచాయితీ అధికారుల ఆదేశాలు మేరకు ఆస్తికార్డులును రూపొదించి గృహాయజమానులుకు అంద చేస్తారన్నారు. ఈ కార్యక్రమం లోపంచాయితీ కార్యదర్శిలు నాగమణి, నాగప్రభు, గ్రామ సర్వేయర్లు శ్రీనివాసరావు, మౌనిక, సూజిన్ తదితరులు పాల్గొన్నారు.

## గురజాడ జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించాలి : భీశెట్టి




**విజయనగరం (మనసులోమాట) అక్టోబర్ 30:** తెలుగుభాష వికాసానికి, వాడుక భాష ప్రాచుర్యానికి ఎనలేని కృషి చేసిన మహాకవి గురజాడ అప్పారావు జయంతిని రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పండుగగా నిర్వహించాలని,వర్ధంతిని కూడా అదే స్థాయిలో నిర్వహించాలని జిల్లా పౌర వేదిక అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి కోరారు ఆదివారం గురజాడ అప్పారావు 110 వ వర్ధంతి సందర్భంగా గురజాడ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భీశెట్టి మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న పరిణామాలను అంచనా వేసిన గురజాడ తాను రాసిన కన్యాశుల్కం నాటకం ద్వారా ప్రశ్నించారని సామాజిక మార్పుకోసం గురజాడ పడిన తపన సృష్టించిన సాహితీ సుమాలు తెలుగు సాహిత్యంలో అగ్రస్థానంలో ఉంటాయని అటువంటి మహోన్నత వ్యక్తి ని రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం తో గురజాడ సాహిత్య అభిమానులు తీవ్ర ఆవేదన చెందుతున్నారని గురజాడ ఇంటిని ఆధునీకరించాలని గురజాడ పేరుతో ఓపెన్ ఆడిటోరియం నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రపంచంలో ఏ దేశం ప్రజలైనా సగర్వంగా తమ దేశం కోసం అలపించ గలిగే దేశభక్తి గేయాన్ని రాసిన మహోన్నత వ్యక్తి ఒక్క గురజాడ మాత్రమేనని అధికారంలో ఎవరున్నా గురజాడకి అన్యాయం జరుగుతూనే ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక శ్రద్ధ వహించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో పౌర వేదిక బృందం తో పాటుగా రెడ్ క్రాస్ అధ్యక్షుడు కె.ఆర్.డి.ప్రసాద్,డాక్టర్ వి.ఎస్.ప్రసాద్,ప్రముఖ న్యాయవాది నాలు గేస్సుల రాజు,హొటల్ మయూరి అధినేత బాబూరావు,పెద్దింటి అప్పారావు,తదితరులు పాల్గొన్నారు

## చీడికాడ గ్రామ వైసిపి కన్వీనర్ గా పరువాడ మహేష్



**చీడికాడ, నవంబర్ 30, (మనసులో మాట)** చీడికాడ గ్రామ వైసీపీ కన్వీనర్ గా పరువాడ మహేష్ ఎన్నికయ్యారు మండల కేంద్రమైన చీడికాడలో గ్రామ కమిటీ ఎన్నికలు జరిగాయి గ్రామానికీ చెందిన పరువాడ మహేష్ ను రెండోసారి వైసిపి గ్రామ కమిటీ కన్వీనర్ గా వైసిపి నాయకులు కార్యకర్తలు ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు అలాగే గ్రామానికి చెందిన కొంతమంది వైసీపీ నాయకులను వివిధ అనుబంధ సంఘాల కన్వీనర్లుగా నియమించారు ఈ ఎన్నికలు మండల వైసీపీ కన్వీనర్ గొల్లవిల్లి రాజుబాబు ఆధ్వర్యంలో జరిగాయి ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ వైసిపి నాయకులు కార్యకర్తలు కలుపుకొని రాబోయే సర్పంచు ఎంపీటీసీ ఎన్నికల్లో చీడికాడలో గెలుపే ద్యేయంగా పని చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో పాల సంఘం అధ్యక్షులు పరువాడ అప్పారావు వైసిపి నాయకులు తరకాన శివ పరవాడ రామారావు ప్రసాద్ జై బూడి యువసేన యూత్ పాల్గొన్నారు.

## హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

### - సిపిఎం




**అచ్చుతాపురం నవంబర్ 30 మనసులో మాట:** నెల్లూరు పట్టణంలో డ్రగ్స్ గంజాయి వంటి మత్తు పదార్థాలను నివారించాలని యువతను చైతన్య పరుస్తున్న కళాకారుడు సిపిఎం కార్యకర్త కే పెంచలయ్యను గంజాయి బ్యాచ్ అతి దారుణంగా కత్తులతో దాడి చేసి హత్య చేశారు ఇటువంటి హత్యలను ప్రజానీకం అందరూ ఖండించాలని పూడిమడక గ్రామంలో నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం అచ్చుతాపురం కన్వీనర్ ఆర్. రాము, పూడిమడక శాఖ కార్యదర్శి చాపల .తాతయ్య మాట్లాడుతూ యువత మత్తు పదార్థాల జోలికి వెళ్లకుండా ఉండాలని పోలీస్ యంత్రాంగం తో కలిసి చైతన్య పరుస్తున్న పెంచలయ్య పై అతి దారుణంగా కత్తులతో తన పిల్లల ముందే నరికి చంపడం అత్యంత దుర్మార్గం ఇటువంటి వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకొని విచ్చలవిడిగా చలామనవుతున్న డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలను నివారించి యువతను ,ప్రజలను కాపాడాలని కోరారు ఈ కార్యక్రమంలో చౌడుపల్లి ఎల్లయిడు, అంగ రవి తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక



## తోటాడలో వేడుకగా గీతా జయంతి వేడుకలు

### గీతా శ్లోకాల పఠనంతో మార్మోగిన ఓంకార పీఠ ప్రాంగణం

**మునగపాక, నవంబర్ 30, మనసులో మాట..** మండలంలోని తోటాడ గ్రామంలో శ్రీ ఆదినారాయణస్వామి రాజయోగాశ్రమం ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం గీతా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పరిసర గ్రామాలకు చెందిన చిన్నారులు ముక్తకంఠంతో శ్లోకాలను పఠించారు. 2023 సెప్టెంబర్ మాసంలో ప్రారంభమైన శ్రీమద్భగవద్గీత శ్లోకముల ఉచిత శిక్షణ కార్యక్రమం 26 నెలలుగా దిగ్విజయంగా కొనసాగుతూ వస్తోంది. ఈ నేపథ్యంలో గీతా జయంతిని ఓంకార పీఠ ప్రాంగణంలో మేనేజింగ్ ట్రస్టీ సూరిశెట్టి సుషుమ్న కుమార్ పర్యవేక్షణలో జరిపించి పిల్లలకు గీతా జయంతి విశిష్టతను తెలియజేసారు. పవిత్రమైన గీతా జయంతి రోజున శ్రీకృష్ణుడిని ప్రత్యేకించి ఆరాధిస్తారని, అలాగే భగవద్గీత పారాయణం చేయడం వల్ల సకల శుభాలు జరుగుతాయని, జ్ఞానం, ఓర్పు, నేర్పుతో పాటు అనేక సమస్యలకు పరిష్కారం లభిస్తాయని నమ్మకం అని చెప్పారు. తోటాడ, గవర్ల అనకాపల్లి, సిరసపల్లి, నారాయుడుపాలెం గ్రామాలకు చెందిన విద్యార్థులు, ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

## రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ఆధ్వర్యంలో సత్తా చాటుదాం

### మునగపాక గ్రామ శాఖ టిడిపి అధ్యక్షుడు దాడి శివ



**మునగపాక, నవంబర్ 30, మనసులో మాట..** మునగపాక టిడిపి కార్యాలయంలో ఆదివారం సాయంత్రం ఏడు గంటలకు పార్టీ కార్యాలయం ఆవరణలో తెలుగుదేశం పార్టీ దాడి శివ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఈ సమావేశంలో దాడి శివ మాట్లాడుతూ గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తుంది. దీనిలో భాగంగా ప్రతి గ్రామం అభివృద్ధి జరిగే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. ఇది ఓర్వలేని వైఎస్ఆర్సిపి నాయకులురాబోయే రోజుల్లో ఉనికిని కోల్పోయే పరిస్థితిని గమనించి వారు వాళ్ళ ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారు. ఇది ప్రజల గమనిస్తున్నారు రాబోయే 15 సంవత్సరాలు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండి రాష్ట్రాన్ని అభివృద్ధి చెందే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా రాష్ట్రానికి కంపెనీలు పెట్టుబడులు పెడుతూ నిరుద్యోగ యువతలకు ఉద్యోగ కల్పన చేస్తూ నిరుద్యోగ సమస్య లేకుండా చేయడానికి కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటు దని చెప్పారు. కనుక కార్యకర్తలు అందరూ ఐక్యంగా పనిచేసే రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్లలో పార్టీని ఇంకా ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ డొక్కా నాగభూషణం, మార్కెట్ డైరెక్టర్ సూరిశెట్టి అప్పలనాయుడు, పిఏసిఎస్ అధ్యక్షులు విల్లూరి నర్సింగరావు, పార్టీ ఉపాధ్యక్షులు టెక్కలి పరశురాం, కార్యదర్శి ఎన్టీఆర్ వీరాభిమాని ఆడారి కన్నబాబు, దాడి భీమ నాయుడు, లీలా లక్ష్మణరావు, సూరిశెట్టి నాగ దుర్గ నాయుడు, సూరిశెట్టి శ్యాము, పెంటకోట వెంకటరావు, దాడి మహాలక్ష్మి నాయుడు, ఆడారి పరశురాం తదితరులు పాల్గొన్నారు పెన్నాడ నర్సింగ్ రావు పాల్గొన్నారు.

## 8మంది జూదరులు అరెస్టు



**చోడవరం, నవంబర్ 30(మనసులో మాట):** మండలంలోని అడ్డూరు మజ్జిగ గౌరమ్మ ఆలయ పరిసరాల్లో భారీ స్థాయిలో జూదం ఆడుతున్న వారిపై ఆదివారం సాయంత్రం చోడవరం పోలీసులు దాడి చేసి రెడ్ హేండెడ్ గా పట్టుకున్నారు. చట్ట విరుద్ధంగా పేకాట ఆడుతున్న ఎనిమిది మందిని అదుపులోకి తీసుకుని వారి నుంచి అత్యధిక మొత్తం 63వేల 80 రూపాయల నగదుతో పాటుగా పేకాటకు వినియోగించి 104 పేకలను సైతం స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి నట్టు చోడవరం ఎస్ఐ జోగారావు తెలిపారు. నిందితులను అరెస్టు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ చెప్పారు.

### బాల్య వివాహాల నిర్మూలన కోసం వాసవ్య మహిళా మండలి చేస్తున్న

## కృషి అభినందనీయం - ప్రాజెక్ట్ డైరెక్టర్ సునీత




**చింతపల్లి. నవంబర్.30 (మనసులో మాట)..** బాల్య వివాహాల నిర్మూలన కోసం వాసవ్య మహిళా మండలి చేస్తున్న కృషి అభినందనీయమని స్థానిక ఏ టి డబ్ల్యూ ఓ బలిరెడ్డి జయనాగలక్ష్మి అన్నారు. వాసవ్య మహిళా మండలి ప్రాజెక్టు డైరెక్టర్ సునీత ఆధ్వర్యంలో బాల్యవవాహాలను నిర్మూలిద్దాం ... బాల్యాన్ని రక్షిద్దాం అనే నినాదంతో బాల్య వివాహాలు నిర్మూలించే దిశగా చేపట్టిన 100 రోజుల కార్యక్రమాన్ని పురస్కరించుకొని గురువారం మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, అదే క్రమంలో వంగసార ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల, కొత్తపాలెం, కృష్ణాపురం గ్రామాలలో విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్థులకు బాల్యవివాహాల వలన కలిగే అనర్థాలు, చట్టపరమైన అంశాలు, బాలికల భవిష్యత్తుపై వాటి ప్రభావం వంటి విషయాలపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో బాల్యవివాహ వ్యతిరేక ప్రతిజ్ఞలి చేయించి అవగాహన ర్యాలీలు, కొవ్వొత్తి ప్రదర్శనలు నిర్వహించారు. పాఠశాలల్లో విద్యార్థులకు నోట్‌బుక్స్ మరియు రైటింగ్ ప్యాడ్స్ ను వాసవ్య మహిళా మండలి తరఫున అందజేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రధానాచార్యులు గోవింద, వంగసార పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రసాద రావు, వరలక్ష్మి, ఆయా పాఠశాలల సహోద్యోగులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, అధిక సంఖ్యలో వాసవ్య మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు.

## చండియాగం రెండవ రోజు..

### సామూహిక రుద్రాభిషేకాలు, దంపతులతో చండీయాగం ప్రారంభం - కన్నుల పండుగగా కోలాటాలు..



**అనకాపల్లి రూరల్ నవంబర్ 30 మనసులో మాట...** శ్రీ శివ పంచాయతన సహిత శత చండి యాగ మహోత్సవం మొదటిరోజు విశ్వక్సేన పూజతో ప్రారంభమై, హోమగుండాలను పూజించిన అనంతరం పట్టణంలో తొలిసారిగా సాయంత్రం శారదా నది వద్ద గంగాహారతితో పూర్తి చేశారు. రెండవ రోజు సామూహిక రుద్రాభిషేకాలతో ప్రారంభమైంది. రాష్ట్ర అర్చక ఎగ్జామినర్ రెజేటీ శ్రీ రామా చార్యుల స్వీయ పర్యవేక్షణలో అనకాపల్లి గాంధీనగరం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రధానార్చకులు రెజేటీ చక్రవర్తి సోదరుల ఆధ్వర్యంలో ఉదయం 6 గంటల నుండి గాంధీ నగర పురవీధులలో వేద పండితుల మంత్రోచ్చాటన మారుమ్రోగింది. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమం లో రెజేటీ కన్నబాబు, చక్రవర్తి, మారుతి లు రుద్రాభిషేకం అనంతరం దంపతులతో చండీ యాగాన్ని ప్రారంభించారు . సుమారు 15 హోమగుండాలలో ఒక్కొక్క హోమగుండం దగ్గర ముగ్గురు దంపతులతో యాగ కార్యక్రమం మొదలుపెట్టారు. అనంతరం సాయంత్రం మహిళలతో సామూహిక కుంకుమ పూజలు, జరిపారు. ముఖ్యంగా మహిళల కోలాటాలు భక్తులను ఆహ్లాదపరిచాయి. ఈ చండీ యాగాన్ని చూసి తరించడానికి భక్తులు తరలివచ్చారు. యాగ ప్రాంగణమంతా భక్తి భక్తి పార్వశ్యంలో మునిగిపోయింది. ఈ కార్యక్రమంలో వేద పండితులు పట్టణ పెద్దలు, చక్రవర్తి భక్త బృందం పుర ప్రజలు పాల్గొన్నారు.

## కోకో పోటీలు ముగింపు బహుమతులు పంపిణీ



**పరవాడ నవంబర్ 30, (మనసులో మాట)..** అనకాపల్లి జిల్లా పరవాడ మండలం 79 వ వార్డు పరిధి లంకలపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 69 వ ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ 2025-2026 ( అండర్-14 బాల బాలికలు)రాష్ట్ర స్థాయి ఖో-ఖోచాంపియన్ షిప్ ముగింపు పోటీలు కార్యక్రమం జిల్లా విద్యా శాఖ అధికారి అప్పారావు నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర ,79 వార్డ్ కార్పొరేటర్ లు రౌతు శ్రీనివాస రావు, బొండా జగన్, ముత్యాల నాయుడు, టీమ్ లు ను పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించారు. రాష్ట్ర నలుమూలలు నుండి 26 టీంలు మరియు 26 మంది కోచలు, 30 మంది పి టి ఉపాధ్యాయులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రౌతు నాగేశ్వరరావు జిల్లా విద్యా శాఖ అధికారులు, గ్రామ ప్రజలు పాల్గున్నారు.

## ఎక్కడ చూసినా కేంద్రం నిధులతోనే అభివృద్ధికి శ్రీకారం

### ఇచ్చేది ఎవరు - ఖర్చు చేసేది ఎవరు -తన అంటే తందాన అనే సూక్తులు వద్దు - అందరూ సమన్వయం కావాలి



**గూడెం/సీలేరు నవంబర్ 30:(మనసు లో మాట)..** అల్లూరి సీతారామరాజు జిల్లా గిరిజన ప్రాంతంలో జరుగుతున్న ఏ అభివృద్ధి ఎక్కడ చూసినా ప్రధానమంత్రి ఆవాస్ యోజన. పీఎం ఇల్లు. గ్రామసడక్ యోజన. రహదారులు పీఎం జలజీవన్. ద్వారా వాటర్ సదుపాయం. ఉజ్వల పథకం ద్వారా ఎల్ పి జి గ్యాస్ కనెక్షన్లు. ఉచిత బియ్యం వంటి ఎన్నో పథకాలు కేంద్రం ప్రవేశపెట్టి రాష్ట్ర సమన్వయంతో అందిస్తుంటే మా మిత్ర బంధం ఎవ్వరు గొప్ప వారు చెప్పుకోవడం లో తగ్గేదే అంటున్నారు . ఇచ్చేది ఎవరు. ఖర్చు చేసేది ఎవరు లబ్ధిపొందేది ఎవరు. గతంలో ఎన్ టి రామారావు గారు రెండు రూపాయలకు. బియ్యం ఇస్తే దేవుడు అన్నారు. రాజశేఖరరెడ్డి అయిదు రూపాయలకు బియ్యం ఇస్తే ఆయన్ని దేవుడు అన్నారు. మరి ఇప్పుడు రెండురూపయలు . లేదు. 5 రూపాయలు లేదు . 5 సంవత్సరాల నుండి ఫ్రీ గా బియ్యం ఇస్తున్నందుకు. నరేంద్ర మోదీ గారిని కూడా అందరూ కూడా కృతజ్ఞత భావంతో హర్షించాలి కదా ఎందుకు ఇ రోజు సమదృష్టి ఐక్యత కలగడం లేదు. అని బీజేపీ నాయకులు వాపోయారు. అత్యధిక ఆర్థిక వనరులు కలిగిన రాష్ట్రం అయిన సరే గ్రామ స్థాయినుండి సర్పంచ్ నుండి రాష్ట్ర%శీ% వరకు కేంద్రం సహకారం తప్పనిసరి భారతీయ జనతా పార్టీ గ్రామస్థాయిలో బలంగా లేదని చాలా మంది గుసగుసలు ఆడవచ్చు కాని గ్రామస్థాయినుండి ప్రపంచ దేశాల వరకు నరేంద్ర మోదీ గారు. ద్రౌపది మురుము ఎవరు అనేది అందరికీ తెలుసు. ఎక్కడ వెళ్ళిన ఇ రోడ్డు ఎవరిచ్చారు అంటే నరేంద్ర మోదీ అని చెబుతున్నారు స్పష్టము అయిన నేమ్ బోర్డుకనిపిస్తున్నాయి . ఇల్లు ఏ పథకం నుండి వచ్చింది అని అడిగితే పీఎం ఆవాస యోజన. పి ఎం జె ఏ వై ద్రౌపది మురుము రాష్ట్రపతి కోట మీద వచ్చింది అని చెబుతున్నారు. ఇప్పటికి సర్పంచులకు 14.15. ఆర్థిక సంఘం నిధులతో గ్రామాల అభివృద్ధికి నిధులు వస్తున్న విషయం అందరికి తెలిసిందే. కూటమి పొత్తులో రాబోవు పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు పోటీచేసిన చోట గెలుపుకు ప్రజలు ఆశీర్వదిస్తే పంచాయతీ అభివృద్ధి సాధించగలుగుతారు అదృష్టం ప్రజల మద్దతు కలిసి ఒకవేల ఏకగ్రీవం చేస్తే. మన ప్రక్క రాష్ట్రం లో కేంద్రమంత్రి వర్యులు బండి సంజయ్ గారు ప్రకటన ఇచ్చిన విధంగా మనకు కూడా ఏకగ్రీవం అయిన పంచాయతీకి ఆర్థిక సంఘం నిధులతో పాటు పదిలక్షల నజరానా వచ్చే అవకాశం ఉంటుంది. ఇ విషయం పై పార్టీ నిర్ణయం తదుపరి స్పష్టమైన ఎన్నికల హామీ ఉంటుందని బీజేపీ సీనియర్ నాయకులు బొండ్ల చిరంజీవి తెలియజేశారు. ఏదైతే 2021.2022 లో పోటీచేసామో అందులోంచి బీజేపీ కార్యకర్త వున్న స్థానాలు . పొత్తులో బాగంగా ఖచ్చితంగా పోటీచేస్తాం . అప్పుడు ఎలావున్నామో ఇప్పుడు అలాగే ఉన్నాం . వైసీపీతో తలపడి పోటీ చేశాం నిలబడ్డాం. బెదిరింపులు. దాడులు ఎదుర్కొన్నా%శీ% . అప్పుడు ఇప్పుడు ఒకేలా ఉన్నాం. ఓటమికి కుంగిపోలేదు. గెలుపుకు పొంగిపోలేదు కర్తవ్యానికి పొత్తు విలువలకు లైన్ క్రాస్ చెయ్యకుండా కట్టుబడి ఉన్నాం. అధికారం ఉంటే ఒకలాగా. అధికారం లేకపోతే ఒకలాగా మేము ఉండబోము మా పార్టీ లోబడి కట్టుబడి పనిచేసే నాయకత్వం మాలో ఉంటుందని బీజేపీ నాయకులు చెప్పుకొచ్చారు.

## అక్రమంగా కోడిపందాలు నిర్వహిస్తున్న వారిని అరెస్టు చేసిన కశింకోట పోలీసులు



**కశింకోట, నవంబర్ 30 మనసులో మాట...** పోలీస్ స్టేషన్ పరిధిలోని వై. తుని గ్రామ అవుట్‌స్కర్ట్స్ ప్రాంతంలో అక్రమంగా కోడి పందేలు నిర్వహిస్తున్నారని అందిన సమాచారం మేరకు పోలీస్ సిబ్బంది ఆదివారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 2 కోళ్లు, ముగ్గురు వ్యక్తులు, అలాగే రూ. 600 నగదును స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా కోడి పందేలు నిర్వహించిన వారిపై కేసు నమోదు చేసి, నిందితులను అరెస్ట్ చేయడం జరిగింది. ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో ఏ విధమైన అక్రమ కార్యకలాపాల సమాచారం ఉన్నా వెంటనే కాసింకోట పోలీస్ స్టేషన్ ఫోన్ నంబర్ 9440796088 కు సమాచారం ఇవ్వాలని కోరడమైనది. ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అన్నారు. ఇలాంటి చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.



## పోలీసులు వాహన తనిఖీలు

### వాహనదారులకు సీఐ సూచనలు

కొయ్యూరు నవంబర్ 30 (మనసులో మాట): అల్లూరి జిల్లా లోని కొయ్యూరు మండలంలో ఈరోజు సీఐ శ్రీనివాసరావు తమ సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు నిర్వహించారు. వాహనాలు నడిపే వారందరూ డ్రైవింగ్ లైసెన్స్, వాహన భీమా, హెల్మెట్ తప్పని సరిగా ధరించాలని సలహా ఇచ్చారు. ఏదైనా ప్రమాదం సంభవించింది వ్యక్తికి ఏదైనా ప్రమాదం జరిగితే ఆ వ్యక్తి మాత్రమే రోడ్డున పడటం కాదని, ఒక కుటుంబమే రోడ్డున పడిపోవటం అన్నారు. మీ పైనే ఆధారపడి ఉన్న కుటుంబం గురించి కూడా ఆలోచించి వాహనాలు నడిపే వారు తగు జాగ్రత్తలతో డ్రైవింగ్ చేయాలని సీఐ సూచించారు.

## స్టీల్ టీ ఎన్‌టియుసి లో చేరిన సిఐటియు కార్యకర్తలు



**గాజువాక (మనసులోమాట) నవంబర్ 30..** స్టీల్ టీ ఎన్ టి యు సి లో చేరిన ఎస్ వి అప్పలరాజు ,అమరపిన్ని భాస్కర రావు ,గుదే కృష్ణ ను సాదరంగా టి ఎన్ టి యు సి లో కి ఆహ్వానించి రాష్ట్ర టి ఎన్ టి యు సి ఉపాధ్యక్షులు విల్లా రామ్ మోహన్ కుమార్ స్టీల్ టి ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి నమ్మి సింహాద్రి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా విల్లా రామ్ మోహన్ కుమార్ మాటలు ఆడుతూ టి ఎన్ టి యు సి ని బలోపేతం చేయడానికి కృషి చేయాలి అని పిలుపు ఇవ్వడం జరిగింది రాష్ట్ర ప్రభుత్వం విశాఖ ఉక్కు చేసిన కృషిని కార్మికులకు తెలియజయాలి అని కోరారు అలాగే యూనియన్ ప్రధాన కార్యదర్శి నమ్మి సింహాద్రి మాటలు ఆడుతూ యూనియన్ కు కార్యకర్తలు పట్టుకొమ్మలు లాంటి వారి అని వారికి ఏ కష్టం వచ్చినా ఆదుకుంటాము అని అన్నారు అలాగే ఉక్కు కార్మికులకు ఏ కష్టం వచ్చినా ఎప్పుడు అందుబాటులో కార్యకర్తలు అందుబాటులోయ్ ఉండాలి అని అన్నారు ఈ కార్యక్రమం లో గాజువాక టి ఎన్ టి యు సి అధ్యక్షులు జి అంజిబాబు శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నాతవరంలో క్రీడా స్ఫూర్తి కోసం గ్రౌండ్ ప్రారంభించిన ఎస్ఐ తారకేశ్వరరావు




**నాతవరం నవంబర్30( మనసులో మాట)..** నాతవరంలో యువతను ప్రోత్సహించేందుకు ఎస్ఐ వై. తారకేశ్వరరావు ఆధ్వర్యంలో పోలీస్ మైత్రి క్రీడా మైదానం పేరుతో క్రీడా పోటీలను నిర్వహిస్తున్నారు. ఫారెస్ట్ గ్రౌండ్లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి మంచి స్పందన లభించిందన్నారు. ఆదివారం ప్రత్యేకంగా గ్రౌండ్ను ప్రారంభించి, వివిధ క్రీడా విభాగాల్లో పోటీలను నిర్వహించారు. క్రీడలు పట్ల యువతలో స్ఫూర్తి, క్రమశిక్షణ, ఐక్యత, ఆరోగ్యవంతమైన జీవన విధానం పెంపొందేందుకు దోహద పడతాయన్నారు. ఈ క్రీడల వల్ల విద్యార్థులకు పోటీ తత్వం పెరిగి క్రీడలను, చదువులోనూ, పోటీ పరీక్షల్లోను, రాణిస్తారని స్ఫూర్తిదాయకంగా ఉంటుందని ఎస్సై తార్కేశ్వరరావు చెప్పారు ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు.

## అలరించిన బాలల నృత్య ప్రదర్శన



**ఎస్. రాయవరం, నవంభర్ 30,(మనసులో మాట ):** మహాకవి గురజాడ వర్ధంతి సందర్భంగా ఎస్. రాయవరంలో ఏర్పాటు చేసిన బాల బాలికల నృత్య ప్రదర్శనలు పలువురును విశేషంగా ఆకర్షించాయి. బాలబాలికల సంప్రదాయ నృత్యంతో పాటు గరజాడ వేషదారణతో బాలురు ఆకట్టుకన్నారు. ఈ సందర్భంగా వక్తలు మహాకవి గురజాడ కళా సేవలను కొనయాడారు. అద్యాంతం బాలల ప్రదర్శన లు కనువిందుచేసాయి.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
కోస్తాంధ్ర
తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా
గుంటూరు | ప్రకాశం | నెల్లూరు
సోమవారం 1 డిసెంబర్ 2025



# మహిళల ఉచిత బస్సు విద్యార్థుల అవస్థలు




## సమయపాలన పాటించని ఆర్టీసీ బస్సులు

**ఎటపాక ( మనసులో మాట), నవంబర్ 30:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సును పెట్టినందుకు సంతోషంగా ఉన్నా కానీ విలీన మండలాల్లో ప్రయాణికులకు ఇబ్బందులు తప్పడం లేదు. నిత్యం మండల కేంద్రానికి వెళ్లాలన్న విద్యార్థులు స్కూల్ కి, కాలేజీలకి వెళ్లాలన్న సమయానికి బస్సులు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఏదోలా బస్సు వస్తుంది ఎలాగో అలావెళ్దాం అనుకుంటే ఆ బస్సులో కనీసం నిలబడడానికి కూడా కాళీ లేక కిటకిటలాడుతూ ఉంటుంది. ప్రమాదకరంగా ఉన్న కానీ డోర్లపై పక్కల వేలాడుకుంటూ సమయానికి వెళ్లకపోతే అటు పనులకు వెళ్లే వాళ్ళు కానీ, విద్యార్థులు కాలేజీలకి వెళ్లే వాళ్ళు గాని సమయం మించిపోతుందని వెళ్లక తప్పడం లేదు. కొందరు మాటల్లో అయితే ఈ ఉచిత బస్సు మహిళలకు ఏమోగానీ మాకు మాత్రం నరకంలా ఉందని అంటున్నారు. ఆర్టీసీ అధికారులు దయచేసి సమయపాలనతో బస్సులను పెంచాలని విద్యార్థులు కోరుకుంటున్నారు.

# మానలేమా.. మారలేమా



- కేంద్ర ప్రభుత్వం ప్లాస్టిక్ సంచులను నిషేధం జీఓ జారీ చేసినా అధికారులలు అలసత్వం కారణంగా అమలు కావడం లేదు
- ఎక్కడ పడితే అక్కడ ప్లాస్టిక్ వ్యర్థాలు





**ముమ్మిడివరం(మనసులో మాట) నవంబరు 30:** కోనసీమ జిల్లాలో పట్టణాలు, పల్లెలనే తేడా లేకుండా ప్లాస్టిక్, పాలిథిన్ వినియోగం అంతకంతకూ పెరిగిపోతుంది.కేంద్ర ప్రభుత్వం ప్లాస్టిక్ సంచులు నిషేధం అంటూ 4 ఏళ్ళ క్రితం జీ. వో జారీ చేసినా కూడా ఎక్కడా ఇది అమల్లోకి వచ్చిన దాఖలాలు కనిపించడం లేదు. ప్రభుత్వం జీ. వో ఇచ్చినా అధికారులు అలసత్వం కారణం గా ప్రజలకి ప్లాస్టిక్ కారణం గా జరిగే నష్టాలపై అవగాహన కల్పించడం లో విఫలం అయ్యేరని చెప్పడం లో ఏ మాత్రం అతిశయం లేదు కూరగాయల దుకాణాలు, హెూటళు ,, తోపుడు బండ్లు... ఇలా అందరూ విచ్చల విడిగా పాలిథిన్ సంచులు, ప్లాస్టిక్ వస్తువులు వినియోగిస్తున్నారు. నిత్యం ఒక్కో ఇంటి నుంచి సుమారు నాలుగు పాలిథిన్ సంచులు చెత్తకుప్పల్లో చేరతున్నాయంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. కుండీలు, ఖాళీ స్థలాలు, మురుగు కాలువలు, రహదారి డంపింగ్ యార్డ్ లలో ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకు పోతున్నాయి.ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలో అమలాపురం, రామచంద్రపురం, మండపేట మున్సిపాలిటీ లలో, మండలాలు, గ్రామాలు నిత్యం సుమారు 200 టన్నుల పైగా చెత్త ఉత్పత్తి అవుతుందని అంచనా. ఇందులో అధికశాతం ప్లాస్టిక్ వ్యర్థాలే ఉంటున్నాయి. ప్రధానంగా డంపింగ్ యార్డులకు శాశ్వతం గా స్థలాలు కేటాయించక పోవడం తో రహదారులు, కాలువలు, నదులు చెంతనే ప్లాస్టిక్ చెత్త వ్యర్థాలతో కలుషితం అవుతున్నాయి. పారిశుద్ధ కార్మికులు ఎక్కడ పడితే అక్కడే కాల్చేయడం తో విష వాయువులు పర్యావరణాన్ని హానికరంగా మారుస్తున్నాయి. సమీప ప్రాంతాల ప్రజల్లో శ్వాస కోశ రుగ్మతలకు కారణమవుతున్నాయి

**భూగర్భానికి తీరని శోకం :**

సాధారణంగా ఏ వస్తువైనా భూమిలో కరిగిపోతుంది. ప్లాస్టిక్ కరగడానికి వందల ఏళ్ళు పడుతుంది. 40 మైక్రాన్ల కంటే ఎక్కువ మందం ఉన్న పాలిథిన్ సంచులు, ఇతర వస్తువులు రీసైక్లింగ్ కు ఆస్కారం ఉండదు. భూమిలో ఉండే సూక్ష్మపోషకాలైన సోడియం, పోటాషియం, కాల్షియం లవణాలను ప్లాస్టిక్ నశింపచేస్తుంది. పంటలపై ప్రభావం చూపుతుంది. నీటిని భూమిలో ఇంకకుండా పారే నీరు భూమి పీల్చకుండా అడ్డుపడుతుంది. తీరానికి వొచ్చే పర్యాటకులు ఎక్కువగా ప్లాస్టిక్ వినియోగించడం, వాటిని అక్కడే వదిలేయడం తో అవి సముద్రం లో కలిసి మత్స్య సంపద దెబ్బతింటుంది

**నిషేధం ఏది :**

కేంద్ర ప్రభుత్వం కొన్ని రకాల ప్లాస్టిక్ పాలిథిన్ వస్తువులపై నిషేధం విధించింది. పూర్తి స్థాయిలో అమలు చేయాలనీ ఆదేశాలు జారీ చేసినా మున్సిపల్ అధికారులు పెద్దగా దృష్టి సారించడం లేదు. వ్యాపారులు, ప్రజలకు అవగాహన కల్పించామని చెబుతున్నా ప్లాస్టిక్ వాడకం ఏ మాత్రం తగ్గడం లేదు. 2022 జూన్ లో నిషేధం అమల్లోకి వచ్చినా నేటికీ దుకాణాల్లో యధేచ్చగా విక్రయిస్తూనే ఉన్నారు. వేడుకలకు, కార్యక్రమాలకు ప్లాస్టిక్, పాలిథిన్ లను అధికంగా వినియోగిస్తున్నారు. ప్రజా ప్రతినిధులు, మున్సిపల్, సచివాలయ అధికారులు, సిబ్బంది ఎవ్వరూ పట్టించుకునే పరిస్థితి కనిపించడం లేదు. ఇకనైనా ప్లాస్టిక్ వినియోగం మానుకోవాలని నిషేధం అమలయ్యేలా కఠిన చర్యలు తీసుకుని ప్రకృతి వనరులను కాపాడాలని ప్రజలు కోరుకుంటున్నారు.



### హౌసింగ్ బోర్డు కాలనీలో ఘనంగా ముగిసిన

# సుబ్రహ్మణ్య షష్ఠి వేడుకలు

### - 5 వేల మంది భక్తులకు భారీ అన్న సమారాధన

**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 30:** స్థానిక హౌసింగ్ బోర్డ్ కాలనీలో మాజీ కార్పొరేటర్ నందూరి రమణ వ్యవస్థాపకుడిగా ఉన్న శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో షష్ఠి వేడుకలు ఘనంగా ముగిసాయి. ఉత్సవాల ముగింపు సందర్భంగా ఆలయ ధర్మకర్త నందూరి సుబ్బారావు ఆధ్వర్యంలో ఆదివారం 5 వేల మంది భక్తులకు భారీ ఎత్తున ఆలయం వద్ద అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి భక్తులకు ఆహార పదార్థాలను వడ్డించారు. సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నందూరి మాట్లాడుతూ సుబ్రహ్మణ్య స్వామి షష్ఠి వేడుకలను విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన హౌసింగ్ బోర్డ్ కాలనీ ప్రజలకు, భక్తులకు, దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. భక్తులందరూ ఆ సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకుని ఆయన ఆశీస్సులతో ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఇక్కడ వెలిసిన స్వామివారిని దర్శించుకుంటే వారి కోరికలు ఖచ్చితంగా నెరవేరుతాయని పేర్కొన్నారు. ఆ స్వామివారి దయతో ఈ నెల 23 నుంచి సుబ్రహ్మణ్య షష్ఠి మహోత్సవ వేడుకలను అంగరంగ భాగంగా నిర్వహించడం జరిగిందని ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఏపీఐఐసీ మాజీ చైర్మన్ శ్రీఘాకోళ్ళపు శివరామ సుబ్రహ్మణ్యం, ప్రముఖ ఆడిటర్ విశ్వనాథం భాస్కర రామ్, ప్రముఖ వైద్యులు డాక్టర్ తులసి మోహన్ రావు, వ్యాపారవేత్త చలుమూరు శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు వాకచర్ల కృష్ణ, కంచుమర్తి చంటి, లాలా చెరువు మాజీ సర్పంచ్ మెట్ల ఏసు పాదం, గార్లపాటి సూర్యనారాయణ, బులుసు ప్రకాష్, ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానిక పెద్దలు, నగర ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

### మాజీ ప్రధాని వాజపేయి విగ్రహ ఆవిష్కరణ లో పాల్గొన్న

# ఎంపీ హరీష్ బాలయోగి



**అమలాపురం (మనసులోమాట) నవంబరు 30:** అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని మండపేట బైపాస్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన భారతరత్న, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి పాల్గొన్నారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమం లో కేంద్ర భారీ పరిశ్రమల మరియు ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, రాజమహేంద్రవరం ఎంపి దగ్గబాటి పురంధరేశ్వరి స్టానిక ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, బీజేపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు లతో కలిసి వాజపేయి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎంపీ హరీష్ మాట్లాడుతూ వాజపేయి హయాంలో దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగిందన్నారు. వేగవంతమైన రవాణా జరుగుతుందంటే హైవేల అభివృద్ధి చేసిన వాజపేయి వల్లేనన్నారు. తన తండ్రి జీఎంసీ బాలయోగి డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాను అభివృద్ధి చేయడంలో వాజపేయి సహకారం మరువలేనిదని ఎంపీ హరీష్ బాలయోగి పేర్కొన్నారు.



# నేడు యధాతథంగా పీజీఆర్ఎస్

### -జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి

**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 30:** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు డిసెంబరు 1వ తేదీ సోమవారం రోజున జిల్లా కలెక్టరేట్, డివిజన్, మున్సిపల్, మండల, గ్రామ, వార్డు సచివాలయ స్థాయిల్లో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక – మీకోసం కార్యక్రమం" యథావిధిగా నిర్వహించనున్నట్లు కలెక్టర్ కీర్తి చేకూరి ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఈ వేదిక ద్వారా ప్రజల అర్జీలను స్వీకరించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవడం ప్రధాన లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. అర్జీదారులు తమ వినతి పత్రాలను ముందుగానే ఆన్‌లైన్‌లో Meekosam.ap.gov.in ద్వారా నమోదు చేసుకోవచ్చని చెప్పారు. అలాగే అర్జీల స్థితి తెలుసుకోవడానికి పౌరులు 1100 నెంబర్ కు కాల్ చేసి వివరాలు పొందవచ్చని తెలిపారు. కార్యక్రమం విజయవంతం కావడానికి జిల్లా, డివిజన్, మండల, గ్రామ స్థాయిల్లో అన్ని విభాగాలు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. రాత సహాయకుల ఏర్పాటు, రిసెప్షన్ డెస్క్, జిల్లా, మున్సిపల్, మండల స్థాయి అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు. వికలాంగులకు అనుకూల సౌకర్యాలు, తాగునీరు వంటి వసతులు సిద్ధం చేయాలని, సీఎంఓ నివేదికలు సమయానికి పంపాలని 'మీ కోసం' జిల్లా నోడల్ అధికారి, జిల్లా రెవెన్యూ అధికారికి ప్రత్యేక ఆదేశాలు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అలాగే పౌర సేవలు మరింత మెరుగుపడేందుకు వాట్సాప్ గవర్నెన్స్ నెంబర్ 95523 00009 సేవలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ కీర్తి చేకూరి తెలియజేశారు.

### ఏపీలో సినిమా, పర్యాటక రంగాల అభివృద్ధిపై మంత్రి కందుల దుర్గేష్

# ప్రత్యేక దృష్టి

- నేడు, రేపు ముంబయిలో జరిగే 'సీఐఐ బిగ్ పిక్చర్ సమ్మిట్
- 2025'లో పాల్గొననున్న మంత్రి
- ఫిల్మ్, టూరిజం రంగాల్లో పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై కీలకోపన్యాసం చేసి పెట్టబడులను ఆహ్వానించనున్న మంత్రి దుర్గేష్



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 30:** ఆంధ్రప్రదేశ్‌ను సినిమా షూటింగ్‌లకు, పర్యాటకానికి ప్రధాన కేంద్రంగా మార్చడమే లక్ష్యంగా రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగా "ది ఏఐ ఎరా – బ్రిడ్జింగ్ క్రియేటివిటీ అండ్ కామర్స్" థీమ్ తో డిసెంబరు 1, 2 తేదీల్లో ముంబయి జుహూలోని జేడబ్ల్యూ మారియట్ హెూటల్ లో జరగనున్న ప్రతిష్ఠాత్మక 'సీఐఐ బిగ్ పిక్చర్ సమ్మిట్ – 2025' లో పాల్గొనేందుకు ఆయన ఆదివారం రాజమహేంద్రవరం ఎయిర్ పోర్ట్ నుండి బయలు దేరారు. కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ) సభ్యులు, దేశ విదేశాలకు చెందిన మీడియా, ఎంటర్‌టైన్మెంట్ రంగ ప్రముఖులు, అంతర్జాతీయ పెట్టుబడిదారులు పాల్గొనే ఈ ప్రతిష్ఠాత్మక సమ్మిట్ లో ఏపీలో సినిమా పరిశ్రమను బలోపేతం చేయడానికి ప్రభుత్వం రూపొందిస్తున్న కొత్త 'ఫిల్మ్ టూరిజం పాలసీ' గురించి మంత్రి దుర్గేష్ వివరించనున్నారు. రాష్ట్రంలో అంతర్జాతీయ స్థాయి ఫిల్మ్ స్టూడియోలు, డబ్బింగ్ థియేటర్లు, పోస్ట్-ప్రొడక్షన్ యూనిట్ల ఏర్పాటు ఆవశ్యకతను తెలిపి పెట్టుబడిదారులను ఆహ్వానించనున్నారు. అంతేగాక పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే వారికి ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలు, రాయితీలను వివరించి వారికి భరోసా కల్పించనున్నారు. సినిమాల ద్వారా పర్యాటక రంగాన్ని ఎలా అభివృద్ధి చేయవచ్చో మంత్రి దుర్గేష్ ప్రసంగించనున్నారు. ఏపీలోని చారిత్రక కట్టడాలు, ప్రకృతి అందాలను వెండి తెరపై చూపించటం ద్వారా రాష్ట్రానికి అంతర్జాతీయ గుర్తింపు తేవచ్చని ఆయన పేర్కొన్నారు. అదే విధంగా భారతీయ మీడియా, ఎంటర్‌టైన్మెంట్ రంగాన్ని $100 బిలియన్ల స్థాయికి చేర్చడంలో ఏపీ తన వంతు సహకారం అందిస్తుందని, రాష్ట్రాన్ని సృజనాత్మక రంగానికి కేంద్రంగా మారుస్తూ 'ఆంధ్రా వ్యాలీ' గా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని మంత్రి కందుల దుర్గేష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.



### నేడు కలెక్టరేట్ లో ప్రజా సమస్యల

# పరిష్కార వేదిక

**అమలాపురం (మనసులోమాట) నవంబరు 30:** మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను అర్జీదారు లు సద్వినియోగం చేసు కుని అర్జీల పరిష్కార స్థితిగ తులను తెలుసుకొనవచ్చు నని జిల్లా కలెక్టర్ ఆర్ మహే ష్ కుమార్ వెల్లడించారు. డిసెంబరు 1 వ తేదీ సోమ వారం కలెక్టరేట్లోని గోదావరి భవన్ నందు ప్రజా సమస్య ల పరిష్కార వేదిక యధా విధిగా నిర్వహిం చడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరి ష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలు సుకోవడానికి 1100 నంబర్ కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలను (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు కూడా అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. వాటికి నిర్దేశిత కాలంలో పరిష్కార మార్గాలు చూపడం జరుగు తుందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. , ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొం టారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాల న్నారు. సమస్య పరిష్కా రమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీ దారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సాప్ మెసేజ్ వస్తుందన్నారు. అర్జీ ఇచ్చే టప్పుడు దరఖాస్తును సక్రమంగా పూరించాలన్నారు. అర్జీలు పునరావృతం అయిన సందర్భంలో అర్జీదారులు పాత రసీదు ను తీసుకు రావాలన్నారు.

### నేడు ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ

# అవగాహనా ర్యాలీ

**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 30:** ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని డిసెంబరు 1న సోమవారం తూర్పు గోదావరి జిల్లా ఏపీఎస్ఏసీఎస్ ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా లెప్రసి అధికారి (డీఎల్ఏటీఓ) డాక్టర్ ఎన్ వసుందర తెలిపారు. "హెచ్ఐవీ పరీక్ష చేయించుకోండి – సమాచారం పొందండి – సురక్షితంగా ఉండండి" అనే థీమ్‌తో నేటి ఉదయం 9 గంటలకు రాజమహేంద్రవరం "వై" జంక్షన్ నుండి ప్రభుత్వ అటానమస్ కళాశాల వరకు ర్యాలీ నిర్వహించబడుతుంది. అనంతరం ఉదయం 10 గంటలకు ప్రభుత్వ అటానమస్ కళాశాల సెమినార్ హాల్‌లో అవగాహన సమావేశం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ కలెక్టర్ కీర్తి చేకూరి ముఖ్య అతిథిగా హాజరవ్వనున్నారని జిల్లా లెప్రసీ అధికారి డాక్టర్ ఎన్ వసుంధర తెలిపారు.



మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక




## నాయికంపల్లిలో ఉచిత వైద్య శిబిరం

గండేపల్లి (మనసులో మాట) నవంబర్ 30.. ఉచిత వైద్య శిబిరంలో 150 మందికి పరీక్షలు గండేపల్లి మండలం పి. నాయకంపల్లి లో వైసిపి యువ నాయకులు మలిరెడ్డి పాపారావు అధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో 150 మందికి పరీక్షలు నిర్వహించి, మందులు ఉచితంగా పంపిణీ చేశారు. గ్రామ ఎంపిపి స్కూల్లో పెద్దాపురం మరియు యల్లమిల్లి గ్రామంలో ఏర్పాటు చేయబడిన విక్టరీ డయాగ్నొస్టిక్ సహకారంతో ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరంలో కాకినాడ మెడికవర్ వైద్యులు డాక్టర్ నందిపాటి ముఖేష్ , ఎంబిబిఎస్ జనరల్ మెడిసిన్ మరియు మార్కెటింగ్ విజయకుమార్ రోగులకు పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో గ్రామంలోని రోగులకు బీపీ, షుగర్, ఇ సీ జీ వంటి పరీక్షలు ఉచితంగా చేసి మందులు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మలిరెడ్డి సురేష్ కుమార్,ఉండవల్లి సత్యనారాయణ, కదిలిండి శివ, పాపారావు యువసేన సభ్యులు, మెడికవర్ సిబ్బంది పాల్గొన్నారు.

## మితిమీరిన అభిమానం

- ఒక అభిమాని తల పగలగొట్టుకుని రక్తంతో హీరో మహేష్ బాబు ఫ్లెక్సీకి బొట్టు పెట్టగా
- మరొక అభిమాని అత్యుత్సాహంతో బైక్ పై హంగామా చేస్తుండగా బైక్ దగ్ధమైంది





అమలాపురం (మనసులో మాట) నవంబరు 30: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ప్రముఖ సినీ హీరో మహేష్ బాబు అభిమానులు అత్యుత్సాహంతో చెలరేగిపోయారు .ఒక అభిమాని బీరుబాటిల్ తో తల పగలగొట్టుకుని రక్తంతో మహేష్ బాబు ఫ్లెక్సీ ఫోటోకు నుదుట బొట్టు పెట్టగా మరొక అభిమాని తన బైక్ పై హంగామా చేస్తూ చక్కర్ల కొట్టి విన్యాసాలు చేసే క్రమంలో బైక్ కు నిప్పు అంటుకుని ఒక్కసారిగా మంటలు చెలరేగి బైక్ పూర్తిగా దగ్ధమైంది. వివరాల్లోకి వెళ్ళి తే ప్రముఖ సినీ హీరో మహేష్ బాబు నటించిన సూపర్ హిట్ చిత్రం బిజినెస్ మేన్ సినిమా శనివారం రీ రిలీజ్ అయింది. శనివారం రాత్రి అమలాపురంలో ఒక థియేటర్ వద్ద ఒక అభిమాని బీరు బాటిల్ తో తల పగలగొట్టుకుని తన రక్తంతో మహేష్ బాబు ఫ్లెక్సీ కి బొట్టు పెట్టి అత్యుత్సాహం చూపించాడు. దీంతో థియేటర్ వద్ద కొంత సేపు అలజడి రేగింది. రక్తం కారుతున్న యువకుడికి కొంతమంది కట్టు కట్టారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ఇదిలా ఉండగా రాజోలు మండలం తాటిపాక సెంటర్ లో శ్రీ వెంకటేశ్వర థియేటర్ వద్ద రాత్రి సెకండ్ షో చూడడానికి మహేష్ బాబు అభిమానులు సినిమా చూడటానికి థియేటర్ వద్దకు వెళ్లారు. థియేటర్ వద్ద ఒక వ్యక్తి తన మోటార్ బైక్ తీసుకుని మెయిన్ రోడ్డుపై చక్కర్ల కొడుతూ విన్యాసాలు చేశాడు. దీంతో అక్కడ ఉన్న స్థానికులు హడలెత్తారు. ఈ క్రమంలో బైక్ నుండి ఒక్కసారిగా మంటలు వ్యాపించి బైక్ పూర్తిగా దగ్ధమైంది. విషయం తెలుసుకున్న పోలీసు రంగ ప్రవేశం చేసి బైక్ నడిపిన వ్యక్తి ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

### జగ్గంపేట పోలీస్ ఆధ్వర్యంలో

## డ్రగ్స్ వద్దు బ్రో-సైకిల్ తొక్కు బ్రో



జగ్గంపేట(మనసులోమాట) నవంబరు 30.. పిట్ ఇండియా కార్యక్రమంలో భాగంగా పోలీస్ శాఖ నిర్వహించిన సైకిల్ ర్యాలీ మరియు డ్రగ్స్ వద్దు బ్రో ప్రతిజ్ఞ ఈ ఆదివారం జగ్గంపేట లో నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ వై.అర్.కె ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యాన్ని మీడియా కు తెలియజేసారు. డ్రగ్స్ వద్దు బ్రో సైకిల్ తొక్కు బ్రో అనే నినాదంతో తమ ప్రాంతాల్లో ఉన్నటువంటి యువత ఎటువంటి గంజాయి వినియోగించ కుండా చూసుకునే బాధ్యత తమపై ఉందని అదేవిధంగా గంజాయి పండించడం,అమ్మడం, కొనడం మరియు రవాణా చేయడం వలన చట్టరీత్యా కఠినమైన శిక్షలు పడతాయని వారి ప్రాంతాల్లో ప్రజలందరికీ తెలియజేయాలి.ఈ కార్యక్రమములో మత్తు పదార్థాల వాడకంతో కలిగే శారీరక, మానసిక సమస్యలను వివరించాలి. స్కూల్స్ మరియు కాలేజీల పరిసర ప్రాంతాలలో ఏదైనా డ్రగ్స్ మరియు మత్తు పదార్థాలకు సంబంధిత సమాచారం వున్న యెడల ఈగల్ సెల్ టోల్ ఫ్రీ నంబర్ 1972 నెంబర్ కు తెలియచేయాలని, సమాచారం తెలిపిన వారి యొక్క వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలియజేయాలి. అదేవిధంగా ఎన్.డి. పి.ఎస్ చట్టం ప్రకారం డ్రగ్స్ కలిగి ఉన్నా, విక్రయించినా లేదా వాడినా కఠినమైన శిక్షలు విధించబడతాయి.10 నుండి 20 ఏళ్ల జైలు శిక్షతో పాటు లక్షల రూపాయల జరిమానా పడే అవకాశం ఉందని స్పష్టంగా తెలియజేసి అందరిచేత ప్రతిజ్ఞ చేయించాలి అని తెలియజేసారు.ఈ కార్యక్రమం లో ఎస్.ఐ రఘునాథరావు, సిబ్బంది, అధికసంఖ్యలో యువకులు పాల్గొనడం జరిగింది.

## సాహిత్యంపై సాధికారిత కలిగిన సిరివెన్నెల

- బ్రౌన్ మందిరంలో పుష్పాంజలి



రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 30: సినీ సాహిత్యంలో ఆధునిక యువతరం శకం సిరివెన్నెలతోనే మొదలయిందని ప్రాణహిత కవి సన్నిధానం నరసింహ శర్మ పుష్పాంజలి ఘటించారు. పాండిత్యపు పునాదులపై విరిసిన పాటల భవనం నిర్మించిన కవి సిరివెన్నెల సీతారామ శాస్త్రి అని ఆయన స్పష్టం చేశారు. ఆదివారం ఉదయం సీపీ బ్రౌన్ మందిరంలో నిర్వహించిన సిరివెన్నెల నాలుగవ వర్ధంతి సభలో సన్నిధానం నరసింహ శర్మ ప్రసంగించారు. భారతీయ విద్యా భవన్ లెక్చరర్ చావలి యాగంటి కోటి హనుమంతరావు అధ్యక్షత వహించారు. సినీ సాహిత్యం తమాషా కవిత్వం కాదని, జానపద సాహిత్య జ్ఞానం ఉంటేనే రాణింపు సాధ్యమని ఆయన చెప్పారు. పాండిత్యం మూలాలు తెలిసి, భాషా సాహిత్యంపై సాధికారికత కలిగిన సినీ రచయిత సిరివెన్నెల అని అన్నారు. గంగావతరణం వ్రాసిన సిరివెన్నెల విశ్వనాథ స్థాయిలో రచనలు చేసిన వ్యక్తి అన్నారు. తనకు ఎంతో సాన్నిహిత్యం కలిగిన సిరివెన్నెల, తెలియని ఏ విషయం అయినా తనకంటే చిన్న స్థాయి వ్యక్తి నుంచీ తెలుసుకునేవారని పారిజాతంకి 'విచ్చుల పచ్చ' అనే అర్థం తాను చెప్పినప్పుడు ఆయన వ్రాసుకుని దాచుకున్నారని సన్నిధానం చెప్పారు. సి.నా.రె., వేటూరి వంటి వారి కాలంలోనే సినీ సాహిత్యంలో సిరివెన్నెల ఎదిగారని ఆయన వెల్లడించారు. దేవులపల్లి కవిత్వ స్ఫూర్తి సిరివెన్నెల సాహిత్యంలో స్పష్టంగా కనిపిస్తుందని, సినీ సాహిత్యంలో సిరివెన్నెల శిఖరాయమానానికి ఎదిగారని సన్నిధానం చెప్పారు. ఓఎన్జీసీ విశ్రాంత జీఎం గరికిపాటి సత్య స్వరూప్ సిరివెన్నెల పాటలు పాడారు. కార్యక్రమంలో గాడేపల్లి భవాని, వింజమూరి లావణ్య, జీ భార్గవి, సన్నిధానం శాస్త్రి, వీ సౌందర్య వల్లి తదితరులు పాల్గొన్నారు.

## ద్వారకా తిరుమల మాజీ జడ్పిటిసి లక్ష్మీ రమణి పాదయాత్ర

- చంద్రబాబు సీఎం కావాలనే ఎన్నికల మొక్కుగా ద్వారకా తిరుమల నుండి సింహాచలం పాదయాత్ర
- పాలచర్ల నాగేంద్ర చౌదరి ఆధ్వర్యంలో భోజన,వసతి ఏర్పాట్లు



జగ్గంపేట (మనసులోమాట) నవంబరు 30.. ద్వారకాతిరుమల మాజీ జడ్పిటిసి సభ్యురాలు మొగతడకల లక్ష్మీ రమణి గత ఎన్నికల్లో నారా చంద్రబాబు ముఖ్యమంత్రి అవ్వాలని సింహాచలం లక్ష్మీ నరసింహ స్వామి వారిని పాదయాత్రగా వస్తానని మొక్కుకుని ,ఆ మొక్కు తీర్చడానికి ద్వారకా తిరుమల నుండి సింహాచలం వరకు పాదయాత్ర చేస్తూ శుక్రవారం జగ్గంపేట చేరుకోవడం జరిగింది. స్వాగతం బృందానికి జగ్గంపేట ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యుడు జ్యోతుల నెహ్రూ స్వాగతం పలికి వారి పాదయాత్ర విషయాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం వారి బృందానికి రాత్రికి పడుకోవడానికి భోజనం, వసతి కల్పించి వారికి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని నాగేంద్ర చౌదరికి సూచించారు,భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు తెలుగుదేశం యువనాయకుడు పాలచర్ల నాగేంద్ర చౌదరి పాదయాత్ర బృందానికి మోహన్ సాయి కృష్ణ రెసిడెన్సిలో అన్ని ఏర్పాట్లు చేశారు.సింహాచలం వెళ్లే వరకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని సింహాచలం చేరేవరకు వారికి మార్గ మధ్యలో వారు బస చేయడానికి భోజనం వసతి ఏర్పాట్లు ఆయా నియోజకవర్గాల్లో నియోజవర్గ ఎమ్మెల్యే లకు ఫోన్ ద్వారా మాట్లాడి వారికి సింహాచలం స్వామి దర్శనం అయ్యే వరకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, పోతుల మోహనరావు, కొత్త కొండబాబు, వేములకొండ జోగారావు, మారిశెట్టి రాధా, బద్ది సురేష్, పాలచర్ల మంగారావు, కొండ్రోతు శ్రీను, నకిరేడ్డి సూర్యావతి,గొర్ల వీరబాబు కొట్టేటి సత్తిబాబు ముచ్చుపల్లివీర్రాజుతదితరులు పాల్గొన్నారు.

### జగ్గంపేట సబ్ స్టేషన్ వద్ద ఘనంగా

## ఎస్.ఏ.ఎస్ కామేశ్వరరావు 52వ వర్ధంతి



జగ్గంపేట (మనసులోమాట) నవంబరు 30..జగ్గంపేట గ్రామంలో మెయిన్ సబ్ స్టేషన్ వద్ద జగ్గంపేట డివిజన్ 327 యూనియన్ ఆధ్వర్యం లో ఎస్.ఏ.ఎస్ కామేశ్వరరావు 52వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎస్.ఏ.ఎస్ కామేశ్వరరావు విగ్రహానికి పూలమాల లు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి వీరభద్రరావు మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగుల శ్రేయస్సు కోసం ఆత్మార్పణ చేసుకున్న మహనీయుడు మరియు విద్యుత్ కార్మికుల కష్టం తెలిసిన వ్యక్తి కామేశ్వరరావు అని కొనియాడారు.327 యూనియన్ గౌరవ అధ్యక్షుడు డి రామకృష్ణ అడ్వైజర్ డి సూరిబాబు మరియు డివిజన్ సెక్రెటరీ జి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ అటువంటి మహనీయుడు వర్ధంతి జరుపుకోవడం మాకు చాలా గర్వంగా ఉందని అయన వర్ధంతిని పురస్కరించుకుని పేదవారికి దుప్పట్లు ఆహారం అందించడం జరుగుతుందని ప్రతి ఏటా ఈ కార్యక్రమం నవంబర్ 30న జరుపుతున్నామని అటువంటి మహనీయుడు కార్మికుడి కోసం తన ఆత్మార్పణ చేసుకున్నాడని వారు పని చేసే వేళల్లో కార్మికుల కోసం నిరంతరం శ్రమించే వారిని కార్మికుడు శ్రేయస్సు కోసం ఆయన అంతటి త్యాగాన్ని చేశాడని తెలిపారు.ఈ కార్యక్రమంలో కరెంట్ ఆఫీస్ అధికారులు కార్మికులు ప్రజలు, మరియు 1104 యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్ రాంబాబు, ఎస్.సి, ఎస్.టి రీజనల్ ప్రెసిడెంట్ జి రాజాబాబు,ఓ.సి అసోసియేషన్ ప్రెసిడెంట్ బి వెంకటరమణ,ఎస్.సి, ఎస్.టి డివిజన్ ప్రెసిడెంట్ కే రామకృష్ణ మరియు ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## జిల్లా పిజిఆర్ఎస్ కార్యక్రమంలో కలెక్టర్ ఉండరు

ఏలూరు, నవంబర్, 30(మనసులో మాట).. ఏలూరు జిల్లాలో డిసెంబర్, 1వ తేదీన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమం యధావిధిగా జరుగుతుందని జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఏలూరు జిల్లాలో డిసెంబర్, 1వ తేదీ సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లాలో పర్యటించనున్న దృష్ట్యా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మరియు జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ, వివిధ శాఖల జిల్లా అధికారులు ఏలూరు జిల్లా కలెక్టరేట్ లో జరగనున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో అందుబాటులో ఉండరని జిల్లా రెవిన్యూ అధికారి చెప్పారు.డిసెంబర్, 1వ తేదీ సోమవారం ఏలూరు జిల్లా కలెక్టరేట్లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమం యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని, జిల్లా రెవిన్యూ అధికారి, వివిధ శాఖల అధికారులు ప్రజలనుండి వినతులు స్వీకరిస్తారని ఆయన తెలియజేసారు.



### బావాజీపేట ను నూతన పంచాయతీ గా ఏర్పాటు చేయాలని

## ఎమ్మెల్యే నెహ్రూ కు వినతి పత్రం

జగ్గంపేట (మనసులోమాట) నవంబరు 30.. జగ్గంపేట మండలం ఇర్రిపాక శివకేశవ ఆలయం వద్ద జగ్గంపేట ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యుడు జ్యోతుల నెహ్రూ ను వెదురుపాక,బావాజీపేట అఖిలపక్ష నాయకులు కలిసి బావాజీపేటను నూతన పంచాయతీ ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేశారు. వెంటనే ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ స్పందించి జిల్లా పంచాయతీ అధికారులతో మాట్లాడి సాధ్యాసాధ్యాలను చర్చించారు. వారు పంచాయతీలు విభజించే ప్రక్రియ ప్రారంభమైంది కాబట్టి ఈ పంచాయతీని ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఎమ్మెల్యేకి తెలియజేయడంతో వెంటనే ఎమ్మెల్యే అఖిలపక్ష నాయకులను గ్రామసభ ఏర్పాటు చేసి తీర్మానం చేసి ఇవ్వాలని దానితో నా లెటర్ పెట్టి పంచాయతీని విభజించే ప్రక్రియ ప్రారంభిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో గోకవరం మండల టిడిపి అధ్యక్షుడు పిల్లా చంటిబాబు, అఖిలపక్ష నాయకులు ఎస్ బాబు, బోట్ట రామకృష్ణ, కొత్తల వీర అప్పారావు, గొర్రెల శ్రీను, కోర్రెపల్లి అప్పలస్వామి, గొంతెన అప్పలస్వామి, గొంతెన రామకృష్ణ, వెదురుపాక సర్పంచ్ దాసరి నాగ విష్ణు, సలాది సత్యనారాయణ, దాసరి నరసింహ, కొప్పాక లక్ష్మణరావు, తాలపు రెడ్డి సూరిబాబు, కొప్పాక అబ్బులు, బొంతపల్లి అంజిబాబు,తాలపు రెడ్డి రాంబాబు, గాదే దుర్గాప్రసాద్,తాలపు రెడ్డి మణికంఠ , విరోతి అప్పారావు, సియాధుల వెంకటరమణ,తదితర అఖిలపక్ష నాయకులందరూ పాల్గొన్నారు.

## కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన



పెద్దాపురం (మనసులో మాట) నవంబర్ 30.. సామర్లకోట భీమేశ్వర స్వామి ఆలయం వద్ద చెన్నై శంకర్ నేత్రాలయ, ఎర్నేని చారిటబుల్ ట్రస్ట్, నటరాజ నాట్యంజలి అమెరికా చేపట్టిన కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభిస్తుంది. ఆదివారం వేద ప్రాంతాల నుండి సుమారు 300 మంది కంటి వైద్య శిబిరానికి హాజరయ్యారు. రోజుకు 180 నుండి200 మందికి కంటి వైద్య పరీక్షలు కొనసాగుతున్నాయి. బిపి, షుగర్ పేషెంట్ల కోసం ఆదివారం భీమేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కంటే జగదీష్ మోహన్, ఎర్నేని చారిటబుల్ ట్రస్ట్ డాక్టర్ శివ ఆధ్వర్యంలో జనరల్ డాక్టర్ ను ఏర్పాటు చేసి, ఉచితంగా మందుల పంపిణీ నిర్వహించారు. శ్యామ్, సునీత, నిడదవోలు వీర్రాజు, అరుణ్ వంశీ, గోల్టి సత్యనారాయణ కంటి వైద్య శిబిరం వద్ద సేవలు అందించారు. డిసెంబర్ 1 నుండి ఆలయ ప్రాంగణం వద్ద అధునాతన థియేటర్ బస్సుల్లో కంటి ఆపరేషన్లు నిర్వహిస్తామని శంకర్ నేత్రాలయ ప్రోగ్రాం కన్వీనర్ రాజు తెలిపారు. దేశంలోనే అతిపెద్ద కంటి వైద్యశాల గా ప్రసిద్ధి చెందిన శంకర్ నేత్రాలయ వైద్యులు ఇప్పటికే సామర్లకోట చేరుకున్నట్లు ట్రస్ట్ సభ్యులు తెలిపారు. భీమేశ్వర స్వామి ఆలయ ఈవో బల్ల నీలకంఠం చైర్మన్ కంటే జగదీష్ మోహన్ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరానికి వస్తున్న ప్రజలకు భోజన సౌకర్యాన్ని కూడా అందిస్తున్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని బాబు కోరారు.

### డ్రగ్స్ కు వ్యతిరేకంగా పెద్దాపురంలో

## ప్రజా చైతన్య సైకిల్ ర్యాలీ



పెద్దాపురం (మనసులో మాట) నవంబర్ 30.. యువత డ్రగ్స్ కు బానిసలు కావద్దని కోరుతూ పెద్దాపురం డిఎస్పి శ్రీహరి రాజు ఆధ్వర్యంలో ఆదివారం ప్రజా చైతన్య ర్యాలీ నిర్వహించారు. పెద్దాపురం గుర్రాల సెంటర్ నుండి సామర్లకోట ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయం వరకు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. పెద్దాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ విజయశంకర్, సామర్లకోట సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణ భగవాన్, పెద్దాపురం ఎస్సై మౌనిక, స్థానికులు పోలీసులు సైకిల్ ర్యాలీలో పాల్గొన్నారు. డీఎస్పీ శ్రీహరి రాజు పెద్దాపురంలో సైకిల్ ర్యాలీని ప్రారంభించారు. జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఆదేశాల మేరకు యువతలో ఆరోగ్యం పట్ల అవగాహన కల్పిస్తూ, డ్రగ్స్ ప్రమాదాన్ని యువతకు తెలియజేస్తూ, ప్రజా చైతన్య ర్యాలీ చేపట్టినట్లు డి.ఎస్.పి శ్రీహరి రాజు తెలిపారు. గంజాయి, గుట్కా, ఇతర మత్తు పదార్థాలకు యువత బానిస కాకుండా క్రీడా స్ఫూర్తితో క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని, తద్వారా ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని శ్రీహరి రాజు తెలిపారు.

## పేకాట శిబిరం పై దాడి



జగ్గంపేట (మనసులోమాట) నవంబరు 30.. కాకినాడ జిల్లా ఎస్.పి జి.బిందు మాధవ్ ఐపీఎస్ ఆదేశాలతో ఎక్కడా ఎటువంటి కోడి పందాలు,గుండాటలు పేకాటలు,క్రికెట్ బెట్టింగులు,బొమ్మ బొరుసు,ఎత్తులాట,కోత బంతి లాంటి జూద క్రీడలు జరుగ కుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేయడంతో జగ్గంపేట ఎస్. ఐ రఘునాథరావు తన సిబ్బంది తో జగ్గంపేట మండలం జె. కొత్తూరు గ్రామ శివారులో పేకాట శిబిరం పై దాడులు నిర్వహించారు.ఈ సందర్భంగా పేకాట రాయుళ్లను అదుపులోనికి తీసుకోని వారి వద్ద నుండి 5,200 రూ స్వాధీనం చేసుకొని వారిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేయడంజరిగింది.ఎవరైనాజగ్గంపేట,గండేపల్లి, కిర్లంపూడి మండలాలలో జూద క్రీడల గురించి సమాచారం ఉంటే 100, 9440796529,9440796508 లేదా పోలీస్ వాట్సాప్ గ్రూప్ నెంబర్ 94949 33233 కు తెలియ చేయాలని సీఐ వై అర్ కె తెలియజేసారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక




### 5, 6 తేదీలలో శాస్త్రీయ అంశాలపై

# అంతర్జాతీయ సదస్సు

**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 30:** ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయంలో డిసెంబరు 5, 6 తేదీలలో "భౌతిక, రసాయన, జీవ శాస్త్రాలలో నూతన ఆవిష్కరణలు, వ్యవసాయ-ఆహార సాంకేతికత, ఔషధ ఆవిష్కరణ, పర్యావరణ స్థిరత్వంలో వాటి ఉపయోగాలు" అనే అంశంపై అంతర్జాతీయ సదస్సును నిర్వహిస్తున్నామని వీసీ ఆచార్య ఎస్ ప్రసన్న శ్రీ తెలియజేశారు. దీనికి సంబంధించిన వివరాలను వీసీ వెల్లడించారు. అయోంకి, పబ్లిష్కో సంయుక్త ఆధ్వర్యంలో వ్యవసాయ-ఆహార సాంకేతికత, ఔషధ ఆవిష్కరణ, పర్యావరణ స్థిరత్వంలో వాటి ఉపయోగాలు అనే అంశంపై జరిగే అంతర్జాతీయ సదస్సుకు డిసెంబరు 2వ తేదీ లోపు పరిశోధన పత్రాలు సమర్పించవచ్చునని తెలిపారు. కాన్ఫరెన్స్ చైర్మన్ గా అయోంకి పబ్లిష్కో సంస్థ చైర్మన్ ప్రొఫెసర్ చంద్ర మౌళి పావులూరి, కన్వీనర్ గా యూనివర్సిటీ ఇంచార్జ్ ఆఫీసర్ ప్రొఫెసర్ బీ జగన్మోహన్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా కెమిస్ట్రీ విభాగాధిపతి డాక్టర్ కే దీప్తి, అయోంకి పబ్లిష్కో డైరెక్టర్ స్వాతి గోనుగుంట్ల, సైజన్ ఫార్మ లో డైరెక్టర్ డాక్టర్ విష్ణు మారిశెట్టి వ్యవహరిస్తారని తెలిపారు. దేశ విదేశాల నుండి శాస్త్ర సాంకేతిక రంగంలో నిష్ణాతులు శివాజీ విశ్వ విద్యాలయం సీనియర్ ప్రొఫెసర్, భౌతిక శాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ ఆర్ జీ సోంకవాడే, ఇతరులు ఈ అంతర్జాతీయ సదస్సులో వక్తలుగా హాజరవుతారని చెప్పారు. విశ్వ విద్యాలయం పరిధిలోని ఆధ్యాపకులు పరిశోధకులు ఈ అంతర్జాతీయ సదస్సును విజయవంతం చేయడంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. మరిన్ని వివరాలకు సదస్సు కన్వీనర్ ప్రొఫెసర్ బీ జగన్మోహన్ రెడ్డి 9347153270 ని సంప్రదించాలన్నారు.

### వాడపల్లి వెంకన్న దర్శించిన

# ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు



**కొత్తపేట (మనసులో మాట )నవంబర్ 30..** ఏడు శనివారాల వెంకన్నగా పేరుపొందిన వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని ఆదివారం విజయనగరం ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, దంపతులు ఆలయాన్ని దర్శించుకున్నారు ఆలయ సహాయ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి వేదాచురచనం స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు.

### ఘనంగా

### జగదీష్ చంద్రబోస్

# జయంతి

**కాకినాడ (మనసులో మాట) నవంబర్ 30..** స్థానిక రమణయ్యపేట లో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రఖ్యాత శాస్త్రవేత్త జగదీష్ చంద్రబోస్ జయంతి ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ మొక్కలకు ప్రాణం ఉందని నిరూపించిన ప్రఖ్యాత భారతీయ శాస్త్రవేత్త చంద్రబోస్ అని అన్నారు. రేడియో మైక్రోవేవ్ ఆప్టిక్స్ తో వృక్ష శాస్త్రంలో గణనీయమని ఫలితాలను ఆయన సాధించారన్నారు. రేడియో విజ్ఞానంలో పితామహునిగా ఆయనను పేర్కొంటారని అన్నారు. 1858 నవంబర్ 30న ఆయన జన్మించారని కుమార్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, యనమల రామం, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, రాజా తదితరులు పాల్గొన్నారు.



# చల్లా సామాజిక సేవలు స్ఫూర్తిదాయకం

- ఘనంగా చల్లా శంకరరావు పుట్టినరోజు వేడుకలు
- ఎస్సీ హాస్టల్ బాలికలకు పాదరక్షలు పంపిణీ
- అయ్యప్ప ఆలయంలో అన్న ప్రసాద వితరణ





**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 30:** వితరణశీలి, ది ఆర్యాపురం కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ఛైర్మన్ చల్లా శంకరరావు సమాజానికి అందిస్తున్న సేవలు స్ఫూర్తిదాయకమని పలువురు కొనియాడారు. చల్లా శంకరరావు పుట్టిన రోజు వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక శ్యామలా నగర్‌లోని వారి ఇంటి వద్దకు ఆర్యాపురం కోఆపరేటివ్ బ్యాంకు డైరెక్టర్లు, సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, వ్యాపార ప్రముఖులు చేరుకుని చల్లా శంకరరావుకు బొకేలు, పూలమాలలు, శాలువాలు కప్పి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అభిమానుల మధ్య శంకరరావు కేక్ కట్ చేశారు. సీసీసీ ఛానల్ ఎండీ పంతకం కొండలరావు, టీడీపీ నగర అధ్యక్షుడు మజ్జి రాంబాబు, ఆర్యాపురం కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్లు యెనుముల రంగబాబు, పిల్లి శ్యాం, యాళ్ళ వెంకట్రావు, యర్రమోతు ధర్మరాజు, తురకల నిర్మల, బుడ్డిగ రవి, పడాల శ్రీను, ముగిడి శ్రీనివాసరావు (పెదకాపు), కప్పల సూర్యప్రకాష్, సింగంపల్లి వెంకటరామకృష్ణ, మాజీ కార్పొరేటర్లు గొర్రెల సురేష్, మెరపల శ్యామలరావు, కిలపర్తి శ్రీనివాస్, బ్యాంకు మాజీ డైరక్టరు సూరంపూడి శ్రీహరి, మాజీ వైస్ ప్రెసిడెంట్ పోలాకి పరమేష్, టీడీపీ నాయకులు తుల్లి పద్మావతి, మీసాల నాగమణి, చౌదరి, తలారి భాస్కర్, శీత త్రినాథ్, చీకట్ల సత్యనారాయణ, జాంపేట బ్యాంక్ డైరెక్టర్ జామిశెట్టి గాంధీ, ఇన్నిసుపేట బ్యాంక్ డైరెక్టర్ కురుమిల్లి స్వరూప్, ఆర్యాపురం బ్యాంకు సీఈఓ సుధాకర్, ఇతర సిబ్బంది, పెద్ద సంఖ్యలో అభిమానులు పాల్గొని చల్లా శంకరరావు దంపతుల చేత కేక్ కట్ చేయించారు. వారిని సత్కరించి, పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. సేవా కార్యక్రమాలలో భాగంగా స్థానిక గణేష్ చౌక్ వద్ద గల ఎస్సీ బాలికల హాస్టల్ విద్యార్థినులకు ఆర్యాపురం కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు డైరెక్టర్ యాళ్ళ వెంకట్రావు తన కామన్ గుడ్ ఫండ్ నుంచి సమకూర్చిన పాదరక్షలను చల్లా శంకరరావు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా శంకరరావు స్పందిస్తూ తన పుట్టిన రోజును పురస్కరించుకుని హాస్టల్‌లోని విద్యార్థినులకు పాదరక్షలను సమకూర్చడం అభినందనీయమన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతైనా అవసరమన్నారు. బ్యాంకు డైరెక్టర్ యెనుముల రంగబాబు మాట్లాడుతూ చల్లా శంకరరావు చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలే తమకు స్ఫూర్తి అన్నారు. ఆయన బ్యాంకు ద్వారా వచ్చే గౌరవ వేతనాన్ని పేద విద్యార్థుల చదువులకు ఖర్చుచేయడమే కాకుండా అనేక సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. ఇప్పటి వరకు రూ.4.50లక్షలు విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు పంపిణీ చేశారన్నారు. చల్లా స్ఫూర్తితోనే తాము పనిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో హితకారిణి సమాజం ఛైర్మన్ డాక్టర్ యాళ్ళ ప్రదీప్ సుకుమార్, బ్యాంకు డైరెక్టర్లు యాళ్ళ వెంకట్రావు, పడాల శ్రీను, పిల్లి శ్యాం, తురకల నిర్మల, హాస్టల్ సంక్షేమాధికారిణి వాసంశెట్టి సత్యవాణి, ఎస్‌కేవీటీ మేనేజ్‌మెంట్ స్టాఫ్ శిరికి రాజబాబు తదితరులు పాల్గొన్నారు. అలాగే చల్లా శంకరరావు తన పుట్టిన రోజును పురస్కరించుకుని స్థానిక గౌతమీ ఘాట్ రోడ్డులోని శ్రీ ధర్మశాస్త ఆధ్యాత్మిక సంస్థ, అయ్యప్ప ఆలయంలో భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. పలువురు నాయకులు పాల్గొన్నారు.

# కోనసీమ జిల్లావ్యాప్తంగా దిత్వా తుఫాను ప్రభావం - ఆందోళనలో రైతన్న



**అమలాపురం( మనసులో మాట) నవంబరు30:** శ్రీలంక దేశాన్ని అతలాకుతలం చేసిన దిత్వా తుఫాన్ చెన్నైలో తీరం దాటుతుందని వాతావరణశాఖ అధికారులు తెలిపారు. తుఫాన్ ప్రభావం ఆంధ్ర రాష్ట్రంలో నెల్లూరు, అన్నమయ్య, తిరుపతి జిల్లాలకు భారీ వర్షం కురుస్తుందని వాతావరణ అధికారులు తెలిపారు. అయితే కోనసీమ జిల్లా వ్యాప్తంగా సముద్రం తీర వెంబడి ఉన్న ప్రాంతాలకు దిత్వా తుఫాన్ ప్రభావం చూపించింది. ఆదివారం మధ్యాహ్నం నుండి కోనసీమ జిల్లా అంతా దట్టమైన మేఘాలు అలుముకుని వర్షం ప్రారంభమైంది .భారీ వర్షం పడకపోయినా చిరుజల్లుతో ఒక మోస్తరు వర్షం ప్రారంభమైంది. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే కోనసీమ జిల్లా వ్యాప్తంగా వరి కోతలు ప్రారంభమయ్యాయి. మరో వారం రోజుల్లో పూర్తిస్థాయిలో వరి కోతలు ప్రారంభం కానున్న నేపథ్యంలో తుఫాన్ ప్రభావంతో వర్షం కురవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే కొంతమంది రైతులు వరి కోత కోసిన ధాన్యం ఆరబెట్టుకునే క్రమంలో రోడ్ల పైన ధాన్యం ఉంచారు. అకస్మాత్తుగా ప్రారంభమైన వర్షంతో రైతులు గుండెల్లో వణుకు పుడుతుంది. మిషన్లతో కోసిన ధాన్యాన్ని కనీసం ఒకటి రెండు రోజులైనా ఆరబెట్టాలని లేని క్రమంలో ధాన్యం పాడయ్యే ప్రమాదం ఉందని రైతులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం కోత దశలో ఉన్న వరిచేలకు ఈ వర్షం వలన పూర్తిగా వరి గింజలు దెబ్బతినే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం

# 20 రైతు సేవా కేంద్రాల ద్వారా వేగవంతమైన కొనుగోలు

# 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ

### - మండల వ్యవసాయ అధికారి అశోక్



**కాజులూరు (మనసులో మాట) నవంబరు 30..** మండలంలో ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ధాన్యం కొనుగోలు లక్ష్యాలను వేగంగా పూర్తి చేయడానికి అధికారులు కట్టుదిట్టమైన చర్యలను చేపట్టారనీ మండల వ్యవసాయ అధికారి వి అశోక్ తెలిపారు ఆదివారం మండలంలోని గొల్లపాలెం ఆర్యవటం కాజులూరు గ్రామలలో దిత్వా తుఫాను నేపథ్యంలో ధాన్యం రాశులను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా రైతుల ఉద్దేశించి మాట్లాడుతూ దిత్వా తుఫాను నేపథ్యంలో వరి కోతలను కొద్ది రోజులు వాయిదా వేసుకోవాలని ధాన్యాన్ని పూర్తిస్థాయిలో తడవకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. మండలంలో 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యాన్ని ఈ సీజన్‌లో సేకరణ తీసుకున్నా మని మండల వ్యవసాయ అధికారి అశోక్ తెలిపారు.

మండలంలో ఏర్పాటు చేసిన 20 రైతు సేవా కేంద్రాల ద్వారా ఇప్పటికే ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతున్నట్లు తెలిపారు. రైతులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా, పారదర్శకంగా కొనుగోలు జరిగేలా అధికారులు పర్యవేక్షణ చేస్తున్నారని తెలిపారు.

ఇప్పటికే 12 వేల మెట్రిక్ ఇతను ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని రైతు సేవా కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు ప్రారంభమైందని, రైతుల నుంచి తడువు, వడ్లు పరిశీలన అనంతరం పంటను ఎంఎస్‌పి చేత కొనుగోలు చేసి, వెంటనే రికార్డులు నమోదు చేసే విధానాన్ని అమల్లోకి తీసుకువచ్చామన్నారు.

రైతులకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ, ధాన్యం విక్రయించిన 24 గంటల్లోపే రైతుల బ్యాంకు ఖాతాల్లో నగదు జమ అయ్యే విధంగా ఏర్పాట్లు చేశామని అశోక్ తెలిపారు. గత సంవత్సరాలతో పోల్చితే ఈసారి చెల్లింపులు మరింత వేగంగా జరగడాన్ని రైతులు స్వాగతిస్తున్నారని అన్నారు. రైతుల ప్రయోజనాలను కాపాడటం తమ ప్రధాన కర్తవ్యమని, లక్ష్యంలోని మొత్తం 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సమయానికి కొనుగోలు చేయడానికి అర్హులైన సిబ్బందితో ప్రత్యేక టీమ్‌లు పనిచేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.

మండలంలో ధాన్యం కొనుగోలు సజావుగా, రైతులకు లాభదాయకంగా సాగేందుకు అవసరమైన సహకారం అందించాలని ఆయన గ్రామ స్థాయి వ్యవసాయ సిబ్బందిని ఆదేశించారు.

# కామన్ వెల్త్ విజేత జూహిత గుణకు ఎస్జీఎఫ్ లో స్వర్ణ పతకం




**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 30:** స్థానిక లాలా చెరువు మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్లో పదవ తరగతి విద్యార్థిని జూహిత గుణ ఈటా నగర్ లో నిర్వహిస్తున్న 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వెయిట్ లిఫ్టింగ్ జాతీయ స్థాయి పోటీల్లో 69 కేజీల విభాగంలో బంగారు పతకం సాధించింది. (నవంబరు 26 నుండి డిసెంబరు ఒకటవ తేదీ వరకు అరుణాచల్ ప్రదేశ్ లోని ఈటా నగర్ లో ఈ పోటీలు జరుగుతున్నాయి.) ఇటీవల కామన్ వెల్త్ గేమ్స్ లో స్వర్ణ పతకం సాధించినటువంటి జూహిత గుణ భవిష్యత్తులో ఒలింపిక్స్ లో స్వర్ణ పతకం సాధించడమే తన లక్ష్యంగా తెలియజేసింది. అర్బన్ రేంజ్ డీఐ బీ దిలీప్ కుమార్, లాలా చెరువు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని యూ విజయలక్ష్మి, ఆనందనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాల హెచ్ఎం అంకం మల్లేశ్వర రావు, ఉపాధ్యాయులు జూహిత ను అభినందించారు.



# అంకిత భావంతో ప్రజలకు సేవలు అందించాలి - ఎంపీడీవో

**పెదపూడి (మనసులో మాట) నవంబర్ 30..** ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన ప్రతి ఒక్కరూ అంకితభావంతో, చిత్తశుద్ధితో ప్రజలకు సేవలు అందించాలని పెదపూడి ఎంపీడీవో నరేంద్రరెడ్డి కోరారు. పెదపూడి మండలంలోని పలు గ్రామపంచాయతీలో కార్యదర్శిగా పనిచేసే, డిప్యూటీ ఎంపీడీవో గా విశిష్ట సేవలు అందించి, పదవి విరమణ పొందిన మన్యం శ్రీనివాసరావు వీడ్కోలు సభలో నరేందర్ రెడ్డి మాట్లాడారు. పెద్దాడలో శ్రీనివాసరావు సత్కార సభను మండలంలోని పలు గ్రామపంచాయతీల కార్యదర్శులు అధికారులు ఘనంగా నిర్వహించారు. పెదపూడి మండలంలో శ్రీనివాసరావు విశిష్ట సేవలు అందించడం ఆనందదాయకమని సామాజికవేత్త కోరా వీర్రాజు చౌదరి వివరించారు. శ్రీనివాసరావు సేవలను స్ఫూర్తిగా తీసుకోవాలని డిప్యూటీ ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి కోరారు. కార్యదర్శులు నాగేంద్ర, ప్రసన్న ఆంజనేయులు, పెదపూడి ఉషారాణి, తదితరులు పాల్గొన్నారు. మన్యం శ్రీనివాసరావు దంపతులను ఘనంగా సత్కరించారు. ప్రజా ప్రతినిధులు, మండల, జిల్లా స్థాయి అధికారుల సహకారంతో కార్యదర్శిగా, డిప్యూటీ ఎంపీడీవోగా సేవలు అందించడం జరిగిందని, తన సర్వీసులో సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మన్యం శ్రీనివాసరావు తెలిపారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ అర్హులైన ప్రతి ఒక్కరికి సాయం

### - ఎమ్మెల్యే బండారు



**కొత్తపేట (మనసులో మాట )నంబర్ 30 :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ, సీఎం రిలీఫ్ ఫండ్ కింద అర్హులైన ప్రతి ఒక్కరికీ సాయం అందజేస్తున్నారని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటి వరకు మొత్తం 24 దఫాల్లో రూ.5.06 కోట్ల విలువైన చెక్కులు పంపిణీ చేసామన్నారు.ఆదివారం రావులపాలెంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ , పేద ప్రజలకు తక్షణ సహాయంగా సీఎం రిలీఫ్ ఫండ్ అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం పంపిన దరఖాస్తులన్నీ నిబంధనలకు అనుగుణంగా ఆమోదం పొందుతున్నాయని తెలిపారు. అదనంగా మరో 40 చెక్కులు మంజూరైనట్టు సీఎం కార్యాలయం నుంచి సమాచారం అందినట్లు తెలిపారు. మొత్తం 62 మందికి రూ.38,68,430 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఇందులో ఆత్రేయపురం మండలం 12, మందికి రూ.8,73,709, రావులపాలెం మండలం 19 మందికి రూ.10,86,616, కొత్తపేట మండలం 17 మందికి రూ.8,65,290, ఆలమూరు మండలం 14 మందికి రూ.10,42,815, మూడు ఎల్వోసీలతో పాటు 59 మంది రీయింబర్స్‌మెంట్‌లకు చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, ప్రజాప్రతినిధులు, అధికారుల తో పాటు స్థానికులు పాల్గొన్నారు.

### నేర ప్రవృత్తిని విడనాడి సమాజంలో

# మంచి పౌరులుగా జీవించాలి

- రౌడీ షీటర్లు మరియు నేర చరిత్ర గల వారి కదిలికలపై నిరంతరం నిఘా
- చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే కఠిన చర్యలు తప్పవు



**పల్నాడు, నవంబర్ 30, (మనసులో మాట)..** నేర ప్రవృత్తిని విడనాడి సమాజంలో మంచి పౌరులుగా జీవించాలని డిఎస్పీ ఎం హనుమంతరావు తెలిపారు. జిల్లా ఎస్పీ బి. కృష్ణారావు ఆదేశాలమేరకు పల్నాడు జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధులలో రౌడీషీటర్లు, నేరచరిత్ర కలవారికి పోలీస్ అధికారులు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. రౌడీ షీట్లు కలిగిన వ్యక్తుల ప్రవర్తన, వారు నిర్వహించే పనులు వారి జీవన విధానంపై నిఘా ఉంటుందని కౌన్సిలింగ్ కు వచ్చిన వారికి పోలీసు అధికారులు తెలియజేశారు.సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తిని మానుకొని సమాజంలో మంచి పౌరులుగా జీవించాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని,ఎవరైనా పోలీస్ వారి సూచనలను బేఖాతరు చేసిన అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా నరసరావుపేట సబ్ డివిజన్ కార్యాలయంనందు ఎం హనుమంతరావు ఆధ్వర్యంలో నరసరావుపేట 1వ పట్టణ, 2వ పట్టణ, నరసరావుపేట రూరల్, చిలకలూరిపేట టౌన్, వినుకొండ టౌన్, వినుకొండ రూరల్, ఈపూరు, శావల్యాపురం నుండి హాజరు అయిన రౌడీషీటర్ల కు ప్రత్యేకంగా కౌన్సిలింగ్ ద్వారా హెచ్చరించడం జరిగింది.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



సర్జికల్ బ్లేడును లోపలే ఉంచి శస్త్ర చికిత్స చేసిన

# వైద్యుడు సస్పెండ్

- స్టాఫ్ నర్సు కూడా..
- తుని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో దారుణం
- మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆగ్రహం
- అధికారుల చర్యలు

**తుని (మనసులో మాట), నవంబరు 30:** కాకినాడ జిల్లా తునిలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఓ యువకుడికి శస్త్ర చికిత్స సమయంలో సర్జికల్ బ్లేడును లోపలే పెట్టి కుట్టేసిన ఘటనలో ఆర్థోపెడిక్ వైద్యుడు సత్యసాగర్, స్టాఫ్ నర్సు పద్మావతిని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ సస్పెండ్ చేసింది. మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ అధికారులు సస్పెండ్ ఉత్తర్వులు జారీచేశారు. ఓ యువకుడు రోడ్డు ప్రమాదంలో గాయపడి, శస్త్ర చికిత్స ద్వారా స్టీలు రాడ్డు వేయించుకోగా... నొప్పి ఎక్కువగా ఉందని రావడంతో వైద్యుడు సత్యసాగర్ స్క్రూను నవంబరు 27న తొలగించారు. అయితే శస్త్ర చికిత్స సమయంలో ఉపయోగించిన సర్జికల్ బ్లేడును అలాగే లోపలే ఉంచి, కుట్టువేశారు. యువకుడికి మళ్ళీ నొప్పి ఎక్కువైంది. ఎక్స్ రే ద్వారా బ్లేడ్ లోపల ఉన్నట్లు తేలింది. విధుల నిర్వహణలో బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన వైద్య సిబ్బంది నిర్లక్ష్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ విచారణ జరిపి, నివేదించాలని డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ చక్రధరబాబును ఆదేశించారు. ఈ మేరకు అయన విచారణ జరిపించారు. ఈ ఘటనపై అసుపత్రి సూపరింటెండెంట్ ఇచ్చిన వివరణ సంతృప్తికరంగా లేదు. డిస్ట్రిక్ట్ అధికారి ద్వారా మరింత లోతుగా విచారణ చేయించారు. తద్వారా వైద్యుడు సత్యసాగర్, స్టాఫ్ నర్సు పద్మావతి శస్త్ర చికిత్స సమయంలో బాధ్యతారాహిత్యంగా వ్యవహరించినట్లు తేలింది.

**అలక్ష్యాన్ని సహించను : మంత్రి**

ఈ నివేదిక అనుసరించి మంత్రి సత్యకుమార్ యాదవ్ జారీచేసిన ఆదేశాల మేరకు డీఎస్ హెచ్ చక్రధరబాబు ఆర్థో వైద్యుడు, స్టాఫ్ నర్సును సస్పెండ్ చేస్తూ ఆదివారం ఆదేశాలిచ్చారు. విధుల నిర్వహణలో అప్రమత్తంగా వ్యవహరించకుంటే కఠిన చర్యలు తప్పవని మంత్రి సత్యకుమార్ హెచ్చరించారు.

# మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి..

డిసెంబరు 1వ తేదీన కలెక్టరేట్ లో...

- జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి



**కాకినాడ (మనసులో మాట) నవంబర్ 30..** ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం డిసెంబర్ 1న యధావిధిగా జరుగుతుందని, ఈ కార్యక్రమంలో దాఖలైన అర్జీల పురోగతి, తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా స్థాయిలో పీజీఆర్ఎస్ కార్యక్రమం డిసెంబర్ 1, సోమవారం ఉదయం 10 గంటల నుంచి 1 గంట వరకు కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో నిర్వహించబడు తుందన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొవాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. జిల్లా ప్రజలు పీజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి కోరారు.

# ముంచుకొస్తున్న.. ద్విత్వా తుపాన్

## మాసూళ్ల చివరి దశలో అలజడి - కళ్లాల్లోనే ధాన్యం - ఉరుకులు పరుగులతో రైతులు



**రామచంద్రపురం(మనసులో మాట) నవంబరు 30..** తాజాగా బంగాళాఖాతంలో ఏర్పడ్డ ద్విత్వా తుఫాన్ ఖరీఫ్ మాసూళ్ల చివరి దశలో ఉరుకులు పరుగులు పెట్టిస్తుంది. నెల తిరగకుండానే మరో రైతులకు మరోసారి ద్విత్వా రూపంలో పిడుగు వచ్చి పడింది. అసలే భారీ వర్షాలు, మొంథా తుఫానుతో అతలాకుతం అయిన రైతులు తడిచిపోగా మిగిలిన ధాన్యాన్ని అమ్ముకుందామని అనుకుంటున్న తరుణంలో ద్విత్వా తుఫాను ఏవిధంగా నష్టం కలిగిస్తుందోనని రైతులు తీవ్ర అందోళన వ్యక్తం చేస్తున్నారు. రామచంద్రపురం నియోజకవర్గంలో ప్రతీ ఏటా ఖరీఫ్‌లో కె.గంగవరం, రామచంద్రపురం, కాజులూరు మండలాల్లో సుమారుగా 54వేల ఎకరాల్లో వరి సాగును చేస్తుంటారు. ఖరీఫ్‌లో సాధారణంగా సన్నరకం స్వర్ణ ధాన్యాన్ని పండిస్తుంటారు. అయితే ఈ సన్నరకం ధాన్యం తడిచిన వెంటనే మొలకలు వచ్చేస్తుంది. దీంతో వీధురుగాలులకు, తుఫానులకు నేలకు ఒరిగిపోయి దిగుబడి తగ్గుతుంటాయి. కాగా ఈ ఖరీఫ్ సీజన్‌లో సరిగ్గా నెల రోజుల క్రితం పంట పొలాలు వరిగింజలు పాలు పోసుకుని గట్టిపడే దశలో ఉండగా సుమారుగా వారం రోజుల పాటు భారీ వర్షాలు కురిసాయి. దీంతో రైతులు అతలాకుతలం అయ్యారు. సరిగ్గా పంట పాలు పోసుకని గట్టిపడే దశలో వర్షాలు రావటంతో వరి చేలు నీటి మునిగిపోయాయి. దీంతో చాలా చోట్ల పంట పొలాలు నీటిలోనే ఉండిపోయి. కుళ్లిపోగా వరి గింజలు గట్టిపడక దిగుబడిపై ప్రభావం చూపించాయి. భారీ వర్షాలు తగ్గిపోయి నీరు దిగిపోతున్న సమయంలోనే మొంథా తుఫాను ప్రభావం పడింది. దీంతో పంట దశకు చేరుకున్న పొలాలు నేలకు ఒరిగిపోయి తీవ్ర నష్టం వాటిల్లింది. తిరిగి కోలుకుంటున్న సమయంలో ఇపుడు ద్విత్వా రూపంలో వస్తున్న తుఫాను మూలంగా రైతులు మరింతగా నష్టపోయే అవకాశం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ద్విత్వా తుఫాను ప్రభావంతో ఆదివారం ఉదయం నుంచి ఆకాశం మేఘావృతం కావటం మధ్యాహ్నానికి వర్షం రావటంతో రైతులు ఉరుకులు పరుగుల మీద ధాన్యాన్ని ఒబ్బిడి చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. నియోజకవర్గంలోని మూడు మండలాల్లో చాలా చోట్ల వరి చేల కళ్లాల్లోను రోడ్లకు ఇరువైపులా ధాన్యాన్ని ఎండబెట్టుకుంటున్నారు. ఇదిలా ఉండగా ధ్యానం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని త్వరిత గతిని కొనుగోలు చేయటంతో ప్రభుత్వం అలసత్వం కారణంగా చాలా చోట్ల రైతులు రోడ్ల మీద, కళ్లాల్లోను ధాన్యాన్ని నిల్వ ఉంచారు. నియోజకవర్గంలో సుమారుగా 80శాతం మాసూళ్లు పూర్తికాగా చాలా వరకు ధాన్యం అమ్మకాలు జరగలేదు. గతంలో ఏర్పడ్డ భారీ వర్షాలు, తుఫాను కారణంగా తడిచిపోయిన ధాన్యాన్ని కొనేందుకు ప్రభుత్వం చూపకపోవటం రైస్ మిల్లర్లు తడిచిన ధాన్యంలో తేమ అధిక శాతం ఉందనే కుంటిసాకులతో తక్కువ ధరలకు కొనుగోలు చేసేందుకు ప్రయత్నం చేయటంతో ధాన్యం రైతుల వద్దనే రాసుల రూపంలో ఉండిపోయింది. దీంతో ప్రస్తుతం ద్విత్వా తుఫాను నేపద్యంలో రైతులు మాసూళ్లు చేసిన ధాన్యాన్ని రోడ్ల పక్కనే బరకాలతో కప్పి కాపాడుకునే యత్నం చేస్తున్నారు. ఖరీఫ్ సీజన్‌లో రైతుల వద్ద నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేయటంతో ప్రభుత్వం అలసత్వం వహించటం మూలంగా నెల రోజుల పాటు మాసూళ్లు కొనసాగి, ప్రస్తుతం తుఫానుకు రైతులు చిక్కుకు పోయేలా చేశారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### గోదావరి పుష్కరాలు అద్భుతంగా చేసే దిశగా

# పెద్ద ఎత్తున ఆలోచన

బీజేపీ అధ్యక్షుడు పివిఎన్ మాధవ్



**అనపర్తి (మనసులో మాట) నవంబర్ 30:** అనపర్తి మండలం రామవరంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ, ఇవాళ అటల్ బిహారి వాజపేయ్ శత జయంతి సందర్భంగా, కూటమి ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయటంలో స్వర్ణ చతుర్భుజి, గ్రామీణ సడక్ యోజనా, కిసాన్ క్రెడిట్ కార్డు, అలాగే పనికి ఆహార పథకం గాని, అనేక రకాల అభివృద్ధి కార్యక్రమాలు దేశంలో చేయడం జరిగింది. వీటన్నింటికీ ఆనాడు ఆవిష్కకర్త అటల్ బీహార్ వాజ్పేయి చేయటం జరిగిందని, గోదావరి పుష్కరాలు సంబంధించి అన్ని రంగాల పనులు పకడ్బందీగా జరిగే విధంగా ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం జరుగుతుందని, ప్రతి ఒక్కరికి ఆహ్వానం ఇచ్చే ప్రయత్నం జరుగుతుంది, స్వయంగా ప్రధానమంత్రితో అందరి ముఖ్యమంత్రులు, అధికారులు అందరూ వచ్చే దిశగా ఒక గొప్ప రోజుగా, మన గోదావరి జిల్లాని గుర్తుపెట్టుకునే విధంగా ఈసారి గోదావరి పుష్కరాలు జరుగుతాయని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ అన్నారు. ఈ సమావేశంలో అనపర్తి నియోజకవర్గం బిజెపి నాయకులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించాలి

- సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సూచన
- 39వ డివిజన్ లింగంపేట వాంబే గృహాల వద్ద పరిసరాలను పరిశీలించిన ఎమ్మెల్యే



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 30:** స్థానిక 39వ డివిజన్ లింగంపేట వాంబే గృహాల వద్ద రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) పర్యటించారు. స్థానికంగా నెలకొన్న సమస్యల కారణంగా సదరు వాంబే గృహాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్న సమాచారం అందుకున్న ఆయన డివిజన్ ఇన్‌ఛార్జి యాళ్ల ప్రదీప్, టీడీపీ నాయకులు, నగర పాలక సంస్థ అధికారులతో కలిసి పర్యటించారు. వాంబే గృహాల వద్ద గతంలో ఏర్పాటు చేసిన మంచినీటి మోటారు సక్రమంగా పనిచేయక పోవడం వల్ల ప్రజలు నీటి అవసరాలకు ఇబ్బందులు పడుతున్న కారణంగా వెంటనే అంచనాలు తయారు చేసి నూతనంగా మోటారు ఏర్పాటు చేయాలని నగర పాలక సంస్థ అధికారులకు సూచించారు. అలాగే సదరు వాంబే గృహాల్లోని పలు బ్లాకుల్లో సెప్టిక్ ట్యాంకుల సమస్యకు, డ్రెయినేజీల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాలని ఆదేశించారు. అలాగే లింగంపేట 1వ వీధిలో సీసీ రోడ్లు, డ్రెయినేజీ నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అలాగే పెన్షన్లు, ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డు తదితర సమస్యలు స్థానిక ప్రజలు ఆయన దృష్టికి తీసుకురాగా సాధ్యమైనంత త్వరగా అన్ని సమస్యకు కూటమి ప్రభుత్వ పరిష్కారం చూపిస్తుందన్నారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక పెద్దలు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ వెంట ఉన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

సర్పవరం పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్



**కాకినాడ( మనసులో మాట )నవంబర్ 30..** ఆన్లైన్లో సైబర్ నేరాలు బాగా పెరిగి వివిధ రకాల పద్ధతులతో మోసాలకు పాల్పడుతున్నందున ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సర్పవరం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. సర్పవరం జంక్షన్ లో వి ఎస్ ఎల్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. సైబర్ నేరగాళ్లు తొలిత మన డేటా చోరీ చేసిన అనంతరం దానిని పరిశీలించి అమ్మాయిలతో వాట్సాప్ ల ద్వారా మెసేజ్లు పంపడం తో కొందరు వారి ఉచ్చులో పడటం అనంతరం వారి బెదిరింపులకు భయపడి లక్షలాది రూపాయలు పోగొట్టుకుంటున్నారన్నారు. విద్యార్థులు సైబర్ సెక్యూరిటీ పట్ల అప్రమత్తంగా ఉంటూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. బెట్టింగ్ యాప్ లలో పాల్గొన్న రాదన్నారు. వ్యక్తిగత వివరాలు, ఆధార్, పాన్, బ్యాంక్ అకౌంట్ ,ఎటిఎం సమాచారాన్ని ఎవరికి షేర్ చేయరాదన్నారు .ఏదైనా సైబర్ నేరం జరిగితే బాధితులు వెంటనే 1930 ఫోన్ నెంబర్ కు ఫోన్ చేయాలన్నారు. విద్యాసంస్థలే లక్ష్యంగా మత్తు పదార్థాల సరఫరా జరుగుతున్నందున వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అలవాటు పడితే శరీరంలో అవయవాలన్నీ దెబ్బతినే అవకాశం ఉందన్నారు. అదేవిధంగా వాహనాలు నడిపేటప్పుడు రోడ్డు నియమాలను పాటించాలని అన్నారు. తల్లిదండ్రులు రాత్రింబవళ్లు కష్టపడి పైసా పైసా సంపాదించి పిల్లలను చదివిస్తున్నందున తల్లిదండ్రులకు అపకీర్తి తీసుకురాకూడదన్నారు. చిన్నతనం నుంచి నీతి, ధర్మం, న్యాయంగా జీవించాలని శ్రీనివాస్ తెలిపారు. ఎన్ఎస్ఎస్ అధికారిని కే. సుకన్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వాలంటీర్లు పాల్గొన్నారు.



### బాబి పుట్టినరోజు సందర్భంగా

# రక్తదాన శిబిరం

- 55 మంది రక్తదానం

**తాళ్ళరేవు (మనసులో మాట), నవంబరు 30:** మండల పరిధిలోని పి.మల్లవరం పంచాయతీ లో తాళ్ళరేవు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ధూళిపూడి వెంకటరమణ పుట్టినరోజు సందర్భంగా ఆదివారం రోటరీ బ్లడ్ బ్యాంకు డాక్టర్ పి. కామరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరం ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ముమ్మిడివరం నియోజకవర్గ ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉభయగోదావరి జిల్లాల ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, కూటమి నాయకులు ఉంగరాల వెంకటేశ్వరరావు, ముత్యాల తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా 55 మంది యువకులు, మహిళలు రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వాళ్ళు అందరికి రామారావు పెట హెచ్డిఎఫ్సి బ్యాంకు సిబ్బంది శశి చిరుకానుకలు అందించారు. అధేవిధంగా రోటరీ బ్లడ్ బ్యాంకు వారిచే లక్ష రూపాయలు ప్రమాద భీమా సర్టిఫికెట్, బాబి మిత్రమండలి ఏర్పాటు చేసిన మొక్కలును అందజేశారు. ఈ కార్యక్రమంలో టేకుమూడి లక్ష్మణరావు, కాకర్లపూడి రాజేష్, కొప్పిశెట్టి బాబి, ధూళిపూడి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

## 50 ఏళ్ళ తర్వాత కలసిన పూర్వ విద్యార్థులు



**ముమ్మిడివరం (మనసులో మాట) నవంబరు 30:** 50 ఏళ్ల క్రితం కలిసి చదువుకున్నారు. ఎవరు ఎక్కడ ఉంటున్నారు ఎవరికీ తెలియదు. ఎవరు ఏం చేస్తున్నారు అన్నదీ తెలియదు. వీరందరూ ముమ్మిడివరం జిల్లా పరిషత్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యను అభ్యసించినవారే. వీరందరూ కలవాలని భావించారు. అనుకున్నదే తడవుగా పాఠశాల నుంచి 1969-1974 సంవత్సరంలో 6వ తరగతి నుండి 10వ తరగతి బ్యాచ్‌కు సంబంధించిన వారి వివరాలను సేకరించారు. ఒకరి ద్వారా ఒకరి సెల్‌ఫోన్ నంబర్లు పొందుకున్నారు. ఆదివారం బాలుర ఉన్నత పాఠశాలలో వీరందరూ ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. ముందుగా ప్రస్తుత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. హనుమంతురావు మరియు అప్పటి ప్రధానోపాధ్యాయులు కోర్ల సుబ్బారావు ల చేతుల మీదుగా జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. అనంతరం శివాలయం దగ్గర ఉన్న నలమాటి నాగబాబు కల్యాణ మండపం లో ఈ కార్యక్రమం ఎంతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు 70 మంది వరకు కలుసుకొని, తాము చదువుకునే రోజుల్లో చేసిన అల్లరి పనులను, ఉపాధ్యాయులను తలుచుకొని భావోద్వేగానికి గురయ్యారు. అప్పటి ఉపాధ్యాయులని ఘనంగా సన్మానం చేశారు. మరో మూడు నెలల్లో మళ్లీ కలుసుకొని తమ బ్యాచ్‌లో వెనుకబడిన కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించాలని నిర్ణయించారు. దీంతో పాటు పాఠశాల అభివృద్ధికి సైతం తమ వంతు తోడ్పాటు అందించాలని ఆత్మీయ సమ్మేళనంలో నిర్ణయించారు. ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న వారిలో చివుకుల శ్రీ రామ చంద్రమూర్తి, పెద్దింటి శోభనా చార్యులు, సలాది దొరయ్య నాయుడు, జి. దానం, జగతా కేశవ రావు శర్మ లను అప్పటి విద్యార్థులు పెన్మత్స జగ్గప్ప రాజు, గుద్దటి రమా కేశవ బాలకృష్ణ (జమ్మి), జగతా బాబ్జి, మానేపల్లి సత్యనారాయణ లతో పాటు పలువురు పాల్గొన్నారు

**చిన్ననాటి జ్ఞాపకాలు మరువలేనివి :**

నేను చదువుకునే రోజుల్లో చూస్తున్న అప్పటి స్నేహితులను చూస్తుంటే నాకు చిన్ననాటి జ్ఞాపకాలు ఎన్నో జ్ఞప్తి కి వస్తున్నాయి. ఇలాంటి సమ్మేళనాలు మరుపురాని అనుభూతి ని, ఆనందాన్ని ఇస్తాయి.



**జగతా పద్మనాభరావు (బాబ్జి),**
**పూర్వ విద్యార్థి, ముమ్మిడివరం**

### మాదకద్రవ్యాల అనర్ధాలపై పోలీస్ ఆధ్వర్యంలో

# అవగాహనా ర్యాలీ




**కాకినాడ (మనసులో మాట )నవంబర్ 30..** ఫిట్ ఇండియా కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ బిందు మాధవ్,ఏఎస్పీ మనీష్ దేవరాజ్ పాటిల్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల అనర్ధాలపై అవగాహనా ర్యాలీ జరిగింది.ఎఆర్. అడ్మిన్ ఎస్పీ శ్రీనివాసరావు,ఎస్బి డిఎస్పీ కె.వి.విసత్యనారాయణ,పెద్దాపురం డిఎస్పీ శ్రీహరిరాజు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఈగల్ విభాగ ఇన్చార్జి ఇన్స్పెక్టర్ పీవీ. సూర్య మోహన్, కాకినాడ సబ్డివిజన్ సీఐలు,ఎస్సైలు, ఎఆర్ సిబ్బంది, సివిల్ పోలీస్, సైకిల్ క్లబ్ కాకినాడ, ఆదిత్య డీగ్రీ ఎన్ఎస్సెస్,విద్యార్థులు ఈగల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.ఎస్పీ మాట్లాడుతూ ఆపరేషన్ గరుడా మెడికల్ షాపులపై చేసిన ప్రత్యేక దాడులు వివరిస్తూ, హెచ్ వన్ షెడ్యూల్ డ్రగ్స్ ఎవరూ వైద్యుల సిఫారసు లేకుండా మందులు అమ్మరాదన్నారు. డ్రగ్స్, గంజాయి అక్రమ రవాణాను అరికట్టడానికి చర్యలు చేపట్టామన్నారు. స్కూల్, కళాశాలల చుట్టుపక్కల 100 మీటర్ల పరిధిలో పొగాకు ఉత్పత్తులు విక్రయి%శీ%చరాదన్నారు. మత్తు పదార్థాల వాడకంతో కలిగే శారీరక, మానసిక, సమస్యలను వివరించి, వాటిని వాడిన, కలిగిన, రవాణా చేసిన, కొనిన లేదా అమ్మిన వారికి చట్టంలో విధించే శిక్షలను వివరిస్తూ, విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉందని వారు చదువు పట్ల శ్రద్ధ చూపి మంచి ఉన్నత ఉద్యోగాలు సాధించాలని సూచించారు. డ్రగ్స్, మత్తు పదార్థాలకు సంబంధిత సమాచారం వున్న ఎడల ఈగల్ సెల్ టోల్ ఫ్రీ నంబర్ 1972, 8977781972 వాట్స్ అప్ నెంబర్ కు తెలియచేయాలని కోరారు.

స్కూలు అధ్యాపకులు,స్థానిక పోలీసులతో కలిసి స్కూల్ ఆవరణంలో 1972 టోల్ ఫ్రీ స్టిక్కర్స్ ని అతికించడమైనది. కరపత్రాలను పంచడమైనది. ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.

# కాకినాడ జిల్లా బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం



కాకినాడ (మనసులో మాట), నవంబరు 30: బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుత్తుల వీరబ్రహ్మం ఆధ్వర్యంలో కాకినాడ జిల్లా బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావుకు పరిచయం చేయడం చేసారు. జిల్లా అధ్యక్షులు వాసంశెట్టి కామేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి జోగా రామకృష్ణ, కాకినాడ నగర అధ్యక్షులు కడలి నాగరాజు గా ఎన్నికైన వారిని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉద్యోగుల సంఘానికి ఏ విధమైన సహాయ సహకారాలైన ఎల్లప్పుడూ అందిస్తానన్నారు. రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని జిల్లాలలో బీసీ ఉద్యోగుల సంఘాన్ని బలోపేతం చేయడమైనది. రాష్ట్రంలో 26 జిల్లాలలో ప్రతిష్టమైన జిల్లా కమిటీలను ఏర్పాటు చేయడమైనది. డిసెంబర్ 20న జరగబోయే బీసీ ఉద్యోగుల మహాసభకు అధిక సంఖ్యలో రాష్ట్రంలో ఉన్న బిసి ఉద్యోగులందరూ పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యులు అద్దంకి వెంకన్నబాబు, గంటి రాధాకృష్ణ, వాసంశెట్టి చక్రపాణి, కాకినాడ నగర వర్కింగ్ ప్రెసిడెంట్ సంగాడి రాజసింహ వర్మ, ఉపాధ్యక్షులు రాపర్తి శ్రీనివాస్, డి. ఏడుకొండలు, చిట్టిబాబు, ఈగల శ్రీను, వనుము శ్రీనివాస్, మల్లాడి గంగాధర్ వర్మ, వాసంశెట్టి కృష్ణమూర్తి, నరసింహమూర్తి, ములంపాక శ్రీనివాసరావు, కోలాటి అచ్యుత రామరాజు, సీరం సత్యనారాయణ, నాగిడి కనకారావు, తదితరులు పాల్గొన్నారు.

## నిరు పేద విద్యార్థులకు బాసటగా నిలుస్తున్న
# మాగులూరి ఫౌండేషన్



పల్నాడు, నవంబర్ 30, (మనసులో మాట): నిరుపేద విద్యార్థులకు బాసటగా మాగులూరి ఫౌండేషన్ నిలుస్తుందని పలువురు కొనియాడారు. అచ్చంపేట మండలంలోని వేల్పూరు గ్రామం నెల్లూరు సుస్మిత బీటెక్ రెండో సంవత్సరం చదువుతున్న నేపథ్యంలో విద్యావసరాలు నిమిత్తం లాప్టాప్ ను ఆదివారం మాగులూరి ఫౌండేషన్ వారు అందజేశారు. మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామీణ అభివృద్ధే లక్ష్యంగా ఓ ప్రవాస భారతీయుడు వందలాది మంది నిరుపేద విద్యార్థులను విద్యావంతులుగా సమాజానికి అందిస్తున్నారని, అమెరికాలో నివసిస్తున్న మాగులూరి భాను ప్రకాష్ ఫౌండేషన్ ద్వారా పెదకూరపాడు నియోజకవర్గంలోనే పలు గ్రామాల్లోని నిరుపేద విద్యార్థులకు సహాయం చేస్తున్నారు. వారు చేస్తున్న సహాయం ఎంతోమంది విద్యార్థుల ప్రగతికి నాంది పలుకుతుందని తద్వారా వందలాది మంది విద్యావంతులను సమాజానికి అందించగలరని పలువురు విశ్వసిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాగులూరి కృష్ణారావు, ఏపూరి సుబ్బారావు, పోన్నికంటి శివయ్య, కుంచనపల్లి కిరణ్, కొండవీటి ప్రసాద్,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ ను అభిమానిస్తే
# మిలిటంట్లుగా మారాలా?!

- పవన్ ఉపన్యాసం ప్రధానమంత్రి భద్రతా సిబ్బందిని వెక్కిరిస్తున్నట్టుగా వుంది..
- పవన్ కి కేంద్ర నిఘా వర్గాలు చెప్పేస్తుంటాయి.. ప్రధాని భద్రతా సిబ్బంది భయపడుతుంటారు..
- పవన్ మాటలు వేరు..చేతలు శున్యం అని ప్రతి ఆంధ్రుడు మనసులో మాటగా వుంది ..
- ఆర్పీసీ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడా శ్రీనివాస్ ఆక్షేపణ

రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 30: ఉచిత పథకాలు పచ్చి మోసం అంటు చంద్రబాబు కూటమిని నేరుగా పవన్ కళ్యాణ్ విమర్శిస్తున్నారా అని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (ఆర్పీసీ) వ్యవస్థాపక అధ్యక్షుడు మేడా శ్రీనివాస్ సందేహం వ్యక్తం చేశారు. ఆర్పీసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ఆ పార్టీ వారాంతపు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేడా శ్రీనివాస్ మాట్లాడుతూ పల్లె వెలుగు 2.0 సభలో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ తన అభిమానులుగా చెప్పుకుంటున్న వారికి ఒక నాయుకిడిగా బోధించాల్సింది పోయి అభిమానులను మిలిటంట్లుగా పోల్చుకోవటం , మిలిటంట్లుగా తయారు కావండి..మీరు అంటే భయం, దడ, మీ గుణ ఘణాలే నన్ను ఇంతటి వాడిని చేశాయి.. అంటు తన అభిమానులను, కొంతమంది యువతను రెచ్చగొట్టే విధంగా ఉపన్యాసాలు చేయటం పవన్ కళ్యాణ్ కే చెల్లుతుందన్నారు. ఒక నాయకుడిగా సమాజం గర్వపడే విధంగా, తల్లిదండ్రులను ఆనందపరిచే విధంగాను, దేశమే అబ్బుర పడే విధంగా యువత వుండాలన్నారు. తన అభిమానులుగా చెప్పుకుంటున్న వారు అలా బ్రతకాలి అని చెప్పకుండా మీ అల్లరి, మీలో ఒక రకమైన వికృత ధోరణి రాజకీయ ప్రత్యేర్థులను భయబ్రాతులకు గురించేస్తోందన్నారు. తన అభిమానులు పడే గొడవలు మిలిటెంట్ విధానాలను తలపిస్తున్నట్టుగా ఉంటుందని పవన్ కళ్యాణ్ నేరుగా తన అభిమానులను ఉద్దేశిస్తు ఉపన్యాసాలు గుప్పిస్తుంటే యువతను, తన అభిమానులను బాగుపడమనా లేక మిలిటెంట్ల వలే సంఘ విద్రోహులుగా మారమనా అని మేడా ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ మాటల్లో అంతర్గతం తెలియటం లేదన్నారు. పవన్ కళ్యాణ్ ఉపన్యాసాల్లో తన అభిమానుల థాటికి సాక్షాత్తు ప్రధానమంత్రి ప్రత్యేక భద్రతా దళాలు భయపడుతున్నాయట.. వాళ్ళు కాశ్మీర్ లో విధులు నిర్వహించటానికి భయపడరట, ఆంధ్రప్రదేశ్ లో మాత్రం పవన్ అభిమానులకు, ప్రధాన మంత్రి భద్రతా దళాలు భయపడుతున్నాయని భహిరంగంగా పవన్ కళ్యాణ్ ఉపన్యాసాల్లో చెప్పుకోవటం బాధాకరం అన్నారు. పవన్ తన స్థాయిని పెంచుకోవటానికి ప్రధాన మంత్రి ప్రత్యేక భద్రతా దళాలను సైతం వాడేసుకోవటాన్ని పీఎంఓ కార్యాలయం సీరియస్ గా తీసుకోవాలన్నారు. లేకుంటే భవిష్యత్తులో కొంత మంది పవన్ కళ్యాణ్ మాదిరి ప్రధాన మంత్రి ఎవడికి బడితే వాడికి కూడా భయపడుతున్నారనే గాసిప్స్ ను ప్రచారాస్త్రంగా మార్చుకునే ప్రమాదం వుందన్నారు. పవన్ కళ్యాణ్ పీఎం భద్రతా దళాలను అవమానించే విధంగా మాట్లాడటం చట్ట వ్యతిరేక చర్యగా బావించాలన్నారు. పవన్ కళ్యాణ్ జాతికి క్షమాపణ చెప్పాలని డిమాండు చేశారు. ప్రధాన మంత్రి భద్రతా దళాలకు పవన్ కళ్యాణ్ కోసం తెలవక పోయినా ఆశ్చర్యం లేదని, వాళ్ళ ధ్యాస మొత్తం ప్రధాని వ్యక్తిగత భద్రత పైనే ఉంటుందన్నారు. పవన్ కళ్యాణ్ అబద్ధాలకు ప్రధాని భద్రతా దళాలను కూడా వాడేసుకుకోవటం గమనిస్తున్న ఆంధ్రులకు పవన్ చేష్టలపై అసహ్యం పుడుతోందని ఆయన అపహాస్యం చేశారు.



పవన్ కళ్యాణ్ కు కేంద్ర నిఘా వర్గాలు సమాచారం ఇచ్చేస్తుంటాయట, ప్రధాని భద్రతా దళాలు భయపడుతుంటాయట.. ఆంధ్రప్రదేశ్ లో 30 వేలు పైబడి అమ్మాయిలు కనిపించకుండా పోయారని, ఆ సమాచారం పవన్ కు చెప్పింది కేంద్ర నిఘా సంస్థలని పవన్ కళ్యాణ్ స్వయంగా చెప్పుకున్నారన్నారు. శ్రీ వారి పింక్ డైమండ్ జగన్ ఆధీనం లో ఉన్నట్టుగా పవన్ కళ్యాణ్ కు ఎయిర్ పోర్ట్ లో ఒక పెద్ద స్థాయి అధికారి చెప్పినట్టుగా అంతనే చెప్పుకున్నాడని, ఇప్పుడు పవన్ అభిమాన గణాన్ని చూసి సాక్షాత్తు ప్రధాని భద్రతా దళాలే భయపడుతున్నట్టు పవన్ కళ్యాణే చెప్పుకుంటున్నారన్నారు. దేశ భద్రతా దళాల కన్నా ముందుగా భారత నిఘా వర్గాలు ఏ ముఖ్యమైన సమాచారానైనా పవన్ కళ్యాణ్ కు చేరవేస్తారనే భావంతో పవన్ కళ్యాణ్ అనేక సందర్భాల్లో తనకు తాను చెప్పుకున్నారు అన్నారు. మరి పవన్ కళ్యాణ్ హైదరాబాద్ నివాసం వద్ద సుమారు 200 కోట్ల సుపారితో ఎవరో రెక్కి నిర్వహించారని ప్రచారం చేయించుకున్న పవన్ కళ్యాణ్ కు కేంద్ర నిఘా వర్గాలు ఆ సుపారి గ్యాంగ్ ఎవరో చెప్పలేదట ! అదే విధంగా రాజోలు గ్రామంలో జరిగిన పవన్ సభలో అనుమానంగా ఒక వ్యక్తి పవన్ ప్రక్కనే అనుమానాస్పదంగా తిరుగుతున్నట్టు గట్టిగా ప్రచారం జరిపించుకుంటున్న పవన్ కు ముందుగానే నిఘా వర్గాలు ఎందుకు తెలియపరచలేదో పవన్ కళ్యణ్ చెప్పాలని మేడా డిమాండు చేశారు. పవన్ వింత ప్రవర్తన ఏమిటబ్బా అని మెజార్టీ ఆంధ్రులు తలలు పట్టుకుంరున్నారని, చంద్రబాబు దయతోనో, మరే కారణాలు చేతనో ప్రస్తుతం అధికారం దక్కించుకున్నారని, మరి శ్రీవారి పింక్ డైమండ్ ఎక్కడ..30 వేల పైబడిన అమ్మాయిల జాడ ఎక్కడ?, 200 కోట్లు సుపారీ గ్యాంగ్ ఎక్కడ?, మరి ఇప్పుడు ప్రధాని ఎస్పీజీ దళాలు పవన్ అభిమానులకు భయపడటం ఏమిటో ఆంధ్రులకు అర్థం లేకుండా వుందని ఆయన తీవ్ర ఆక్షేపణ చేశారు. పవన్ మాటలకు చేతలకు అస్సలు పొంతన లేకపోతోందని, కొంతమంది యువతచే ఈలలు, కేకలు వేయిస్తూ వారి బంగారు భవిష్యత్తును నిర్వీర్యం చేయటంలో పవన్ కళ్యాణ్ ప్రముఖ పాత్ర పోషిస్తున్నారన్నారు. ఒక నాయకునిగా ప్యాన్స్ కు మోటార్ బైక్స్ సైలెన్సర్లు తీసేయండని ప్రోత్సహించే వారు నాయకుడా?, వారి భవిష్యత్తు కోసం బాటలు వేసే వారు నాయకుడా?..పవన్ ఆత్మ సాక్షితో అంగీకరించాలన్నారు. పవన్ మాటల్లో పదే పదే నార తీస్తాను, ఇరగ తీస్తాను, కొడకల్లారా అనే పదాలు నాయకునికి ఉండాల్సిన అర్హత అంటారా?.. ఆంధ్రుల దురదృష్టవశాత్తు నా ఆంధ్ర రాష్ట్రంలో పవన్ కు కొంతమంది అభిమానులు ఏర్పడ్డారని, అదే మా రాష్ట్ర భవిష్యత్తుకు శాపంగా మారిందన్నారు. చంద్రబాబు కూటమిలో అధికారాన్ని అనుభవిస్తున్న పవన్ కళ్యాణ్ నాడు ఉచిత పథకాలు కోసం ప్రచారం చేశారని, నేడు ఉచిత పథకాలు ప్రజల భవిష్యత్తుకు వినాశనం వంటివి అని పవన్ చెప్పటం విడ్డురంగా వుందన్నారు. చంద్రబాబు కూటమిలో వుంటూనే పవన్ ఇటువంటి ప్రకటనలు చేయటం వెనుక ఏమైనా రహస్యం ఆంతర్యం వుందా అని ప్రశ్నించారు. ఏది ఏమైన పవన్ కళ్యాణ్ వింత పోకడ రాజకీయాలతో ఆంధ్ర రాష్ట్రానికి తీవ్రమైన నష్టం జరుగుతుందని, ప్రత్యామ్నాయ మార్గంలో రాజకీయ మార్పుకు ఆంధ్రులు నడుం బిగించాలని ఆర్పీసీ అధ్యక్షుడు మేడా శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సభకు ఆర్పీసీ సీనియర్ నాయకులు సిమ్మా దుర్గారావు అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో ఆర్పీసీ నాయకులు ఎండీ హుస్సేన్, దుద్దే సురేష్, కారుమూరి యుగంధర్, దోషి నిషాంత్, వాడపల్లి జ్యోతిష్, గుడ్ల సాయి దుర్గా ప్రసాద్, సుంకర వెంకట భాస్కర రంగారావు, చల్లా సాంబశివరావు, చల్లా వంశీ తదితరులు పాల్గొన్నారు.



## సీఎం హెల్త్ పెన్షన్ ను
# పంపిణీ చేస్తారు

ఏలూరు, నవంబర్, 30 (మనసులో మాట).. జిల్లలో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఉంగుటూరు మండలం లోని గోపినాధపట్నం సచివాలయం నందు డిసెంబర్ నెల 1వ తేది ఎన్టీఆర్ భరోసా పింఛను పంపిణిలో భాగంగా హెల్త్ పెన్షన్ ను పెన్షన్ దారుని ఇంటివద్దనే పంపిణి చేయటం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలియజేసారు.తదనంతరం నల్లమాడు గ్రామము నందు ప్రజావేదిక కార్యక్రమము నిర్వహించడం జరుగుతుందన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసాపింఛను పథకము డిసెంబర్ నెల పింఛను చెల్లింపులు డిసెంబర్, 1వ తేదీ ఉదయం 7 గంటలకు ప్రారంభం అవుతుందని,ఏలూరు జిల్లా లో డిసెంబర్ నెలలో 2,59,688 మంది ఫించన్ దారులకు 113.63 కోట్ల రూపాయిలు పంపిణీ చేయడం జరుగుతుందని, జిల్లా లో ఫించన్ లు పంపిణీ 1 వ తేదీన 100 శాతం పంపిణీ చేయుటకు చర్యలు తీసుకొనటం జరిగిందన్నారు. . అనివార్య కారణం ల చేత 1 వ తేదీన తీసుకోని వారికి 3 వ తేదీ న పంపిణీ చేయబడునని,జిల్లా లో 5039 మంధి సచివాలయ మరియు ఇతర ప్రభుత్వ సిబ్బంది తో పెన్షన్ల పంపిణీకి ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. సచివాలయ సిబ్బంది ద్వారా ఉదయం 7.00 గంటల నుండి పించను పంపిణి జరిగే విధముగా చర్యలు తీసుకోవాలని, పింఛను పొందేందుకు పింఛను దారులు వారి సంబంధిత ఇళ్లలో అందుబాటులో ఉండేలా ముందస్తు సమాచారం అందించాలని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ ను ఆదేశించడం జరిగిందని కలెక్టర్ వెట్రిసెల్వి చెప్పారు.

# కొనసాగిన బౌద్ధ స్తూప ప్రచార రథ యాత్ర

ముమ్మిడివరం (మనసులో మాట) నవంబరు 30: బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా జిల్లా శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న బౌద్ధ స్తూప ప్రచార రథ యాత్ర ఆదివారం ముమ్మిడివరం టౌన్, కోమాన పల్లి, అన్నంపల్లి, కర్రీవానిరేవు, కొత్తలంక, చిన కొత్తలంక, అయినా పురం తదితర గ్రామాల్లో అదుర్రు ప్రాచీన బౌద్ధ స్తూప ప్రచార రథ యాత్ర కొనసాగింది. ఈ యాత్రకు బౌద్ధులు, బౌద్ధ అనుచరులు అంబేద్కరియులు గ్రామాల్లో ఘన స్వాగతం పలికారు. ఈ రథ యాత్రనుద్దేశించి అధ్యక్ష కార్యదర్సులు మాట్లాడుతూ బుద్ధిజం ద్వారానే మనిషికి ప్రజ్ఞ, శీల, కరుణ అలవడుతుందన్నారు. నిజమైన సమాజాభివృద్ధి కావాలంటే బౌద్ధమే మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో ఎం వెంకట్రావ్,కె ఎస్ ఎన్ మూర్తి, కవి, కాశి బాల ముని కుమారి, లతో పాటు పలువురు బౌద్ధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక



పిఠాపురం,( మనసులో మాట) నవంబరు30: పిఠాపురం పట్టణం పాత బస్టాండ్ వద్ద గల పిఠాపురం ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ పాడా కార్యాలయంలో సోమవారం యధావిధిగా పీజిఆర్ఎస్ జరుగుతుందని పాడ ఇన్చార్జి పిడి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గానికి సంబంధించిన అన్ని శాఖల అధికారులు కార్యక్రమములో పాల్గొంటారన్నారు. ప్రజలంతా తమ సమస్యలను నమోదు చేసుకోవచ్చునని పిలుపునిచ్చారు. నేరుగా అర్జీలు సమర్పించలేని వారు ఆన్లైన్లో మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ meekosam.Ap.Gov.in లో నమోదు చేసుకోవచ్చునన్నారు.



## కామేశ్వరరావుకు విద్యుత్
# ఉద్యోగుల ఘన నివాళి..

కాకినాడ ( మనసులో మాట ) నవంబర్ 30.. విద్యుత్ ఉద్యోగులు, కార్మికుల హక్కులు, అధికారాలు,ప్రయోజనాలు,సంక్షేమం కోసం జీవితాన్నే త్యాగం చేసిన మహనీయుడు స్వర్గీయ ఎస్. ఏ.ఎస్ కామేశ్వరరావు అని విద్యుత్ శాఖ డిఈ ఎన్ ఉదయ్ భాస్కర్ పేర్కొన్నారు. కాకినాడలో విద్యుత్ శాఖ డీఈ కార్యాలయంలో విద్యుత్ ఉద్యోగులు, కార్మికుల ఉద్యమ నాయకుడు ఎస్ఏఎస్ కామేశ్వరరావు 52వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యుత్ ఉద్యోగుల సంఘం నాయకులు కె.జాన్ వెస్లీ అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా విద్యుత్ శాఖ డిఈ ఎన్ ఉదయ్ భాస్కర్,విశిష్ట అతిథులుగాలు టౌన్-1 ఏడివీరభద్రరావు,రూరల్ ఏడి మురళి,తదితరులు పాల్గొని కామేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగ,కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ విద్యుత్తు ఉద్యోగుల అభివృద్ధికై కామేశ్వరరావు చేసిన సేవలను కొనియాడారు.

అనంతరం అతిథులు మాట్లాడుతూ కేవలం 35 ఏళ్ల జీవితకాలంలో తరతరాల విద్యుత్ ఉద్యోగుల శ్రేయస్సును,సంక్షేమాన్ని అందజేసిన ఘనత కామేశ్వరరావుదే అన్నారు. విద్యుత్తు ఉద్యోగుల ఐక్యతను చాటి చెప్పి వారి కోసం తన జీవితాన్ని అగ్నికి ఆహుతి చేసుకున్న కామేశ్వరరావు ఆశయాల సాధన దిశగా విద్యుత్ ఉద్యోగులు ముందుకు సాగాలన్నారు. దేశ చరిత్రలో ఏ ప్రభుత్వ రంగానికి దక్కని గౌరవాన్ని ఐక్యతను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎలక్ట్రికల్ బోర్డ్ ద్వారా చాటి చెప్పిన ఎస్ఏఎస్ కామేశ్వరరావు లాంటి ఉద్యమ పటిమ కలిగిన ఉద్యోగులు ఇక పుట్టరని పేర్కొన్నారు. అనంతరం పేదలకు దుప్పట్లు పంపిణీ చేసి,అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఉద్యోగుల సంఘం సెక్రటరీ పిల్లి నాగేంద్ర,ఎం హరిబాబు, వీరబాబు,చలం,రమణ,జి శ్రీనివాస్, రాజు,విద్యుత్ శాఖ ఏఈ సునీల్ కుమార్,పెన్షనర్ల అసోసియేషన్ అధ్యక్షుడు ఎం నాగేశ్వరరావు అన్ని అసోసియేషన్ల అధ్యక్ష,కార్యదర్సులు, విద్యుత్ శాఖ ఉద్యోగులు కాంట్రాక్టు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## మామిడాడ గ్రామంలో వైసీపీ
# కోటి సంతకాల సేకరణ



జగ్గంపేట (మనసులోమాట) నవంబరు 30.. మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధ్యక్షుడు వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో జగ్గంపేట వైసీపీ ఇంచార్జ్, మాజీ మంత్రి తోట నరసింహం ఆదేశానుసారం జగ్గంపేట మండలం మామిడాడ గ్రామంలో గవర్నమెంట్ మెడికల్ కాలేజీలు ప్రైవేటికరణకు వ్యతిరేకంగా మామిడాడ వైసీపీ శ్రేణులు ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు.రాష్ట్రంలో మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేయడం చాలా దుర్మార్గమైన చర్యగా పేర్కొన్నారు, పేద, బడుగు బలహీన వర్గాలకు, విద్య, వైద్యం అందని ద్రాక్షలా మారుతుందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వారికి నచ్చిన వారికి దోచి పెట్టే విధంగా జీవోలు ఉంటున్నాయని విమర్శించారు.ఇలాంటి విధానాలను తక్షణమే మానుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య రక్షణకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటలు చేస్తూనే ఉంటుందని అన్నారు.మామిడాడ గ్రామ వ్యాప్తంగా జగ్గంపేట మండల వాలంటరీ విభాగ అధ్యక్షుడు శరకణం అచ్చిరాజు ఆధ్వర్యంలో ఈ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం విజయవంతం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## జగ్గంపేట ఏ.ఓ ఆధ్వర్యంలో దిత్వా తుపాన్ దృశ్యా రైతులకు పలు సూచనలు



జగ్గంపేట (మనసులోమాట) నవంబరు 30.. రానున్న దిత్వా తుఫాను దృశ్యా జగ్గంపేట వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో కాట్రావులపల్లి గ్రామంలో రైతులకు అవగాహన కల్పించడం జరిగింది.ఇప్పటివరకు తొలకరిలో వేసిన 10230 ఎకరాలకు గాను 7270 ఎకరాల వరకు కోతలు పూర్తయ్యాయని జగ్గంపేట వ్యవసాయ అధికారి తెలియజేసారు. రానున్న మూడు రోజుల్లో వర్షాలు అధికంగా కురవనున్న నేపథ్యంలో రైతులు కోతలు వాయిదా వేసుకోవాలని అదేవిధంగా ఆకుమడులకు సిద్ధమవుతున్న రైతులు కూడా రెండు రోజులు ఆకుమడులు తయారు చేసుకోవడం వాయిదా వేసుకోవాలని రైతులకు సూచించారు. కల్లాలలో ఆరబెట్టుకున్న ధాన్యాన్ని ఎత్తయిన ప్రదేశాల్లో నిలువ చేసుకోవాలని రానున్న రెండు మూడు రోజులు వాతావరణ దృశ్య తగు జాగ్రత్తలు తీసుకుని ధాన్యాన్ని కాపాడుకునే విధంగా చర్యలు చేపట్టాలని ఈ సందర్బంగా జగ్గంపేట వ్యవసాయ అధికారి సూచించడం జరిగింది.

# సీఎం సహాయనిధి పంపిణి



ముమ్మిడివరం (మనసులో మాట) నవంబరు 30.. ప్రజారోగ్యానికి అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తుందని ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు పేర్కొన్నారు. మురముళ్ల క్యాంపు కార్యాలయం లో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి గీశాల తులసి కుటుంబానికి మంజూరైన రూ. 1.75 లక్షల చెక్ ను అందజేశారు.

# సీఎం పర్యటనను విజయవంతం చేయండి



## సమాజ పరివర్తనయే హిందూ సమ్మేళన లక్ష్యం

**పిఠాపురం, ( మనసులో మాట) నవంబరు 30:** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాల్లో దేశవ్యాప్తంగా జరుపుకునే హిందూ సమ్మేళనాళలో భాగంగా 2025 డిసెంబర్ 28వ తేదీ న పిఠాపురంలో జరుగుతున్నట్లు గోదావరి విభాగ్ కుటుంబ సంయోజక్ పెమ్మ రాజు సత్య రామచంద్రరావు తెలిపారు. పిఠాపురంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం సంపూర్ణ సమాజాన్ని సంఘటిత పరచి నిలకడ అయిన పరివర్తన తీసుకురావడమే ఈ హిందూ సమ్మేళనం యొక్క ఉద్దేశ్యమన్నారు.

హిందూ సమ్మేళనానికి అధ్యక్షులుగా శ్రీ బాదం ఉదయ సూర్యప్రకాష్, ఉపాధ్యక్షులుగా మొగలి శివ( కార్తికేయ హాస్పిటల్ చైర్మన్,) మహిళా ఉపాధ్యక్షులుగా తోలేటి శిరీష 20 మంది సభ్యులతో కమిటీని నియామకం చేసుకోవడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ బుర్ర కృష్ణంరాజు ( భారతీయ జనతా పార్టీ నాయకులు ). పిఠాపురం సూర్యాయ గ్రంథాల కార్యదర్శి కొండేపూడి శంకర్రావు , రాజమండ్రి జిఎస్ఎల్ సీఈవో గోవిందరాజు,పిఠాపురం బిజెపి పట్టణ కార్యదర్శి కంబాల నాగేశ్వరరావు

ప్రముఖ పారిశ్రామికవేత్త నాలం నారాయణ రావు తదితరులు పాల్గొన్నారు.







**ఏలూరు/ఉంగుటూరు, నవంబరు 30 (మనసులో మాట)..** ఉంగుటూరు మండలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను ఆదివారం సాయత్రం ఉంగుటూరు మండలం గొల్లగూడెం హెలిప్యాడ్, నల్లమాడు ప్రజావేదిక మరియు కేదరు సమావేశ సభాస్థలి, గోపినాథపట్నం యన్టీఆర్ బరోసా సామాజిక పింఛన్ల లబ్ధిదారులు గృహాలను, తదితర ప్రాంతాలను ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త పెందుర్తి వెంకటేశ్వరరావు, ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, డిఐజి అశోక్ కుమార్, జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఏపి అప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, ముఖ్యమంత్రి కార్యాలయ భద్రతాధికారులతో కలిసి రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒకేసారి పింఛన్లు పెంపుదల చారిత్రాత్మక నిర్ణయం అని, ప్రతినెల ఒకటవ తేదీన రాష్ట్రంలో ఒక గ్రామం ఇంటింటికి వెళ్ళి పింఛన్లు పంపిణీ చెయ్యడం చంద్రబాబుకే సాధ్యం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా భావించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెడుతుందని అన్నారు. గత ప్రభుత్వం వెయ్యి రూపాయలు పెంచడానికి ఐదేళు పట్టిందని, పనిచేసే ప్రభుత్వానికి, పనిచెయ్యని ప్రభుత్వానికి తేడాను ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. ఏ ఆదరణ లేక నిరాధారణకు గురైన వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు పట్ల కూటమి ప్రభుత్వానికి మానవత్వం ఉందన్నారు. గత ప్రభుత్వం హంగుఆర్భాటాలు, రంగులు మీద పెట్టిన శ్రద్ధ వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులపై పెట్టలేదని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా అత్యధికంగా పింఛన్లు అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమేనన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నిరుపేదలు ఇంటికి స్వయంగా వెళ్ళి పింఛన్లు సొమ్మును అందించి, వారి ఆర్థిక, ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకుంటున్నారని అన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి ఈ విధంగా చేయలేదని మంత్రి తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగో లేకపోయినా కూటమి ప్రభుత్వాన్ని దీవించిన అన్ని వర్గాలు ప్రజలకు మేలు చెయ్యాలనే ఉద్దేశంతోనే అభివృద్ధి, సంక్షేమ దిశగా రాష్ట్రానికి మంచి ప్రజాపాలన అందిస్తున్నామని తెలిపారు. రైతుకు ఒక్కసారి కోకో,పొగాకు, మొక్కజొన్న పంటలు సమస్యలు వచ్చాయని, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వారికి అన్ని విధాలుగా తోడుగా ఉందని అన్నారు. ప్రతి రైతుకు టర్పాలిన్లు అందించడం వలన పంట నష్టాలను కొంత మేర తగ్గించ గలిగామని అన్నారు. ఆరుగాలం శ్రమించిన పండించిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేసి గిట్టుబాటు ధర అందించి, 24 గంటల్లో డబ్బులను నేరుగా వారి వారి ఖాతాల్లో జమ చేస్తున్నామని అన్నారు. దేశంలోనే మన రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపేందుకు కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని అన్నారు. జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ఉంగుటూరు మండలం రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామన్నారు. . గోపినాథపట్నం యన్టీఆర్ బరోసా సామాజిక పింఛన్లు లబ్ధిదారులు గృహాలకు ముఖ్యమంత్రి స్వయంగా వెళ్ళి పింఛన్లు పంపిణీ కార్యక్రమాన్ని సిద్ధం చేశామని అన్నారు. పర్యటన పూర్తి అయ్యేంతవరకు వివిధ శాఖల అధికారులకు ప్రత్యేక విధులు కేటాయించామని, సమర్ధవంతంగా నిర్వహించేందుకు అధికారులు ఇప్పటికే క్షేత్రస్థాయిలో నిమగ్నమై ఉన్నారన్నారు. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం అయ్యేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని అన్నారు. శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలో అత్యధిక పింఛను అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదే అని, ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా ఇంటింటికి వెళ్ళి పింఛన్లు అందజేయటం ఏ ముఖ్యమంత్రి చెయ్యలేదని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మా నియోజకవర్గంలో రూ 130 కోట్లు అభివృద్ధి పనులు చేసుకున్నామని, ఆర్వోబి పనులు రూ 450 కోట్లు పూర్తి చేస్తామని అన్నారు. పీ4 కార్యక్రమం ద్వారా నియోజక వర్గంలో కాలువలు, బ్రిడ్జి నిర్మాణాలు, తదితర పనులు చేసుకున్నామన్నారు. జిల్లా ఇంచార్చి మంత్రి నాదెండ్ల మనోహర్, రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, ఏలూరు పార్లమెంటు సభ్యులు పుట్టా మహేష్ కుమార్ జిల్లా అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ఏపీ అప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి జిల్లా మౌలిక సదుపాయాలు, ఆక్వా రైతులు, కొల్లేరు సమస్యలను దృష్టికి తీసుకొస్తామన్నారు. కూటమి ప్రభుత్వం మూడు పార్టీ నాయకులు కలిసికట్టుగా సంక్షేమం, అభివృద్ధి కృషి చేస్తున్నామని అన్నారు.



## వీరేశ్వరస్వామి ని దర్శించుకున్న దేవదాయ శాఖ ఆర్ జే సి వేంద్ర

**ఐ పోలవరం, ( మనసులో మాట) నవంబర్ 30..** నిత్య కల్యాణం పచ్చతోరణం గా విరాజిల్లుతున్న మురమళ్ల శ్రీ భద్రకాళి సమేత శ్రీ వీరేశ్వర స్వామి వారిని రాజమహేంద్రవరం దేవాదాయశాఖ రీజనల్ జాయింట్ కమీషనర్ వేంద్ర త్రినాథ్ రావు దంపతులు ఆదివారం దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపారు. తొలుత వీరికి ఆలయ అసిస్టెంట్ కమీషనర్, కార్యనిర్వాహణాధికారి వి. సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు, వేద పండితులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. అర్చకులు బ్రహ్మశ్రీ యనమండ్ర సుబ్బారావు, బ్రహ్మశ్రీ పేటేటి శ్యామల కుమార్ ప్రత్యేక దర్శనం అందించి స్వామి వారి శేష వస్త్రం, చిత్రపటం, ప్రసాదం అందించి సత్కరించారు. అనంతరం వేద ఆశీర్వచనం అందించారు. ఆలయ వాతావరణం చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ స్వస్తివాచకులు నాగాభట్ల రవి ప్రసాద్ శర్మ, వేద పండితులు గంటి సుబ్రహ్మణ్య శర్మ, కళ్యాణం బ్రహ్మ నాగపట్ల రామకృష్ణ మూర్తి తదితరులు పాల్గొన్నారు..

## మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలి




**పిఠాపురం మనసులో మాట నవంబరు 30:** కూటమి ప్రభుత్వం ప్రైవేటు మెడికల్ కళాశాలల నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని పిఠాపురం వైసీపీ శ్రేణులు తెలిపారు. పిఠాపురం మండలం విరవ గ్రామంలో ఆదివారం రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ప్రైవేట్ వైద్య కళాశాలకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణలో భాగంగా గ్రామంలో ప్రజల నుండి సంతకాలు సేకరించారు. వైసిపి మండల అధ్యక్షుడు అడపా రఘు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ, 17 మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం చేయనివ్వమని ప్రజల మద్దతుతో కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో కోటి సంతకాలు సేకరించి గవర్నర్ అందించి ఆ జీవోను తక్షణమే రద్దు చేయించేందుకు పోరాడుతామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు వర్ధి నీడి సుజాత శ్రీనివాస్, రాష్ట్ర యువత సహాయ కార్యదర్శి ఉలవల భూషణం, రాష్ట్ర మహిళా కార్యదర్శి అల్లవరపు నాగమల్లేశ్వరి, నాయకులు దత్తుడు, తమనబోయిన అయ్యరాజు, అనంతగిరి వీరబాబు, సింగినీడి శ్రీహరి, ఉమ్మడి శ్రీను, రసంశెట్టి రాంబాబు, జవ్వాది బాబ్జి, ముమ్మిడి వెంకన్న బాబు, ఆలపు సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

# సేవే మార్గంగా.. చిరునవ్వే లక్ష్యంగా

## మూడు రోజుల మెగా దంత వైద్య శిబిరం దిగ్విజయం

- పిఠాపురం నియోజకవర్గంలో 25 వేల మందికి పైగా ప్రజలకు దంత సర్వే నిర్వహణ
- 6000 మంది రోగులకు దంత వైద్య చికిత్సలు
- జనసేన వీర మహిళ డాక్టర్ దివ్యరాజ్, జిఎస్ఎల్ దంత వైద్య కళాశాలలు, నియో విద్యా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో



**పిఠాపురం, ( మనసులో మాట) నవంబరు 30:** ఆంధ్ర రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ ప్రజాసేవా స్ఫూర్తికి ప్రేరణతో పిఠాపురంలో మూడు రోజులు పాటు మెగా దంత వైద్య శిబిరం నిర్వహించారు. జనసేన వీర మహిళ డాక్టర్ బుర్ర దివ్యరాజ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజున పురస్కరించుకుని 02 సెప్టెంబర్ 2025 న ఒక బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రతి గ్రామంలోనూ దంత వైద్య సేవలు ఉచితంగా అందించాలని ఉద్దేశంతో మెగా దంత సర్వే ను నిర్వహించారు. సర్వేలో వివిధ రకాల దంత సంబంధిత సమస్యలను గుర్తించి వాటికి చికిత్స నిమిత్తం పిఠాపురంలో మూడు రోజులపాటు మెగా దంత వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బుర్ర దివ్యరాజు మాట్లాడుతూ పిఠాపురం మండలం, కుమారపురం గ్రామంలో గోకులం గ్రాండ్ హెూటల్ లో కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ డెంటల్ క్యాంపును ప్రారంభించినట్లు తెలిపారు . ఆ రోజు నుండి సుమారు 3 నెలల కాల వ్యవధిలో పిఠాపురం నియోజకవర్గంలో 25 వేల కుటుంబాలు, 35 ప్రభుత్వ పాఠశాలలు మెడికల్ సర్వే చేయించడం జరిగిందన్నారు.

జి.యస్.ఎల్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ .గన్ని భాస్కర రావు,నియో విద్యా సంస్థలు చైర్మన్ బుర్రా దివ్య రాజ్, కాకినాడ కలెక్టరేట్, పిఠాపురం పాడా, పి 4,రెడ్ క్రాస్, జాతీయ సేవా పథకం, షీ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించడం జరిగిందన్నారు.

పిఠాపురం పట్టణంలో రెడ్డి రాజా కళ్యాణ మండపం నందు 200 మంది వైద్యులతో 28-11-2025(శుక్రవారం) క్యాంపును గౌరవ కాకినాడ పార్లమెంట్ సభ్యులు శ్రీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ చేతుల మీదుగా అట్టహాసంగా ప్రారం భించడం జరిగింది. ఆ సర్వేలో ఎవరికి వైద్యం నిజంగా అవసరమో వారికి స్పాట్ రిజిస్ట్రేషన్ ద్వారా ఉచిత మెగా దంత ఆరోగ్య శిబిరం ద్వారా వైద్యం అందించడం జరిగిందన్నారు.

వరుసగా మూడు రోజుల పాటు ఈ ఉచిత క్యాంపు నిర్వహించడం జరిగింది. మొదటి రోజు 15 వందల మంది పైగా, రెండవ రోజున 2 వేలకు పైగా మందికి, 3వ రోజున 3 వేలకు పైగా మందికి మొత్తం సుమారుగా 6 వేల మందికి ఉచితంగా పూర్తి దంత వైద్యం అందించడం జరిగిందన్నారు.

ఉచిత మెగా దంత ఆరోగ్య శిబిరం ద్వారా అక్షరాల 2 కోట్లు రూపాయల విలువ చేసే చికిత్సను సుమారుగా 6 వేల మందికి ఉచితంగా అందించడం జరిగిందన్నారు.

నిర్వాహకులను సన్మానించిన పెండం దొరబాబు

మెగా దంత వైద్య శిబిరం ను నిర్వహించిన బిజెపి నాయకులు కృష్ణంరాజు, జనసేన వీర మహిళ దివ్య రాజును దుస్సాల్వతో సత్కరించారు. పిఠాపురం ఎప్పుడూ చూడని స్థాయిలో ఇంత పెద్ద మెగా డెంటల్ క్యాంపును ఏర్పాటు చేయడం నిజంగా అభినందనీయం, అరుదైన సేవ అని పిఠాపురం నియోజకవర్గ ప్రజలు కొనియాడారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి(బాబు), రెడ్ క్రాస్ చైర్మన్ వై డి రామారావు, ఆంధ్రప్రదేశ్ చైల్డ్ లేబర్ కార్పొరేషన్ చైర్మన్ సూర్యనారాయణ రాజు , అతిరథ మహారథులు, కూటమి పార్టీల శ్రేణులు, నియోజక వర్గ ప్రముఖులు పాల్గొన్నారు.





## పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలి




**పిఠాపురం, ( మనసులో మాట) నవంబరు 30 :** ప్రభుత్వ విద్యా పరిరక్షణకు ఐక్య ఉద్యమాలు చేయాలని విద్యార్థులకు రాష్ట్ర అధ్యక్షుడు పి రామ్మోహన్ పిలుపునిచ్చారు.భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) 30వ మహాసభల సందర్భంగా రెండో రోజు ఆదివారం ప్రతినిధుల సభ స్థానిక రదాల పేటలోని అంబేడ్కర్ మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్లో అధ్యక్ష వర్గంగా జి శ్రీకాంత్, సిహెచ్ సాహిత్,అమృత,లోవరాజు వ్యవహరించారు.

ప్రతినిధుల సభ ప్రారంభ సూచికంగా ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షురాలు జి చిన్ని స్వాతంత్రం ప్రజాస్వాస్వామ్యం,సోషలిజం ఆశయాలతో కూడిన జెండాన్ని ఎగురవేశారు.అనంతరం స్వాతంత్ర పోరాట వీరులు భగత్ సింగ్,అల్లూరి సీతారామరాజు,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ ల చిత్రటాలకు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు రామ్మోహన్, జిల్లా గర్ల్స్ కమిటీ కన్వీనర్ చిన్ని, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గంగ సూరిబాబులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రతినిధులతో మహాసభ ప్రారంభమైంది.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు పీ రామ్మోహన్ మాట్లాడుతూ 55 ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షణ కోసం గత 55 సంవత్సరాలు నుండి ఎస్ఎఫ్ఐ నికరంగా పోరాటాలు చేస్తుందన్నారు.విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం వివిధ దశల్లో ఆందోళనలు, పోరాటాలు చేయడంలో ఎస్ ఎఫ్ ఐ ముందున నిలిచిందన్నారు.ఈ నేపథ్యంలో పిఠాపురం నియోజకవర్గంలో ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలు నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా వ్యతిరేక విధానాలను వేగంగా అమలు చేస్తున్నాయన్నారు.వాటికి వ్యతిరేఖంగా విద్యార్థులు పోరాడాలని పిలుపునిచ్చారు.పీజీ విద్యార్థులకు గుదిబండగా ఉన్నటువంటి జీవో నెంబర్ 77ను తక్షణమే రద్దు చేయాలని,రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 6400 కోట్ల రూపాయల ఫీజ్ రియంబర్స్మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.జిల్లాలో ఉన్న 9 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని కనీస సౌకర్యాలు లేక విద్యార్థుల సమస్యల వలయంలో చదువులు సాగిస్తున్నారన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో పిఠాపురం,గొల్లప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు నూతన భవనాలు తక్షణం నిర్మించాలన్నారు.యు కొత్తపల్లి మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలన్నారు.నియోజకవర్గం పీజీ కళాశాల లేక విద్యార్థులు పీజీ చేసేందుకు దూర ప్రాంతాలకు వెళ్ళవలసి వస్తుందని తక్షణం డిప్యూటీ సీఎం స్పందించి నియోజకవర్గంలో ప్రభుత్వ పీజీ కళాశాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు.పాఠశాలలు కళాశాలలు సమయానికి అనుగుణంగా ఆర్టీసీ విద్యార్థుల కోసం ప్రత్యేక బస్సులను నడపాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ జిల్లా నాయకులు సిద్దు,సాహిత్, జయరాం, సంతోష్, తేజశ్రీ,విపిన్, మణికంఠ,నాని, తేజ, వరహాలు,తదితరులు పాల్గొన్నారు.




## రక్షకుడైన యేసు శిలువలో పలికిన ఏడు మాటలు

# పుస్తకం ఆవిష్కరణ

**పలమనేరు నవంబర్ 30( మనసులో మాట):** పలమనేరు పట్టణానికి చెందిన పాస్టర్ రెవ్. డా. వి. సురేష్ కుమార్ తెలుగు,తమిళ భాషల్లో రచించిన రక్షకుడైన ఏసు శిలువలో పలికిన ఏడు మాటలు పుస్తకాన్ని కరీంనగర్ లో సీఎస్ ఐ ,మోడరేటర్ ది. మోస్ట్.రెవ్.డా.ప్రొ.కె. రూబెన్ మార్క్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.బిషప్ కార్యాలయం వద్ద జరిగిన ఈ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో క్రైస్తవ మత పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఏసు ప్రభువు తెలిపిన ధర్మ మార్గాన్ని సత్య మార్గాన్ని అందరికీ అర్థమయ్యేవిధంగా చాలా సులభమైన భాషలో తెలుగు తమిళ భాషల్లో పాస్టర్ వి. సురేష్ కుమార్ రచన కొనసాగిందని, క్రీస్తు బోధనలు తెలియచేయటానికి, సత్యమార్గములో నడవటానికి అందరికీ ఈ పుస్తకం దారి చూపుతోందని ఈ పుస్తకాన్నీ రచించడం ద్వారా రచయిత పాస్టర్ వి. సురేష్ కుమార్ దైవ కృపకు పాత్రుడు అయ్యాడని, ఈ పుస్తకాన్ని చదవడం ద్వారా అందరికీ యేసు శిలువలో పలికిన మాటల పరమార్థం తెలిసి వస్తుందని అందుకొరకు ఈ పుస్తకం అందరికీ ఉపయోగపడుతుందని మోడరేటెర్ అన్నారు. డయాసిస్ వైస్ చైర్మన్ రెవ్.సుదర్శన్, డయోసీస్ ట్రెజరర్ రేవ్.రాములు ఇమ్మాన్యుయేల్, పాస్టర్ రెవ్ బి. ప్రసాద్ పాస్టర్స్ తదితరులు పాల్గొని పుస్తక పూల బుకే అందించిరచయిత రెవ్. డా. వి. సురేష్ కుమార్ శాలువా కప్పి పూల బొకేఅందించి వారిని అభినందించారు.



## విద్యార్థులకు భోజనం ఏర్పాటు

**పలమనేరు నవంబర్ 30( మనసులో మాట ) :** ఎస్ వి సి ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఆదివారం 69వ స్కూల్ గేమ్స్ బేస్ బాల్ అండర్ 14 టోర్నమెంట్ లో 13 జిల్లాల నుంచి టోర్న మెంట్ కు వచ్చిన విద్యార్థులకు టోర్నమెంట్ నిర్వహకులు బాబు, సాంబశివ, నూరుద్దీన్, శివ ప్రకాష్, షంషేర్, ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ టోర్నమెంట్ కు వచ్చిన విద్యార్థులకు నిర్వహకులకు తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, బాస్ అధ్యక్షులు వి. ఏం.రూపేష్ ఆధ్వర్యంలో భోజన వసతి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అందుకు టిడిపి ఉపాధ్యక్షులు, బాస్ అధ్యక్షులకు వి. ఏం రూపేష్ కు వారు శాలువా కప్పి పూల బొకే అందించి ఘనంగా సన్మానించారు. అదేవిధంగా జనతా బజార్ డైరెక్టర్ కోటీశ్వరులకు కూడా వారు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్లికార్జున, శంకరప్ప, అమ్ములు, సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

## చేనేత రైతు సమస్యలను పరిష్కరించండి..

### కాంగ్రెస్ నాయకుడు తుంపర్తి పరమేష్



**ధర్మవరం నవంబర్ 30 (మనసులో మాట)..** నియోజకవర్గంలోని చేనేత, రైతు సమస్యలను పరిష్కరించాలని కాంగ్రెస్ నాయకులు తుంపర్తి పరమేష్ కాంగ్రెస్ జిల్లా నాయకులను కోరారు. ఈ సందర్భంగా వారు ధర్మవరం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅదితి గా విచ్చేసిన ఏఐసీసీ అబ్జర్వర్ అజయ్ సింగ్ ,పీసీసీ అబ్జర్వర్లు మాజీ ఎంపీ రాజ్యసభ తులసిరెడ్డి , మాజీ ఎమ్మెల్యే కమలమ్మ , సత్యసాయి జిల్లా డీసీసీ అధ్యక్షులు ఇనాయతుల్లా హాజరు అవ్వడం జరిగింది ఈసందర్భంగా వారికి ఘన స్వాగతం పలికి ధర్మవరం స్థానిక పరిస్థితులు, చేనేత సమస్యలు, రైతంగా సమస్యలు వివరించడం జరిగింది అలాగే వారికి పార్టీ బలోపేతానికి ఆచరిస్తున్న విధానాలు, పార్టీ అనుబంధ సంఘాల ఏర్పాటుకు పార్టీ ప్రక్షాళన చేయాలనీ విన్నపించడం జరిగింది అని వారి తెలిపారు.దానికి వారు సానుకూలంగా స్పందించి సహకరిస్తామని త్వరలోనే నూతన కార్యవర్గాలు ఏర్పడుతాయని భరోసా ఇవ్వడం జరిగింది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ నిసార్ మొహమ్మద్, కేకేసీ జిల్లా అధ్యక్షులు కాటమయ్య, యూత్ కాంగ్రెస్ అనిల్ కుమార్ ,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అయ్యప్ప మాల ధారణ భక్తాదులకు అన్న వితరణ చేయడం నా అదృష్టంగా భావిస్తాను..

### బిజెపి జిల్లా కార్యదర్శి డోలా రాజారెడ్డి



ధర్మవరం నవంబర్ 30 (మనసులో మాట) అయ్యప్ప మాల ధారణ భక్తాదులకు అన్న వితరణ (బిక్ష) చేయడం నా అదృష్టంగా భావిస్తాను అని బిజెపి జిల్లా కార్యదర్శి డోలా రాజారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని శిరిడి సాయిబాబా మందిరములో గత 11 రోజులుగా అన్న వితరణ కార్యక్రమం (ఉచితంగా భోజన పంపిణీ) నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా 11వ రోజు 800 మంది అయ్యప్ప మాలధారణ భక్తాదులు బిక్షను స్వీకరించారు. అనంతరం డోల రాజారెడ్డి దంపతులు మాట్లాడుతూ మాకు ఆ భగవంతుడు ఇటువంటి కార్యక్రమాన్ని మా ద్వారా చేయించడం మేము పునర్జన్మ సుకృతొగా భావిస్తున్నామని తెలిపారు. ఈ అన్న వితరణ కార్యక్రమం డోలా ఓబులమ్మ రాజారెడ్డి వారి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాలధారణ భక్తాదులు పాల్గొన్నారు.

# ఏ రంగంలో అయినా క్రమశిక్షణ చాలా అవసరం..

### టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి



**ధర్మవరం నవంబర్ 30 (మనసులో మాట)..** ఏ రంగంలోనైనా క్రమశిక్షణ చాలా ముఖ్యమని అది లేకుండా ఎక్కడా రాణించలేమని ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇన్చార్జి పరిటాల శ్రీరామ్, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకమ్ మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా:ధర్మవరం రూరల్ మండలం చిగిచెర్ల గ్రామంలో గత మూడు రోజులుగా జరుగుతున్న రాష్ట్ర స్థాయి అండర్ -14, 19 బాల బాలికల 69వ అంతర్ జిల్లా జూడో ఛాంపియన్ షిప్ 2025 - 2026 పోటీలు ముగిసాయి. ముగింపు కార్యక్రమంలో ధర్మవరం తెదేపా ఇన్చార్జి పరిటాల శ్రీరామ్, జనసేన నాయకుడు చిలకం మధుసూదన్ రెడ్డి ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ శ్రీ సత్య సాయి పుట్టపర్తి జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 13ఉమ్మడి జిల్లాలకు చెందిన వారు పాల్గొన్నారు అని, మొత్తం ఈ కార్యక్రమంలో పాల్గొన్న 600 మందికి పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ద్వారా టీషర్టు అందజేశారు. ఈ పోటీల్లో బాలికల విభాగంలో అండర్-14, 19లో అనంతపురం వారు విజయం సాధించారు అని తెలిపారు. బాలుర విభాగంలో అండర్ 14లో అనంతపురం, అండర్ 19 లో చిత్తూరు జిల్లాకు చెందినవారు విజయం సాధించారు అని తెలిపారు. విజేతలకు పరిటాల శ్రీరామ్, మధుసూదన్ రెడ్డి బహుమతులు అందజేశారు. క్రీడాకారులు ముఖ్యంగా గుర్తుంచుకోవాల్సింది ఇద్దర్ని అన్నారు. మిమ్మల్ని క్రీడల్లో ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులతో పాటు కోచ్ లను ఎప్పటికీ మర్చిపోకూడదన్నారు. ప్రస్తుతం పోటీ ప్రపంచంలో క్రీడల్లో మిమ్మల్ని ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకు ఎప్పటికీ కృతజ్ఞతగా ఉండాలన్నారు. అలాగే కోచ్ లను తమ పిల్లలుగా భావించి మిమ్మల్ని ఉన్నత శిఖరాలకు వెళ్లేలా చేస్తున్నారన్నారు. ఒకప్పుడు తాను కూడా కరాటేలో రాణించేవాడినని.. అప్పుడున్న పరిస్థితుల దృష్ట్యా పోటీల్లో పాల్గొనలేకపోయానన్నారు. ఇంతమంది క్రీడాకారులను చూసి చాలా సంతోషంగా ఉందన్నారు. అయితే ఏ రంగంలో అయినా సరే క్రమశిక్షణ చాలా ముఖ్యమని.. జూడో వంటి పోటీల్లో ఇది నేర్చుకోవాలన్నారు. క్రీడలకు ప్రభుత్వం ఎంతో ప్రోత్సాహం అందిస్తోందని.. దీంతోపాటు ఈ క్రీడా పోటీలకు స్థానికంగా ఉన్నవారు కూడా ఎంతో సహకారం అందించారన్నారు. ఇందులో పూర్వ విద్యార్థులు అందించిన సహకారం గురించి అందరూ ప్రత్యేకంగా చెబుతున్నారన్నారు. ఇప్పుడు ఓడిపోయిన వారు నిరాశ చెందవద్దని ప్రతి ఓటమి గెలుపుకు నాంది అన్నది మర్చిపోవద్దన్నారు. గెలుపోటములను సమానంగా స్వీకరించే వారే నిజమైన క్రీడా స్ఫూర్తి ప్రదర్శించిన వారవుతారని తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. గెలుపన్నది ఇక్కడ ముఖ్యం కాదని పోటీల్లో.. ఎంతవరకు మనం ప్రదర్శన ఇచ్చామన్నదే ప్రధానమని అభిప్రాయపడ్డారు. ఈ పోటీలు నిర్వహించిన వారిని ఇరువురు నాయకులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, కోచ్ లు పాల్గొన్నారు.

### 2010 కంటే ముందు నియామకమైన ఉపాధ్యాయులకు

# టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలి

### - యుటిఎఫ్ డిమాండ్



**ధర్మవరం నవంబర్ 30 (మనసులో మాట)..** 2010 కంటే ముందే నియమితులైన ఇన్ సర్వీసులో ఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపాలని యూటీఎఫ్ శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు శెట్టిపి జయచంద్రా రెడ్డి , జిల్లా కార్యదర్శి ఆర్. రామకృష్ణ నాయక్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని పి ఆర్ టి వీధిలో ఉన్న యూటీఎఫ్ ప్రాంతీయ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన యూటీఎఫ్ సమావేశంలో వారు మాట్లాడుతూ దేశంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులందరూ రెండేళ్లలోపు టెట్ పరీక్ష ఉత్తీర్ణత కావాలని, అలా కాని పక్షంలో వారిని సర్వీసు నుండి తొలగించాలని విద్యాహక్కు చట్టంలోని క్లాజ్ 23(1) ప్రకారం సుప్రీంకోర్టు సెప్టెంబర్ 1 వ తేదీన తీర్పునివ్వడం జరిగిందని, ఈ తీర్పు వల్ల దేశం మొత్తం మీద లక్షలాది మంది ఉపాధ్యాయులు (మన రాష్ట్రంలో సుమారు లక్ష మంది సీనియర్ ఉపాధ్యాయులు) ఇబ్బందులు ఎదుర్కోవాల్సి పరిస్థితి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. టెట్ పరీక్షను విద్యాహక్కు చట్టం ప్రకారం 2011 నుండి తప్పనిసరి చేశారని, అప్పటి నుండి టీచర్ వృత్తిని పొందడానికి అభ్యర్థులు టెట్ పరీక్షల్లో క్వాలిఫై అయిన పిదప ఉపాధ్యాయులుగా నియమితులు అవుతున్నారు అని తెలిపారు. ఐతే 2011 కంటే ముందు నియమితులై 20, 30 సంవత్సరాల నుండి పనిచేస్తున్న ఉపాధ్యాయులకు కూడా వర్తింపచేసేలా తీర్పు రావడం వారినందరినీ మానసిక ఒత్తిళ్లకు గురిచేయడం జరుగుతుందని తెలిపారు. అందుకే ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర సంఘం ఇచ్చిన పిలుపులో భాగంగా 2010 కంటే ముందు నియమితులైన ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని కోరుతూ యూటీఎఫ్ పక్షాన రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలకు ప్రాతినిధ్యం చేయడం జరిగిందని, విద్యాహక్కు చట్టంలో మార్పునకు యుటిఎఫ్ పోరాట మార్గం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియజేయాలనే ఉద్దేశ్యంతో కార్యాచరణను ప్రకటించిందని తెలిపారు. డిసెంబర్ 9, 10 తేదీలలో డివిజన్ కేంద్రాలలో నిరసన ర్యాలీలు, డిసెంబరు 18వ తేదీన అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాలు వద్ద ధర్నాలు

**జనవరి 4వ తేదీన భీమవరం పట్టణంలో వేలాదిమంది ఉపాధ్యాయులతో భారీ ర్యాలీ**

జనవరి 29న 'చలో పార్లమెంటు' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున, ఉపాధ్యాయ మిత్రులందరూ పై కార్యాచరణలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా ఉపాధ్యాయులందరికీ పిలుపునివ్వడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు ఆంజనేయులు, అమర్ నారాయణరెడ్డి, సకల చంద్రశేఖర్ , పి సురేష్, సాయి గణేష్, హెచ్ రామాంజనేయులు, కృష్ణ తేజ, వెంకట కిషోర్, అమర్నాథ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### పలమనేరు ఏపీఎన్జీజీఓ సంఘం

# నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక!

### అధ్యక్షుడుగా కె.ఆనందబాబు వరుసగా ఐదవసారి ఎన్నిక - కార్యదర్శిగా జయమ్మ!



**పలమనేరు నవంబర్ 30 ( మనసులో మాట):** పలమనేరు తాలూకా ఏపీఎన్జీజీఓస్ సంఘం ఎన్నికలు ఆదివారం పలమనేరు ఎన్జీఓ హోంలో విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఈ ఎన్నికల్లో కె. ఆనందబాబు, మండల ప్రజా పరిషత్ బైరెడిపల్లెలో పరిపాలనాధికారిగా పనిచేస్తూ, వరుసగా 5వసారి అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, కార్యదర్శిగా పిహెచ్‌సి-పతికొండలో హెల్త్ సూపర్వైజర్ ఎం. జయమ్మ ఎన్నికయ్యారు. అసోసియేట్ అధ్యక్షుడిగా పంచాయతీ కార్యదర్శి బి.ఎస్. మోహనరాం ప్రసాద్, ఉపాధ్యక్షులుగా లైవ్ స్టాక్ అసిస్టెంట్ ఎన్. సురేష్, సెరికల్చర్ సీనియర్ అసిస్టెంట్ ఎన్. ప్రభాకర్, సబ్ ట్రెజరీ జూనియర్ అకౌంటెంట్ ఆర్. రాజ శేఖర్ ఎన్నికయ్యారు.

మహిళా ఉపాధ్యక్షురాలిగా పిహెచ్‌సి-కొలమాసనపల్లి లో ఏఎన్ఎం-ఎంపీహెచ్‌డబ్ల్యూఈ నాగేశ్వరమ్మ ఎన్నికయ్యారు. కోశాధికారి గా ఇరిగేషన్ సబ్‌డివిజన్ లో ఎటీవో పి. శ్రీనివాసులు ఎంపికయ్యారు.

సంయుక్త కార్యదర్శులుగా పంచాయతీ అభివృద్ధి అధికారి ఎస్. హరి, వార్డ్ అడ్మిన్ సెక్రటరీ ఆర్. జలంధర్ నాయుడు, వి.కోట ఇంజినీరింగ్ అసిస్టెంట్ పి. జ్ఞానేశ్వర్ ఎన్నికయ్యారు.

మహిళా సంయుక్త కార్యదర్శిగా గంగవరం-2లో ఏఎన్ఎం ఎన్. ఎన్ వల్లెమ్మ ఎన్నికయ్యారు.

ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులుగా వెల్ఫర్ సహాయకుకు పి. రమణ (కుర్మాయి-పలమనేరు), పీడీవో టి. సురేష్ బాబ (తీర్థం-బైరెడిపల్లి),సీనియర్ అసిస్టెంట్ కె. వినయ్ కుమార్ (ఎంపిపి-వి.కొట),పీడీవో వర్ధని రాజు (గంగవరం),పంచాయతీ సెక్రటరీ ఈ. గణేశ్ (పెద్దచల్లారి గుంట పి.ఎస్-బైరెడిపల్లి),వెల్ఫర్ అసిస్టెంట్ ఎ. చిన్నప్పయ్య (కల్లుపల్లి-గంగవరం మండలం),, ఎంపిహెచెస్ జి. మధు (పిహెచ్‌సి-కొలమాసనపల్లి), టైపిస్ట్ పీ. పురుషోత్తం(పిఆర్ఐ-ఎస్‌డీ-పలమనేరు),విలేజ్ సర్వేయర్ పీ. వెంకట్రమణ (బోయచిన్నాగనపల్లి-వి.కోట) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

**మహిళా ఉద్యోగుల సమస్యల కోసం ప్రత్యేక మహిళా మహిళా విభాగం ఏర్పాటు:**

మహిళా విభాగం చైర్‌పర్సన్‌గా పిహెచ్‌సి-బైరెడిపల్లెలో ఎంపీ హెచ్‌ఏ గా పనిచేస్తున్న ఎన్. జయ ప్రభావతి ఎన్నికయ్యారు. కో-చైర్‌పర్సన్‌గా ఎంపిపి-పలమనేరు లో టైపిస్ట్ ఏ.సి. ఉషారాణి, వైస్-చైర్‌పర్సన్‌గా పశుపత్తూరు - గంగవరం పరిధిలో ఏఎన్ఎం, ఏ. విజయలక్ష్మి, ఆర్ఎస్‌కే-కలగటూరులోని ఏహెచ్ఏ కె. దేవనాయకి .

కన్వీనర్‌గా గంగవరం-3లో ఏఎన్ఎం, కె. సుజాత ఎన్నికయ్యారు.ప్రమాణ స్వీకార కార్యక్రమానికి జిల్లా సైనిక సంక్షేమ అధికారి మరియు జిల్లా సంఘం అధ్యక్షులు కె.వి. రాఘవులు, జిల్లా కార్యదర్శి కె. రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మీపతియాదవ్ స్వయంగా హాజరై నూతన కార్యవర్గాన్ని అభినందించారు. పుంగనూరు ఏపీఎన్జీజీఓస్ అసోసియేషన్ అధ్యక్షుడు అలీఖాన్ ఎన్నికల అధికారి గా, సహాయ ఎన్నికల అధికారి సురేష్ బాబు వ్యవహరించారు.

గెజిటెడ్, నాన్ గెజిటెడ్ పెద్ద సంఖ్యలో ఉద్యోగులు హాజరై సంఘానికి తమ మద్దతును ప్రకటించారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారం, సంక్షేమ కార్యక్రమాల సాధనకే కొత్త కార్యవర్గం కట్టుబడి ఉందని అధ్యక్షుడు ఆనందబాబు తెలిపారు.



### ఉర్దూ ఉపాధ్యాయులు

# మొదటి సమావేశం

**పలమనేరు నవంబర్ 30 ( మనసులో మాట) :** జిల్లా జేఏసీ ఉర్దూ (జేఏసీ ఉర్దూ) తొలి సమావేశం జడ్.పి.హెచ్.ఎస్, యు పలమనేరులో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన వారు.శైఖ్ సబ్జు సాహెబ్, హెడ్‌మాస్టర్ జడ్పీహెచ్ఎస్ యు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జేఏసీ ప్రెసిడెంట్: పి. మొహమ్మద్ అలీ,జేఏసీ చైర్మన్: ఆర్.ఎస్. రహమతుల్లా జేఏసీ కన్వీనర్: వి. రబ్బాని జేఏసీ ట్రెజరర్ ఎస్. అరీఫుల్లా ఆర్ యు టి ఏ,ఏ.పి మాజీ వైస్ ప్రెసిడెంట్: సి. కలందర్ బాషా ఎస్ టి యు మాజీ నాయకులు: జనాబ్ యాసీన్ షరీఫ్, ఏపిపిటిఏ మాజీ జనరల్ సెక్రటరీ: ఎ. మునాఫ్, ఏఐఐటిఏ జనరల్ సెక్రటరీ: ఎస్. అబ్దుల్ అలీం,తిరుపతి జిల్లా ఆర్ యు టి ఏ ప్రెసిడెంట్: జనాబ్ అబ్దుల్ గఫూర్, ఇతర గురువులు:వి.షంషీర్, కె. ఎం.డి. హబీబుల్ రెహ్మాన్, ఎస్. సమీఉల్లా, నూరుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.సమావేశంలో ఆమోదించిన ప్రధాన తీర్మానాలు (ఉర్దూ ఉపాధ్యాయుల సమస్యలపై):ఉర్దూ అంగన్‌వాడి సెంటర్ల స్థాపన ఉర్దూ పాఠశాలలలో అడ్మిషన్ల పెంపు కోసం ప్రత్యేక చర్యలు ఉర్దూ ప్రత్యేక డి ఎస్ సి నిర్వహణ ప్రత్యేక ఉర్దూ సి ర్ సి ఏర్పాటు ఉర్దూ పాఠశాలలకు ఎన్ టి పుస్తకాల సరఫరా సెక్షన్ పాఠశాలల్లో ఫస్ట్ లాంగ్వేజ్ ఉర్దూ పోస్టుల మంజూరుఎస్ ఎస్ సి స్పాట్ సెంటర్ చిత్తూరు జిల్లాకు కేటాయింపు ఈ కార్యక్రమం చాలా సానుకూల వాతావరణంలో ముగిసింది. ఉర్దూ విద్యాభివృద్ధికి ఉపాధ్యాయుల సమస్యం పరిష్కార దిశగా ఈ సమావేశం కీలకమని నిర్వాహకులు అభిప్రాయపడ్డారు.

### నాగేటి సాళ్ళల్లో తెలుగు సాహిత్యంలో

# నిలిచిపోయే ఒక అద్భుతమైన కథ



**పలమనేరు నవంబర్ 30( మనసులో మాట):** జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి ఒక విలక్షణ రచయిత ప్రముఖ కథా నవల రచయిత జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి కథ నాగేటి సాళ్ళల్లోవస్తువు శైలి శిల్పం కథా కథనం అద్భుతం అని పలమనేరు రచయితల సంఘం గౌరవ అధ్యక్షులు ఆర్. మాధవ్ అన్నారు, తెలుగు సాహిత్య చరిత్రలో చిరకాలం నిలిచిపోయే రచనలను జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి, అందించారని ప్రముఖ సాహితీ విమర్శకులు డాక్టర్ కవిత శ్రీ అన్నారు. మానవుడి అస్తిత్వానికి సంబంధించి విలువైన చర్చనీయ అంశాలను ఈ కథలో రచయిత చర్చించారని ఆయన అన్నారు. ఈ కథ ద్వారా యువ రచయితలు వస్తువు శైలి శిల్పం కథా కథనం కంఠస్వరం ఇతర అంశాలకు సంబంధించి మెళకువలను నేర్చుకోవచ్చని ఆయన తెలిపారు. తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి వారి కళామందిరంలో జరిగిన వర్తమాన తెలుగు కథ చర్చా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆర్ మాధవ్ అధ్యక్షత వహించారు. ప్రముఖ సీనియర్ కథా రచయిత టి ఎస్ ఏ కృష్ణమూర్తి జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు మిఠాయి యుగంధర్ బాబు, ఉపాధ్యాయ నాయకులు గంటా మోహన్ ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్ష కార్యదర్శులు తులసినాథం నాయుడు, పుష్ప ఈ చర్చా కార్యక్రమానికి సమన్వయకర్తలుగా వ్యవహరించారు. రచయితలు దోర్నాధుల సిధార్థ, బ్రహ్మంస, ఆనంద తీర్థ రావు, శ్రీపురం సీతారామయ్య, భగవద్గీత బాలాజీ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు జీవనజ్యోతి పాఠశాల విద్యార్థినులు



**ధర్మవరం నవంబర్ 30 (మనసులో మాట)..** నవంబర్ 8వ తేదీన కదిరి ఎస్ టి ఎస్ ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు నిర్వహించిన సబ్ జూనియర్ బాలికల హ్యాండ్ బాల్ పోటీలకు జీవన్ జ్యోతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కు చెందిన ఎల్. జ్ఞాపిక, ఎం. రేతు శ్రీ, పి. ప్రియ దీప్తి ఉత్తమ ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల హెడ్ మిస్టర్ సిస్టర్ సుజాత తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎంపికైన విద్యార్థినులు డిసెంబర్ 1 నుండి 2 వ తేది వరకు పల్నాడు జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో శ్రీ సత్యసాయి జిల్లా తరుపున పాల్గొంటారని తెలియజేశారు.ఎంపికైన విద్యార్థినులను పాఠశాల హెడ్ మిస్ సిస్టర్ సుజాత కరస్పాండెంట్ సిస్టర్ రిన్సీ , ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, పాఠశాల విద్యార్థులు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.